# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక



Visit TFAS Home Page http://www.tfas.net ✿ August 2002 – September 2002

PRSRT STD
US Postage PAID

Change Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

**TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES**

*On Other Days By Appointment Only* 1




1096/997

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
6 Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 19 సంచిక : 4

ఆగష్టు 2002 - సెప్టెంబరు 2002



**Board of Trustees 2002 &2003**

**President**
*Dr. Satyaveni Rao*
6 Lake Shore Drive
Parsippany, NJ 07054
(973) 887-6152
president@tfas.net

**Vice-President & Cultural Events**
*Mr. Uppala Anantha Sudhakar*
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
*Dr. Kalasapudi Srinivasa Rao*
76-22 265th St.
New Hyde Park, NY 11040
(718) 347-9070
secretary@tfas.net

**Treasurer**
*Ms. Kasinadhuni Radha*
6 David Street
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**Youth & Community Affairs**
*Dr. Kovvali Gopalakrishna*
(908) 822-2324
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr. Chivukula Bhanu*
(732) 767-1955

*Mr.Lanka Srikant*
(908) 730-7127
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1501 Pisaniello Court, South Plainfield, NJ 07080-2364
Phone: (908) 753-6589 Fax: (908) 753-6891 Email: kidambi1@aol.com



**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

ప్రతిసారి ఆంధ్రదేశం వెళ్ళినప్పుడు ఎన్నో అనుభవాలు ఎదురౌతాయి.. ఇప్పుడక్కడ దొరకని వస్తువంటూలేదు. WTO పుణ్యమా అని అన్ని రకాల వస్తువులు లభ్యమౌతున్నాయి. అయితే కొన్ని వస్తువుల ఎక్స్పైరీ తేదీ చాలా తక్కువ ఉంటోంది. అంటే అక్కడి వ్యాపారస్థులు తక్కువ ఖరీదుకు వస్తున్నాయని దిగుమతి చేసుకుంటున్నారా లేక ఇతర దేశాలలోని ఎగుమతిదారులు అలాంటివి పంపుతున్నారా? కొరియానుండి దిగుమతి అవుతున్న టిక్ టాక్‌లలో అనిమల్ షార్టనింగ్ ఉంటుందట. షార్టనింగ్ అంటే మన దేశీయులకు తెలియదుకదా! కొనుగోలుదారులు చాలా జాగ్రత్తగా వ్యవహరించి పరిశీలించటం అవసరం.

మూడువారాల క్రింత ఎడిసన్‌లో హరికథా కార్యక్రమం ఏర్పాటుచేయబడ్డది. అయితే అనుకున్నంతమంది తెలుగువారు రాలేదు. ఇటువంటి కళలకు ఆదరణ ఎంతమాత్రముందో తెలియటం లేదు. టీ.వి., సినిమా, కంప్యూటర్ మహాత్యంతో అన్నింటినీ ఇంట్లో కూర్చొనే కొనవచ్చును, చూడవచ్చును.. వరలక్ష్మీవ్రతాన్ని కూడ ఉద్ధరిణె ముట్టుకోకుండానే కంప్యూటర్లో చేయవచ్చును. అలాగే ఆ పుణ్యంకూడా కంప్యూటర్ ఆపినప్పుడు అంతటితోనే ఆగిపోతుందేమో. దేవుళ్ళకు కూడా బద్ధకమెక్కువై, మోబైల్ ఫోన్లద్వారానే భక్తుల కోరికలు తీర్చవచ్చుకదా, పనిగట్టుక రాకుండా! ఇప్పటి తిరుమల తిరుపతి దేవస్థానపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు తిరుమలలో ఒక డ్రెస్ కోడ్ నిర్ణయిస్తారుట! అలాగే మనదేవాలయాలు కూడా ప్రవేశపెడ్తే రకరకాల వాక్యాలతో నిండిన టీషర్ట్స్, పొట్టిలాగుల భక్తులు మారవచ్చునేమో!

మరి మీరేమంటారు.

ఇట్లు మీ నేస్తం...... కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | మామాట ...... | 3 |
| 2. | ఆధ్యక్షురాలి తొలిపలుకు....... | 5 |
| 3. | వార్తలు - విశేషాలు...... | 5 |
| 4. | మెఱపులు ... వేమూరి వేంకట రామనాధము..... | 6,7 |
| 5. | సారస్వత సమూహ నివేదిక.... | 9 |
| 6. | అలంకారజీవనం... విస్సావఝ్ఝుల ప్రభాకర్...... | 12,13 |
| 7. | ఎడబాటు... గేయం... శోభ చెరుకూరి..... | 13 |
| 8. | నష్టరూపకాలు.. వ్యాసం.. ముదిగొండ శివప్రసాద్.. | 15 |
| 9. | మృతులభాష. కథ..... చంద్రశేఖరరావు.... | 16,17 |
| 10. | తెలుగు వెలుగు.. వ్యాసం.. ఇ..చిన సత్యనారాయణ | 19 |
| 11. | అకాలవసంతం.. కథ.. నోరి రాధిక.... | 20-23 |
| 12. | తెలుగువారి దేశం... గేయం..... సుప్రభ..... | 23 |
| 13. | జీవనన్రృత్యము... గేయం... వాణి మోహన్...... | 25 |
| 14. | బహుమతులు.. వ్యాసం... రాధికా శాస్త్రి.... | 27-29 |
| 15. | Matrimonials..... | 31 |
| 16. | Application Form..... | 31 |
| 17. | మంచికి పోతే.... కథ.. శ్రీ గిరిరాజు విజయలక్ష్మి..| 33,35 |
| 18. | వినాయకచవితి... కథ.. ఆమూల్యశ్రీ .... | 35 |
| 19. | కృష్ణాష్టమి... వ్యాసం... సత్యవాడ ఇందిరాదేవి... | 36,37 |
| 20. | గీతాజయంతి.... వ్యాసం... చల్లా సత్యవతి..... | 37 |



**Please patronize our Advertisers**


ముఖచిత్రం: వినాయకాయ నమః
--- కిరణ్ జవ్వాజి, Edison, NJ


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.



The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.
- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**
- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.

## అధ్యక్షురాలి కలం నుండి.......

తెలుగు జ్యోతి పాఠకులకు నమస్కారములు.

క్రొత్త కార్యవర్గం తరఫున జరిపిన వనభోజనం మీ అందరి సహకారంతో దిగ్విజయంగా జరిగింది. అంతమంది సరిక్రొత్త కుటుంబాల, క్రొత్త సభ్యుల కలయిక, పాత సభ్యుల, శ్రేయోభిలాషుల అనన్యసహకారాలు మా క్రొత్త కార్యవర్గానికి కొండంత బలాన్నిచ్చి ముమ్ముందు కార్యక్రమాలను ద్విగుణీకృతోత్సాహంతో చేయాలనే సంకల్పానికి చేయూతనిచ్చింది. కొంతమంది తెలుగు కళాసమితి అంటే ఏమిటని, ఆ సమితి తమకేవిధంగా సహాయపడుతుందని ప్రశ్నిస్తున్నారు. వీటికి సరియైన సమాధానం లేదు. ఇంతవరకు తెలుగు కళాసమితి అయిదారువందలమంది తెలుగువారిని కలిపి, రకరకాల పండుగలను జరిపి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ఎంతోమంది కళాకారులను సన్మానించింది. తె.క.స. తన అనుసరణరీతిలో ఎన్నో ప్రణాళికలకు రూపకల్పనజేసి, నిర్వర్తించింది. నా ఊహలో తె.క.స. పై కార్యక్రమాలతోపాటు మన స్థానికులకు వలసిన సహాయసహకారాలుకూడ చేయాలి. ఉదాహరణకు మనకు ఒక కమ్యూనిటీ సెంటరు గనుక ఉంటే చిన్నా పెద్దా అందరూ ప్రతిదినమూ లేక వారానికొకసారి కలుసుకోవటానికి, పిల్లలకు మన భాషా సంస్కృతులను బోధించటానికి ఉపయోగపడుతుంది. ప్రతిచోట స్వచ్ఛందసేవకులను ఎంపికచేసి వివిధ తరాలమధ్య ఆనకట్టగా ఉండటానికి వీలుంటుంది. మనవారు చాలామంది వృత్తిరీత్యాను, ఆర్థికంగాను స్వయంసమృద్ధిగానే ఉన్నారు. కానీ ప్రతి విజేతకు ఉజ్జీగా పదిమంది కుటుంబాలు తల్లడిల్లుతున్నారు. వారికి మనం ఏదోవిధంగా సహాయపడగలమేమో! చాలామంది యువజనులకు ఎన్నో సమస్యలమీద సలహాలు కావలసియున్నది. మనం హాట్‌లైన్స్, సపోర్ట్‌గ్రూప్పును ఏర్పాటుచేయగలుగుతే ఎంతో మేలు చేసినవాళ్ళమవుతాము. ఈ విషయాలలో మీ అందరి సలహాలు, సహాయసహకారాలు కావాలి.

ప్రస్తుతం నాతోపాటు ఎంతోమంది సహాయాన్నందించటానికి తయారుగా ఉన్నారని చెప్పటకు గర్వపడుతున్నాను. వారు మన సంఘీయులకు ఏ సహాయాన్నైనా అందించటానికి ముందంజవేస్తున్నారు. మా అందరిని ఉపయోగించుకోవడం మీవంతు.

ఎడిసన్‌లో భాలభారతి సాంస్కృతిక సంస్థ అక్కడి గ్రంథాలయంలో ప్రప్రథమంగా తెలుగు పఠనాగారాన్ని ఏర్పాటుచేస్తున్నారు. తె.క.స. తమ సంపూర్ణసహాయాలనందించటమేగాక, కార్యక్రమానికి సహామద్దత్తునిస్తున్నది. ఇలాంటివి ప్రారంభం మాత్రమే.

మీరందరూ నవంబరులో జరుగబోవు దీపావళికార్యక్రమానికి తప్పక హాజరవుతారని ఆశిస్తున్నాను. జాన్ ఎఫ్. కెన్నెడి అన్నట్టు, మీకు దేశం ఏం చేస్తున్నదనికాదు, మీరు దేశానికి ఏంచేస్తున్నారు? అలాగే, తె.కస. మీకు ఏంచేస్తున్నదని కాక, తె.క.స. ద్వారా మీరు మన సమాజానికి ఏం చేయగలరు అనేది ప్రశ్న. మీరందరి ప్రోత్సహానికి కృతజ్ఞతలనందిస్తూ.....

ఇట్లు మీ నేస్తం. సత్యవేణి

## వార్తలు - విశేషాలు

1. ప్రసిద్ధ కవివరేణ్యులు, శతావధాని, డా. గరికపాటి నరసింహారావుగారు డా. కొవ్వలి గోపాలకృష్ణ గారి ఆధ్వర్యంలో ఎడిసన్ లో నడుపబడుతున్న తెలుగు పాఠశాలను జూలై 21, 2002 నాడు సందర్శించి విచ్చేసిన పెద్దలకు, పిన్నలకు సముచితరీతిలో మన తెలుగువాఙ్మయములోని ఉదాహరణలను ఉదహరిస్తూ చక్కగా ఉపన్యసించారు. తెలుగువారి మధ్య సామరస్యాన్ని గురించి వక్కాణిస్తూ, మనిషి ప్రపంచాన్ని కాక తమ మస్తిష్కాన్ని ప్రథమంగా జయించాలన్నారు. ఆ సందర్భంగా తన 'సాగరఘోష' కావ్యాన్నుంచి ఈ క్రింది పద్యం చదివారు.

ఉ. అంతటి విక్రమార్కుడు మహాటవి బోయల గెల్వలేక ఏ
కాంత మహా ప్రపంచమున వ్యాధుల బాధల చిక్కి బాబిలోన్
పుంతలలో గతించునెడ పున్నమివెన్నెల నవ్వదే! మనో
ధ్వాంతము గెల్చినపుడు గదా! నరుడీ జగముల్ జయించుటల్.

ఆయన తెలుగుపిల్లలు తెలుగు నేర్చుకొనుటకు ఉత్సాహం చూపిస్తున్నారని తెలిసి వారిని, వారి తల్లిదండ్రులను అభినందించారు.

2. ప్రప్రథమంగా తెలుగు కళాసమితి బ్రిడ్జ్‌వాటర్‌లోని వేంకటేశ్వరదేవాలయంలో జూలై 13,14 లలో ఇండో-యు ఎస్ సాంస్కృతిక సమ్మేళనంలో ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేసి మన తె.క.స. ఉద్దేశ్యాలను, కార్యక్రమాలను గురించి ఆహూతులకు తెలిపారు. డా. సత్యవేణిరావు ఆధ్వర్యంలో శ్రీ లంకా శ్రీ కాంత్, డా. కొవ్వలి గోపాలకృష్ణ ఈ సందర్భంలో ఒక వివరణపత్రాన్ని సర్వాంగసుందరంగా విడుదలచేశారు. పలువురు తెలుగువారు ఈ ప్రదర్శనశాలకు వచ్చి చిరునామా పట్టికలో పేర్లను నమోదుచేశారు.

3. ఎడిసన్‌లోని బాలభారతి తెలుగు పాఠశాలలో సెప్టెంబరు 7 వ తేదీన ప్రసిద్ధ విదుషీమణి శ్రీ మతి జయంతి సావిత్రి, శ్రీ కృష్ణలీలల గురించిన హరికథాకాలక్షేపము చేశారు. ఆహూతులందరూ ఈ హరికథ బాగుందని ప్రశంసించారు. ఆవిడ కుమారుడు స్వరూప్ మృదంగం మీద సహకరించారు. ఈ కార్యక్రమం బాలభారతి, తె.క.స.లో సంయుక్తాధ్వర్యంలో నిర్వహింపబడింది.

4. మన సంఘసభ్యులు, కవులు, నాటకరచయితలు, వాణిజ్యశాస్త్ర నిపుణులు అయిన ఆచార్య వేమూరి వేంకటరామనాథం గారికి హైదరాబాదులోని పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం. వారి ''విశిష్ట పురస్కారాన్ని'' అందజేస్తున్నట్టు ప్రకటించారు. ఆయన ఇటీవల రచించిన నిర్వచన కావ్యం ''స్వాతంత్ర్యసిద్ధి'' పలువురిచే ప్రశంసలందుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఆచార్యులకు తె.కస. తెలుగుజ్యోతుల తరఫున అభినందనలందజేస్తున్నాము. పూర్తి వివరాలు మరో సంచికలో.

# మెఱుపులు: మహాభారతములో యుద్ధనేరములు, మానవతాస్వామ్యములు

- ఆచార్య వేమూరి వేంకట రామనాథం, **Piscataway, NJ**

యుద్ధనేరములు అనగా వార్ క్రైమ్స్, మానవతా స్వామ్యములు అనగా హ్యూమన్ రైట్స్. ఈ రెండు పదములు ఈ రోజులలో మనం తఱచుగా వింటూనే ఉంటాము. ఆ నేరములు శిక్షార్హములని, ఆ స్వామ్యములు సమర్థనీయములని ప్రపంచవ్యాప్తంగా ప్రజాభిప్రాయం ఉంది. ఆ నేరాలను విచారించి తగుశిక్ష విధించేందుకు అంతర్జాతీయన్యాయస్థానమొకటి పనిచేస్తున్నది. ఇక ఆ స్వామ్యములను మఱవరాదని, అవి భంగపడిన సందర్భాలను దూషించి, వాటి కారకులను శిక్షించాలని అన్నిదిక్కుల జనసమ్మతి ఉంది. యుద్ధనేరాలంటే యుద్ధక్రమంలో సంభవించే సంహారకాండ కాదు; యుద్ధనేపథ్యంలో కాక అమాయకపరిస్థితులలో ఉన్నవారిని హింసించటం, చంపటం. క్రిందటి యుద్ధకాలంలో జ్యూ తెగను జర్మనులు అనేకవిధాలుగా అంతంచేయటం, బాస్నియాలో ఒకమతంవారిని - మఱే యే కారణంలేకయే - చంపటం, దౌర్జన్యాలకు గురిచేయటం, ఈ శిక్షార్హమైన నేరాలక్రిందకు వస్తాయి. అలాగే స్త్రీలమానభంగం చేయటం, ఒంటిరంగు కారణంగా వ్యక్తిని హింసించటం; ఇవి తగినశిక్షకు అర్హములే.

ఈ విధమైన జీవితాంశాలు మనం మహాకావ్యంగా సన్నుతించే మహాభారతంలో ఎన్నో తావులలో గోచరిస్తాయి. రెండు ప్రధానకారణాలు: మంచిరచనలో సాంఘికస్పృహ ఉండితీరుతుంది సందర్భానుసారంగా - నివురుకప్పిన నిప్పులాగా; ఇంతకుమించిన ప్రత్యేకకారణం ఏమంటే, భారతం ప్రజాజీవితానికి దర్పణం. ముఖ్యంగా పరిపాలకవర్గాలు ఎలా ప్రవర్తించేది, రాజకీయజీవితాల తీరుతెన్నులెలా ఉండేది, యీ కావ్యంలో పదేపదే విశదమవుతుంది. అసలు ఇతివృత్తమే దాయాదులపోరు. జరిగినది బ్రహ్మాండమైన యుద్ధం. పాత్రలు వివిధ నైతిక, లౌకిక శీలాలు, ప్రవర్తనగలవారు. అంతటి బహుముఖమైన రచనలో రెండు అంశాలు మాత్రం ఈవ్యాసంలో ముచ్చటిస్తాను.

## యుద్ధనేరములు

అతిముఖ్యమైన యుద్ధనేరం అశ్వత్థామ నిదురిస్తున్న ఉపపాండవులను, మిగతవారిని చంపటం. ఆ రోజులలో యుద్ధం ప్రత్యేకరంగంమీద, చీకటిపడని ముందు, కొన్ని ధర్మసూత్రాలకు కట్టుబడి, జరిగేది. ఇవన్నీ అతిక్రమించినది అశ్వత్థామచర్య. దుర్యోధనునికి తాను మాటయిస్తాడు, పాండవులనందఱను చంపివస్తానని. ఆ సంహారం యుద్ధక్రమంలో అయితే యీ వ్యాసానికి అశ్వత్థామ గురి అయ్యేవాడుకాదు. కాని పాండవపక్షమువారు, ముఖ్యంగా ఉపపాండవులు నిద్రించుచున్న సమయంలో వారి శిబిరాలలోకి చొచ్చి, ''పశువు జంపెడు చాడ్పున జంపు వేడుకనీ'' (సౌప్తికపర్వము, ప్రథమాశ్వాసము, పద్యం 152), పరపర నఱుకుతాడు. తానుచేసినది ''చిత్రవధ'' గా తిక్కన వర్ణిస్తాడు. (సౌ.ప. 184) అది యెంత క్రూరకార్యమో మనకు స్ఫురించజేసే ఉపమానం ఒకటి తిక్కన ఉపయోగిస్తాడు. ఒక ఉలూకము పక్షులను ''కొన్నిటి కంఠముల్ నులుపు, గొన్నిటి కాళులు ద్రుంచు'' నన్న ఉపమ (సౌ.ప. 18).

ఈ దుర్మార్గభూయిష్టమైన యుద్ధనేరానికి అశ్వత్థామ ఒకవిధంగా శిక్ష పొందాడు. భీముడు - అతనిపైకెగసి, అతని తలపైనున్న ''మణి'' పెకలించి ద్రౌపదికిస్తాడు . ఆ శిరోమణిని తాను కోల్పోవటమొక శిక్ష. అంతకుమించినది కృష్ణుడు ప్రయోగిస్తాడు. వేలయేండ్లు దౌర్భాగ్యజీవితం గడుపుమని; ''బాలఘాతియగు నీకు నశనంబు దుర్లభంబై, సహాయరహితుండవై, దుర్గంధరక్తంబున నంగంబు దిగ్ధంబగుచుండ, మూడువేలేండ్లు దిరుగుము'' (సౌ.ద్వితీయ. 86). అతనిని నీచకర్ముండని నిర్ణయిస్తాడు. న్యాయస్థానంలో మనకు పరిచితమైనవిధంగా. వానికి మనం యావజ్జీవకారాగారశిక్ష అంటామే, అలాంటి శిక్ష, మూడవతరగతికన్నా కనిష్ఠమైన దైనందిన జీవితావస్థలో ఉండేటట్లు విధింపబడుతుంది.

అయితే ప్రతి యుద్ధనేరమ శిక్షకు నోచుకున్నదా, అన్న ప్రశ్నకు చిత్రమైన సమాధానం స్ఫురిస్తుంది.

దుర్యోధనుడు - భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య పతనానంతరం-డస్సిపోయి ఒక కొలనులో విశ్రమించాడు. అది కనిపెట్టి పాండవులు అక్కడకు వచ్చి పైకి రమ్మంటారు. దుర్యోధనుడు '' సేదదీర్చుకొని... వచ్చువాడను, నీవు, మీ వారు విశ్రమింపుడంతకు'' అని ధర్మరాజుతో అంటాడు. (శ. ద్వి. 64). కాని ధర్మరాజు వానితో ఎగతాళిగా ''ఇందాక విశ్రమించితిమి'' అనగా, దుర్యోధనుడు ''ఏనిక సమరమొల్ల''.. ''ఓడివచ్చినాడ నుద్ధతి నాకేల, యుడుకుమాని నీవ యుర్వియేలు'' అన్నా (శ.ద్వి. 72), ''లెమ్ము పోరికిన్'', ''లేలెమ్ము బిరుదవైరమ్మాలమ్మునకు'' అని దుర్యోధనుని ప్రేరేపించి యుద్ధానికి దించుతాడు.(శ.ద్వి. 73,79). సరే గదాయుద్ధంలో తగ్గులో ఉన్న భీమునికి కృష్ణుని ప్రేరేపణతో అర్జునుడు తొడను సూచించటం, వెంటనే భీముడు దుర్యోధనుని తొడపై గద ప్రయోగించి వానిని క్రిందపడవేయటం జరుగుతుంది. ఇది అధర్మయుద్ధమే, కాని కృష్ణుడు సమర్థిస్తాడు. ''మాయలుగల పగఱ మాయాప్రకారంబులం బరిమార్చుటయు తగు''నని. (శ.ద్వి. 271). తరువాత భీముడు నేలపై పడియున్న దుర్యోధనుని తల తన్నుతాడు! బలరాముడు కూడ భీముని గదాయుద్ధక్రమం నిందించి ''ఇట్టి చెవటి గెలుపు గెలిచిన భీముండు వడయుంగాక, రణధర్మంబు దప్పక పెనంగినట్టి ధర్మాత్ముండైన దుర్యోధనున కుత్తమలోకంబయ్యెడు'' నంటాడు (శ.ద్వి. 305). భీముడు దుర్యోధనుని తొడ విఱుగకొడతానని యేనాడో సభలో ప్రతిజ్ఞ చేశాడు, అది తీర్చుకోవటంలో తప్పులేదు అన్న అభిప్రాయానికి ఎదురుగా, గదాయుద్ధంలో తొడ క్రిందిభాగంపై కొట్టకూడదన్న ధర్మం విస్మృతం కావాలా? అదొక యుద్ధనేరం తరగతికి చెందుతుంది. పైగా, పడిన యోధుని కాలతన్నటం మానవతాస్వామ్యాలదృష్ట్యా గర్హ్యం గదా! (ఇటీవల అమెరికాలో ఒక నల్లయువకుణ్ణి కారుమీద బోర్లపడవేసి లాఠీదెబ్బలు ప్రయోగించటం క్రౌర్యంగా అందఱు తిరస్కరించలేదా, అతడు నేరస్థుడున్నది మఱొక విషయం!)

ఇలాగే దుశ్శాసనుని గుండెచీల్చి భీముడు నెత్తురు త్రాగుతాడు! కారణం - తిరిగి - సభలో ఆనాడు తాను కోపంలో ప్రతినపట్టాడు. ఎవరి ప్రతిభ వారి చర్యలకు సమర్థన అవుతుందా? మానవతాదృష్ట్యా యిలాంటి చర్యను ఏవిధంగా పరిగణించాలి?

మహాభారతయుద్ధం ఘోరంగా జరిగినా ఎన్నో అక్షౌహిణీలు అందులో పాల్గొన్నా, యుద్ధఖైదీ సమస్యమాత్రం లేకపోయింది. కారణం, దాదాపు వారందఱు చచ్చిపోయినారు, పాండవులు, కృష్ణుడు, సాత్యకి, అశ్వత్థామ, కృపాచార్యుడు, కృతవర్మ మొదలగు కొలదిమంది తప్ప.

## మానవతాస్వామ్యములు

ఒకవ్యక్తి చట్టమురీత్యా, లేక యితరులకుగల ఈర్ష్యాతాపములవలన ఎలా పరిగణించబడినా, తనకు మానవతాదృష్ట్యా కొన్ని అనుల్లంఘనీయమైన స్వామ్యములు ఉన్నాయి. నీచంగా చూడబడకూడదు, వైయుక్తిక ప్రతిష్ఠకు భంగం కలిగించరాదు.

ఈదృష్ట్యా మహాభారతంలో అతి నిందార్హమైన సన్నివేశం ఒకటి ఉంది. ధృతరాష్ట్రుని నిండుసభలో ద్రౌపది - రజస్వలగా యున్నసమయంలో - ఏకవస్త్రను జుట్టుపట్టుకుని దుశ్శాసనుడు లాగుకువచ్చి, ఆమె ఆక్రందం పెడచెవిని పెట్టి, ఆమె చీరలు ఒడచటం మొదలుపెట్టాడు. అమె ఫణంగా ఒడ్డబడింది. ఓడిపోబడింది అన్నదాక విషయం కేవలం చట్టసంబంధమైనది; అదికూడ నిర్ద్వంద్యమైన విషయమా అన్నది మఱొక - ముఖ్యమైన, తర్కయోగ్యమైన -విషయం. ఈ తర్కం ఎలా ఉన్నా, ద్రౌపదికి - ఒక స్త్రీ గా - ఉన్న సహజ స్వామ్యములు సభలో అతిక్రమించబడినాయి. అక్కడ తక్షణం దానికి తగిన శాస్తి జరగలేదు, ఆ సభలోనున్న వారెవ్వరివలనా ద్రౌపది మానం రక్షించబడలేదు!

మఱొక మానవతాధర్మానికి విరుద్ధమైన సన్నవేశం ఉన్నది. కృష్ణుడు రాయబారిగా కౌరవుల ఆస్థానానికి వెళ్ళినపుడు, దుర్యోధనుడు అతని మాటను త్రోసిపుచ్చటమేగాక, శకుని, దుశ్శాసన, కర్ణులతో మంతనం చేసి రాయబారిని బంధించ ప్రయత్నించాడు. ఆ కుట్ర సఫలం కాలేదు, అది వేఱొక సంగతి.

ఈ విధంగా మహాభారతంలో వెదకుతూపోతే ఎన్నో సన్నివేశాలు దొరకుతాయి, యుద్ధనేరాలకు, మానవతా ప్రాతికూల్యానికి. కొన్ని ప్రధానమైనవి చాలామందికి తెలిసినవి పైన ఉదహరించాను.

ఈ వ్యాసంయొక్క ఉద్దేశ్యాలు మూడు. ఒకటి: మహాభారతం మన లౌకికజీవనానికి, రాజకీయవైచిత్ర్యాలకు చక్కని ప్రతిబింబం. ఇవి ఆ యుగంలోనే ఎలా ఉన్నవో సూచించబడినాయి. రెండు: ఎన్నో సంఘటనలలో తప్పు ఎవరిదో స్పష్టంగా నిర్ణయించడం సాధ్యంకాదు అన్న విషయం విదితమవుతుంది. ఈ అంశంమీద అత్యుత్తమమైన ప్రాపు కృష్ణుడు బలరాముడు అప్పుడప్పుడు భిన్న అభిప్రాయాలను వెలిపుచ్చటంలోనే మనుకు దొరకుతుంది. అనగా ఇటు అటు తులనం చేయటం సులభంకాదు. చివరకు బలవంతుడిది రాజ్యం అన్న నానుడి ప్రకారం పరిష్కారం దక్కుతుంది. మూడు: కొన్ని మానవప్రవర్తనలలో భౌతికకారణాల వలన ఒక తీరు పాటింపబడినా మనసులోని మమతలమూలంగా ఇంకొకతీరుకు అంతిమ పక్షపాతం దక్కుతుంది, అన్న విషయంకూడ విశదీకరించబడింది. ఈ ఊహకు బలం చేకూరే సందర్భాలెన్నో ఉన్నాయి. భీష్ముడు, ద్రోణుడు కౌరవులపక్షం పోరాడుతారు, పైగా అప్రతిహతంగా. కాని ధర్మరాజు అడుగగా తన మృత్యువు ఉపాయం తెలియజేస్తాడు భీష్ముడు. ధర్మారాజు సత్యమన్నట్లు పల్కినపల్కుతో ద్రోణుడు అస్త్రాలు క్రిందపెడతాడు, కర్ణునికి రథసారథిగాగా వానిని నిరుత్సాహపరచటమే తన పనిగా పెట్టుకున్నట్లు ప్రవర్తిస్తాడు శల్యుడు. ఈ రకమైన మానవప్రవర్తనలలో న్యాయం ఎంతపాలో, కనపడని అన్యాయం ఎంతపాలో నిష్కర్షించటం కష్టం. కాని యిదొక సమస్యగా ఉండనే ఉన్నది.

ఇలాంటి అంశాలను బైటపెట్టటమే ఈ వ్యాసోద్దేశ్యం. మనమీనాడు అంతర్జాతీయ, లేక, మానవతా సమస్యలు అనుకొన్న వాటికి మహాభారతంలోనే తొలి వేళ్ళు ఉన్నాయి.


**Telugu Fine Arts Society**

తెలుగు కళా సమితి

Invites you for

**DEEPAVALI CELEBRATIONS**

Details of Date and Venue will be communicated shortly.

Highlights

Film, Folk and Classical Dances

Instrumental Music

Special Attraction - Full length Drama

*Bringing you taste of Hyderabad…*

# Deccani

## Authentic Hyderabadi Cuisine

*Food From the Fabled Land of*
*Hyderabad (Deccan), India*

**Biryanis * Kebaabs**
**Kheema * Naan aur Rotiyan**
**Baghara Baingan * Mirchi-ka-Salan**
**Double-ka-Meetha * Khubani-ka-Meetha**
**And much more……………**

Saath Samunder Paar,
Hyderabadi Khana!
Parivaar Ke saath,Zaroor Aana!

***Celebrate your Birthday with us and take $10 Off***

---

**691 Route1South & Wooding Avenue, Edison NJ 08817**
**Tel 732 819 9110, 732 819 0404, e:dndfoods@yahoo.com**
**(Former Madras Gardens/Mothi Mahal location)**

---

**Introducing Lunch Buffet for only $8.95**
**Monday, Wednesday, Thursday and Friday from 12 Noon onwards**
**Includes Rice with: Two Vegetable Curries, Daal or Sambar, Tandoori Chicken/Chicken/Lamb Curry, Papad, Salad and Dessert with Naans served fresh at the table.**

*Bringing you Home Food……*

# Dakshin Café

A South Indian Tiffin Home

**Separate Exclusive Vegetarian Kitchen**
**Personalized, attentive 'Service with a Smile'**
**Conveniently located, with ample parking**
**Wide selection of Tiffins and full Meals**
Traditional South Indian 'Tumbler Coffee' is our special attraction
**OPEN ALL SEVEN DAYS**

---

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e: dndfoods@yahoo.com

---

*(Former Madras Gardens location)*

## సారస్వత సమూహం నివేదిక

తెలుగు కళాసమితి యొక్క సారస్వత సమూహం జూలై 28, 2002 న శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణగారి ఇంటిలో కలిసికొన్నది. సమూహం భావి కార్యక్రమాలను గురించి కొంత చర్చ జరిగింది. తె.క.స. అధ్యక్షురాలు డా. సత్యవేణిగారు కూడ ఈ సమావేశంలో పాల్గొనడం ప్రత్యేక విశేషం. ఇకనుండి సాధ్యమైనంతవరకు రెండు నెలలకొకసారి చివరి ఆదివారం ఈ సమూహం కలిసికోవాలని పెక్కురి అభిప్రాయం. "స్థలం" గూర్చి కార్యదర్శి శ్రీ ఉప్పల అనంత సుధాకర్ తగు ప్రయత్నాలు చేస్తానన్నారు. సమూహ కార్యక్రమాల వివరాలు సమకూర్చేందుకుగాను అధ్యక్షుడు ఆచార్య వేమూరి వేంకట రామనాథం, కార్యదర్శి శ్రీ ఉప్పల అనంతసుధాకర్, డా. కిడాంబిరఘునాథ్, శ్రీ ధారా కిషోర్ లను ఒక చిన్న కూటమిగా వ్యవహరించకోరారు.

నాటి కార్యక్రమం శ్రీమతి సుప్రభగారి సరస్వతీస్తవంతో ప్రారంభమైంది. ఈ మారొక విశేషాంశం ఆమె తెలిపారు. "తల్లి" అనగా సరస్వతీదేవి- తనకు "గురువు" అన్న మూర్తి యొక్క ప్రయోజనం స్ఫురింపజేసిందన్నారు.

భారతదేశం నుండి వచ్చిన విద్వన్నిధియైన ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావుగారు ఈ సభలో పాల్గొనడం ఒక శ్లాఘ్యవిషయం. భారతము అర్థికప్రపంచాన్ని, రామాయణము గృహస్థాశ్రమ ప్రాముఖ్యాన్ని, భాగవతము ఆధ్యాత్మికతను నిరూపించే ఉన్నత కావ్యత్రమ ఆని అన్నారు. మనం మాట్లాడే భాష కావ్యభాష కాదు, దేనిస్థానం దానిదే అన్నారు. విశ్వనాథవారి కల్పవృక్షం తావలంగా కొన్ని పరిణత అభిప్రాయాలు తెలిపారు.

అమెరికాకు చుట్టంచూపుగా వచ్చిన మరొక పండితుడు ఆచార్య కొత్తపల్లి ఘనశ్యామల ప్రసాదరావుగారు అగస్త్యపండితుని "బాల భారత"మన్న గొప్పకావ్యం మీద మాట్లాడుతూ, ఆకవి యొక్క "కాలము" గురించి, అతని వ్రాతలతో తిక్కన అల్లికలకుగల కొన్ని సామ్యాలను గురించి చెప్పారు.

శ్రీ విస్సావజ్జల ప్రభాకర్ "కావ్య లక్షణము" అన్న విశాల శీర్షికం క్రింద "ఉల్లేఖాలంకారము" గుఱించి చక్కని బిగువైన భాషణ చేశారు. "రాకేందుబింబమై రవి బింబమై" అన్న పోతన సీసం సత్యభామ కృష్ణునకు నరకాసురునకు భిన్నంగా కనపడుతున్నదన్న చతుర సూక్తి స్పృశించారు. వచ్చే సభలో వీరిని "అర్థాలంకారాల" మీద ఉపన్యసించమని సభికులు కోరారు.

ఆచార్య రామనాథం తానప్పుడే వ్రాసిన ఈ రెండు వృత్తాలు సరస్వతికి నమస్కృతిగా చదివారు.

ఉ. అక్షరజాలముల్ సరిగమాది మృదుస్వర సన్నిభములై
లక్షిత వాజి పెన్ కదను లాడు విధమ్ముగు. శబ్ద బంధముల్
పక్షము లార్చి మింటి తుది పట్టు విహంగ దృశా ప్రసన్నమై
అక్షయ భావనాధ్వని విహారము సేయగ నిమ్ము భారతీ.

చ. లయ పరి పుల్లమౌ పలుకులన్ బిరుసందిన సాంఘికస్పృహా
న్వయమును సాహితీ ప్రసవ వాసన క్రమ్ముకు పోవు తీరునన్
నయమును నీతి పెల్లుబికు నట్టుల పద్దెములల్లు పూనికన్,
దయగల తల్లి, నా విరచనమ్మున కూర్చవె నిత్యవృత్తిగా.

ముందు సభలలో మన మామూలు స్వీయరచనా పఠనంతో పాటు నిశ్చితమైన అంశాలపై కొందరు ప్రత్యేకంగా ఉపన్యసించవలెనని, సభకులు చర్చలో పాల్గొనగలరని, అందరు అంగీకరించారు. ఈ పథకం క్రింద, అక్కడ ఉన్నవారిలో కొందరు సభ్యులను కొన్ని శీర్షికలు ప్రతిపాదించబడినాయి. ఆతిథ్యం ఇచ్చిన శ్రీలక్ష్మి సత్యనారాయణలకు అభివందనలతో సభముగిసినది.

FLAVORS
GOOD INDIAN FOOD
CATERING FOR ANY OCCASION
AUTHENTIC SPECIALITIES FROM ALL REGIONS OF INDIA
TAKEOUT AND DELIVERY
TEL: 732.951.1595
FAX: 732.951.1596
www.flavorsfood.com

''అనుభవం అనే పాఠశాలలో చదువుకొనడం చాలా ఖర్చుతో
కూడిన పని కానీ, మూర్ఖులకు అంతకంటే మంచి పాఠశాలలేదు''
- బెంజమిన్ ఫ్రాంక్లిన్

### NASA HONORS DR. RADHAKRISHNA CHETTY PANDIPATI

**Dr. Radhakrishna Chetty Pandipati** has been recognized for his professional achievements and substantial cotnributions to the NASA Space Programs. He was awarded teh "NASA Distinguished Public Service Medal" at the 2002 awards ceremony at NASA Headquarters, Washington D.C. This is the highest honor NASA awards to anyone who was not a Government employee when the service was performed. The award is granted only to individuals whose accomplishments contributed substantially to the NASA mission. The contribution must be so extraordinary that other forms of recognition would be inadequate.



**Dr. Pandipati** received his doctorate from the Indian Institute of Science, conducted post-doctoral research at California Institute of Technology and has 30 years of professional experience. He has over 80 technical publications and he is the author of the books, Switch Mode Power Supply Design and Satellite Technology and its Applications. He is a fellow of several professional societies and is the recipient of other prestigious awards such as "Distinguished Achievement Award from ISRO, Fairchild' President Award from Fairchild Space Company and NASA Goddard Space Flight Center's "Exceptional Achievement Award (1998)". TFAS congratulates the recipient.
**(Information sent by Dr. Rao Rapaka, TFAS life member)**


A passion is forever
SONA
JEWELLERS
22 kt Gold Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com
DIAMOND GIA GRADUATE
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fantasy

# SRI RAJA LAKSHMI FOUNDATION

5 Second Cross Street, T.T.K. Road, Chennai - 600 018
Phone: + 91 (044) 432 0765, Fax: +91 (044) 434 9777

## RAJA-LAKSHMI AWARD - 2002

**The 27th RAJA-LAKSHMI AWARD for the year 2002 to "Sangita Kalanidhi" Sri. NEDUNURI KRISHNA MURTHY**. The RAJA-LAKSHMI Award carries a purse of Rs.1,00,000, a Citation and a Memento. The Awardee will also receive the Dr.K.V Rao & Dr.Jyoti Rao Award of US $2000 in association with the Telugu Fine Arts Society (TFAS),New Jersey, USA. Dr.Kidambi and Prabha Raghunath of New Jersey, USA, would provide the round trip airfare to the USA to the Awardee to receive the Dr.K.V.Rao and Dr.Jyoti Rao Award. The Raja-Lakshmi Award will be presented to Sri.Nedunuri Krishnamurthy at a function in Visakhapatnam on November 19, 2002.



Born on October 10, 1927 in Kottapalli, East Godavari District, Andhra Pradesh, to Sri Rama Murthy Panthulu and Smt.Vijayalakshmi, 'Nedunuri' bears deep musical heredity through his mother and maternal uncle. He joined the Maharaja's Music College at Vijayanagaram in the year 1940 and received initial training in Violin and Vocal from the Late Sri Dwaram Narasinga Rao Naidu. He has been giving vocal music concerts since 1945. In the year 1949 he came under the influence of the great master 'Sangita Kalanidhi' 'Padmabhushan' Dr.Sripada Pinakapani, and under his guidance developed a style of his own, followed now by many. He worked as Principal of S.V.College of Music & Dance, Tirupati; M.R.Government College of Music and Dance, Vijayanagaram; Government College of Music and Dance, Secunderabad; and later retired as Principal of G.V.R Government College of Music and Dance, Vijayawada in 1985. He was Dean of Faculty of the Fine Arts and Chairman of Board of Studies in Music of Sri Venkateswara University and Nagarjuna University. He is a Member of the Carnatic Music Audition Board of All India Radio and a Member of Experts Committee of the Music Academy, Madras.

He has been regularly participating in the Music conferences held under the auspices of the Music Academy. Madras since 1951 and has also been giving performances all over India and abroad and is a front rank artiste of the All India Radio.

The Krishna Gana Sabha, Madras, conferred 'Nedunuri' with the title **"Sangeetha Choodamani"** in 1976. The Music Academy, Madras conferred the most prestigious title of **"Sangita Kalanidhi"** in 1991. He has been appointed as 'Asthana Vidwan' of the Tirumala

Tirupati Devasthanams &of Sri Kanchi Kamakoti Peetham.

**The RAJA-LAKSHMI AWARD** is an Annual Award instituted to promote Arts, Literature, Science, Humanities and other intellectual pursuits and to honor distinguished personalities in these fields.

## LAKSHMI-RAJA VAIDIKA PURASKARAM for 2002 to 'BRAHMASRI' EMANI RAMA KRISHNA GHANAPATHI

Hailing from Rajahmundry, Brahmasri Emani Ramakrishna Ghanapathi made a systematic and complete study of Krishna Yajur Veda – 'Kramanta'-, under the scholarly tutelage of his learned father Sri.Laxminarayana Avadhani and another erudite preceptor Sri.Bhallamidi Satyanarayana Avadhani.



He underwent assiduous training in 'Jata' under Brahmasri Lanka Venkatrama Somayaji Ghanapathi; and 'Ghana' under Sri.Remella Annavadhani Somayaji and had formal and thorough skills in these disciplines of Vedic lore. He could also occupy the seat of honor as a 'Rithwik' in the Yagnas such as 'Jyothishtoma'.

He was assigned as an Examiner in Vedic Studies by the Tirumala Tirupathi Devasthanams and also was an examiner in the famed Vedic Schools of Kowtha at Vijayawada and Saripalli. He has propagated his knowledge among several disciples.

Apart from several accolades and honors, Emani Ramakrishna Ghanapathi was conferred upon the eminent title of 'Veda Samrat' by Sri.Uppuluri Ganapathi Sastri for his consummate knowledge of this traditional subject.

**SRI RAJA-LAKSHMI FOUNDATION** instituted the Lakshmi-Raja Vaidika Puraskaram in the year 1994 to coincide with the 60th birthday of Late. Smt. Mahalakshmi Raja. The Award carries a Citation, a Memento and a Cash prize of Rs.15,000/- . The Awardee will also receive the MAN-MAP Award of Rs.10,000/-.

**A SPECIAL HONOUR to 'SAKALA KALAA POORNA' GOLLAPUDI MARUTHI RAO** for his multi faceted talent, recognizing his invaluable contributions in the field of Arts, Literature and Cinema. A Memento and a Cash prize of Rs.30,000/- would be presented to him on the 19th of November at the Annual Awards function at VIsakhapatnam.

# అలంకార జీవనం

- విస్సావఝ్ఝల ప్రభాకర్, Woodside, NY

"విశ్వశ్రేయఃకావ్యం" అంటే "విశ్వశ్రేయస్సు కొరకే కావ్యము" అని అర్థం. ఇందులో విశ్వప్రపంచానికి, మానవ ప్రపంచానికి గల పరిధులు, వ్యత్యాసాలు, వాటి శ్రేయస్సును అంచనాకట్టే విధానాలను ప్రక్కనపెడితే; ఇక మిగిలింది కావ్యము దానికి సంబంధించిన సాహిత్యము. తమ జీవితకాలం వరకు వచ్చిన కావ్యాల ఆధారంగా, కొందరు కావ్యలక్షణాలని సంగ్రహపరచి గతంలో లక్షణ గ్రంథాలు వ్రాశారు. ఆతర్వాత కొందరు ఆ లక్షణాలను సాహిత్యప్రక్రియలు పాటిస్తేనే తప్ప అది కావ్యమవదని తీర్మానించే స్థితికి పోగా; కొందరు "ఈ కావ్యాలు-లక్షణాలు" మాకొద్దని వేరుపడ్డారు. ఇకపోతే, మరికొందరు ఆ లక్షణాలపై కక్షలు, ద్వేషావేశాలు పెంచుకొని; వాటిని సాధించడము, అపహాస్యం చేయడమే ప్రధాన ధ్యేయంగా భావిస్తూవచ్చారు.

అయితే, కావ్యలక్షణాలలో; మానవ సమాజంలోని నిత్యజీవన భావోద్వేగాలతోనూ, వాటి ప్రకటనా విధానాలతోనూ అవిభాభావ సంబంధమున్నవి కొన్ని ఉన్నాయి. అవే- "అలంకారాలు"; అందునా "అర్థాలంకారాలు". ఉదాహరణకి- "నిండు గర్భిణిలా బస్సు కదిలింది" అన్న పోలిక చెప్పేది "ఉపమాలంకార" మైతే; కష్టసమయంలో తనకంటే చిన్నవాడి చేతులుపుచ్చుకు బ్రతిమాలుతూ, "నాయనా! ఇవి చేతులు కావు; కాళ్ళనుకో !" అంటూ ప్రాధేయపడటంలో "రూపకాలంకార"మున్నది. ఇకపోతే; ద్వంద్వార్థాలు సృష్టించే పదాలతో ఆడుకున్న సినీ కవులకు, వాటిని విమర్శిస్తూనే ఆనందించిన ప్రజానీకానికి, "శ్లేషాలంకారా"లు తెలియవనడం సమంజసం కాదు. ఇక "స్వభావోక్తులు" (ఉన్నది ఉన్నట్టు హృద్యమంగా చెప్పడం), వాటిని మించి "అతిశయోక్తులు" (ఉన్నది అధికంచేసి చెప్పడం; ఉదా. ఎలక్షన్ల సమయాల్లో రాజకీయ నాయకుల ప్రసంగాలు), ఊహల్లో తేల్చే "ఉత్ప్రేక్షలు" లోకంలో నిత్యం మనకు దర్శనమిచ్చేవే!

వీటన్నికంటే కూడా; జాతి, మత, కుల, కాల, దేశ విచక్షణ లేకుండా, కేవలం మానవ స్వభావంతోనే ముడిపడి; సర్వకాలీనము, సార్వజనీనమైన రెండు అలంకారాలు తలమానికమైనవని నా అభిప్రాయం. వాటిని సోదాహరణంగా పరిశీలిద్దాం. ఇందులో మొదటి అలంకారానికి ఉదాహరణ.

రాకేందు బింబమై రవిబింబమై యొప్పు
నీరజాతేక్షణ నెమ్మొగమ్ము

అని ప్రారంభమయ్యే పోతనగారి ఆంధ్రమహాభాగవత పద్యం తెలియని తెలుగుసాహిత్య ప్రియులు అరుదు. ఇది నరకాసురవధ ఘట్టంలో, యుద్ధంచేసే సత్యభామని గూర్చి; శ్రీ కృష్ణుడు, నరకుడు భావించే తీరులోని వైవిధ్యం. ఒకే సత్యభామ కృష్ణుడికి "అందంగా చంద్రబింబంలాగా కనిపిస్తే; నరకుడికి మండుతున్న సూర్యబింబంలా కనపడటం" దీనిలోని విశేషం. దీన్ని "ఉల్లేఖాలంకార" మంటారు. ఇందులోని అసలు విషయం- బహువిధమైన గుణాలచేత; ఒకే వస్తువు లేక ఒకే విషయము; ఒకరికి ఒక విధంగాను; మరొకరికి మరో విధంగాను కనబడటం. కావ్యలక్షణాలపై గల ద్వేషావేశాలు ప్రక్కనపెట్టి, కొద్దిపాటి ఆలోచనతో చూచినా; ఇది మానవ మనః ప్రవృత్తికి చెందిన విషయమని సులభంగానే తెలుస్తుంది. ఒకే విషయం ఎంతోమందికి ఎన్నోవిధాలుగా కనబడడం, ఒకే విషయాన్ని గూర్చి ఎన్నో రకాల వ్యాఖ్యలుండడం మానవ సమాజంలో సుపరిచితమైనదే! కొన్ని విషయాల్లో, ఇది ఆరోగ్యకరమైన విషయం కాకపోవచ్చునేమోగాని, ఆశ్చర్యమైన విషయం ఎంతమాత్రము కాదు. ఈనాడు, పలుదేశాల్లో చెలరేగుతున్న భయానక, భీభత్స, మారణ సంఘటనలు; ఒకరి దృష్టిలో ఉగ్రవాదం ఐతే; మరొకరి దృష్టిలో అవే "స్వాతంత్ర్యపోరాట ఘటనలు"- ఇది ఉల్లేఖానికి పరాకాష్ఠ. నిజానికి నిత్యజీవితంలో; ఇద్దరు వ్యక్తుల వల్లనేగాక; కేవలం ఒక్కవ్యక్తికే సంబంధించి గూడా ఉల్లేఖముంటుంది. ఒకేవ్యక్తికి ఒక జీవితదశలో ఒక రకంగా కనబడ్డ విషయమే; మరో దశలో వేరేగా కనబడవచ్చు!

అయితే, ఒక విషయాన్ని గూర్చి అనేక వ్యక్తులు వివిధరకాలుగా భావించడంతో జీవితం అయిపోదు. చాలా సందర్భాల్లో అవతలివారికి వేరే భావాలుంటే, మనం అనుకున్నది వారికి చెప్పి ఒప్పించడమో; లేక మనం చేసిన పనిని అవతలివారు, మనం అనుకున్న విధంగా కాక వేరే విధంగా అర్థంచేసుకున్నా; లేక చేసుకునే అవకాశమున్నదని మనకు అనిపించినా; చేసిన పనిని లేక చెప్పే విషయాన్ని సమర్థించుకోవలసి వస్తుంది. ఇది రెండవ అలంకారానికి ప్రాతిపదిక.

హరి హరి! సిరి యురమునగల హరి
హరిహయు కొరకు దనుజు నడుగంజనియెన్

పోతనగారి ఆంధ్రమహాభాగవతంలోనే, వామనావతార ఘట్టంలోని పద్యమిది. అష్ట ఐశ్వర్యాలకు నిలయయైన లక్ష్మీదేవిని భార్యగా పొంది కూడా, శ్రీహరి ఇంద్రునికొరకు బలిచక్రవర్తి వద్దకు అడుక్కోవడానికి వెళ్ళాడు అని దీని అర్థం. ఇది చాలా విడ్డూరమైన పని. అంతటి ఐశ్వర్యవంతుడు కూడా అడుక్కోవడం మొదలుపెడితే ఎలా?! అన్న ప్రశ్న వెంటనే బయలుదేరుతుంది. దీన్ని ఏదోవిధంగా సమర్థించాలి. అవతలి వాళ్ళు ఆక్షేపించేలోపునే సమర్థించుకుంటే, మరింత మంచిది! అందుకని;

పరహితరతమతి యుతులగు
దొరలకు అడుగుటలు నొడల తొడవులు, పుడమిన్

అన్నాడు పోతన. పరహితము కోరే వారు అడుక్కోవడమనేది, శరీరానికి ఆభరణంలాగా అలంకారమే ఔతుందికాని; అది హీనమైన పని కాదని సమర్థన.

సామాన్యంగా కనబడే విషయాన్ని ఒక విశేషమైన విషయంతో ముడిపెట్టిగానీ; లేదా వింతైన విషయాన్ని ఒక నిత్యసాధారణమైన విషయంతో కలిపిచెప్పి గానీ; ఆ రెంటిలో ప్రస్తుత విషయాన్ని సమర్థించడాన్నే "అర్థాంతరన్యాసాలంకారం" అంటారు.

ఒకసారి మన పవిత్రభారతదేశంలోనే, ఒక రక్షణ మంత్రిగారు; ఆదాయపన్ను ఎగ్గొట్టారని బహిరంగంగా విమర్శిస్తే; స్వయంగా దేశ ప్రధానే "ఆయన దేశరక్షణలో మునిగితేలుతుండడం వల్ల; పన్ను కట్టే విషయం మరచిపోయారు గాని, ఎగ్గొట్టే ఉద్దేశ్యంతో కాద"ని సమర్థించారు! మరో రాజకీయనాయకుడు ఒకసారి వదిలేసిన పాత పార్టీకే తిరిగి మారగా, ఇదేమిటని అడిగితే, "ఇది పార్టీ మారటం కాదు, స్వంత ఇంటికి తిరిగి రావటం" అని సమర్థించుకున్నారు.

అయితే; వచ్చిన చిక్కల్లా ఏమంటే; ప్రతిదాన్నిగురించి ప్రతివారు ఏదోఒకటి అనుకోవడం (ఉల్లేఖము), తాము అనుకున్నదానినే సమర్థించుకోవడం (అర్థాంతరన్యాసం) పరిపాటే అయినా; "అనుకున్నదానినే సమర్థించుకోవడానికీ", "సమర్థనీయమైనదానినే అనుకోవడానికీ" విపరీతమైన వ్యత్యాసమున్నదని, ఉంటుందని గ్రహించడం అత్యంతముఖ్యం. ఎంత

అడ్డకోలుగా అనిపిస్తున్నా, తోచినదానినే సమర్థించడం అనేది ఎట్లా ఉంటుందో మరో ఉదాహరణ.

వేమన కాలంనాటికి, శైవ వైష్ణవ భేదాల పట్టింపులు చాలా అధికం. వేమన స్వయంగా సాకార-నిరాకారతత్వానికి, విగ్రహారాధనకు వ్యతిరేకి, యోగి. అయినా; వేమన శైవ పక్షపాతి అనీ; అంతేకాకుండా విష్ణువ్యతిరేకి అనీ వేమన పద్యాలనేచూపి వాదించవచ్చు. ఎలాగంటే;

విష్ణువు అవతారమని భావింపబడే రాముణ్ణి గూర్చి వేమన ఇలా అంటాడు.

కనక మృగము భువిని కద్దులేదనకుండ
తరుణి గోర వెడలె దాశరథియు
తెలివిలేనివాడు దేవుడెట్లాయెరా?!

అలాగే, విష్ణువు అవతారమని చెప్పబడే కృష్ణుడిని గూర్చి వేమన,

పాలసంద్రమందు పవ్వళించినవాడు
గొల్ల ఇండ్ల పాలుగోరనేల?
ఎదుటివారిసొమ్ము ఎల్లవారికి తీపి

మరి అదే వేమనని శివుడి విషయంలో చూడండి!

కంటిమంట చేత కాముని దహియించి
కామమునను కడకు గౌరిగూడె
అట్టి శివునినైన అంటును కర్మంబు

"చూశారా! విష్ణువు, శివుల చర్యలను సమానంగానే అధిక్షేపించినా; శివుడి విషయంలోమాత్రం వేమన చూపే పక్షపాత సమర్థన" అని అనవచ్చు. లోకంలో ఇటువంటివాటికి అంతులేదు.

అసలు విషయమేమంటే, "సమర్థన" అనేది రెండువైపులా పదునున్న కత్తి లాంటిది (ఉపమాలంకారము). ఎంత అసంబద్ధమైన భావనకు కూడా, ప్రతి కాలంలో, సంఖ్యాపరంగా ఎంతోకొంత జనబలం చేకూరుతూ మద్దతు లభించనూవచ్చు. అది గొప్ప విషయంగా చలామణి గూడా కావచ్చు. అలాగే, ఎంతటి గొప్పనిజం కూడా, కొన్ని కాలాల్లో గుర్తింపునీ, సమర్థతనీ కోల్పోయి, జనామోదం పొందలేకనూ పోవచ్చు. ఎందువల్లనంటే,

ఓగునోగుమెచ్చు నౌనరంగ నజ్ఞాన
మెట్టివానిమెచ్చు నట్టివాడు
పంది బురదమెచ్చు పన్నీరు మెచ్చునా?!

ఎటొచ్చీ, "ఏది బురద? ఏది పన్నీరు? " అన్న నిర్ణయంలోని వైవిధ్య భావాలు, తిరిగి "ఉల్లేఖ" పరిధిలోకే వస్తాయి. శాస్త్రరీత్యా "సూర్యుడు స్థిరమని, భూగ్రహమే తిరిగుతున్నదనీ, ఆనాటి నమ్మకానికి వ్యతిరేకంగా ఎంత చెప్పికూడా, ఎవరినీ నమ్మించలేక, భంగపడ్డ Nicolaus Copernicus (1473-1543); అలాగే జీవుల వంశపారంపర్య లక్షణాలకు, జన్యువులే (Genes) కారణమని, ఆనాటి విశ్వాసాలకు వ్యతిరేకంగా చెప్పి, ప్రజలచేత తిరస్కరింపబడి, భగ్నహృదయుడై మరణించి, మరణానంతరం మాత్రమే "జన్యుశాస్త్రపిత" (Father of Genetics) గా గుర్తింపుపొందిన నిర్భాగ్యజీవి Gregory Johan Mendel (1822-1884) మనకు తెలిసి, దీనికి దురదృష్టకరమైన తార్కాణాలుగా మిగిలారు! ఇంకా చరిత్రకెక్కని వారెందరో?!

"పదుగురాడు మాట పాడియై ధరజెల్లు" అన్నది కేవలం లోక"రీతి" మాత్రమే! అది సబబైన నీతి గానీ, రీతి గానీ కాదు. అయితే, సబబైనది ఏది? "పాడియైన మాట పదుగురాడవలయు", అన్నది. నాగరకత, విజ్ఞానం బాగా పెరుగుతూ, ఇంకా పెరిగే అవకాశాలున్న నవీనసభ్య మానవ సమాజంలో; చాలావరకు, సర్వసాధారణంగా ఈర్ష్యాద్వేషాలకు, ఇష్టాఇష్టాలకు అతీతులు కాని, కాలేని అత్యధికసంఖ్యాకులైన మానవులు; తమ భావనా తీవ్రతలను బట్టి; నమ్మకాల గాఢతలను బట్టి; తమ తమ విజ్ఞానాన్ని, శక్తియుక్తులను; తాము అనుకున్నదాన్నే సమర్థించుకోవడానికి వాడతారేతప్ప; సమర్థనీయమైనదానినే శోధించి, పసిగట్టి, భావనలో స్థిరపరచాలని, తెలిసి కూడా పాటించకపోవడం లోకవిచిత్రం. అందుకే - ఈ ప్రపంచం "ఉల్లేఖానికి" ఒక ఆధారంగా, ఇందులో మానవ జీవనవిధానం ఒక "అర్థాంతరన్యాసము" ఔతున్నది-వెరసి, ఇదీ "అలంకారజీవనం".

---

# ఎడబాటు

ఏమీ!
ప్రతిరోజు సూర్యుడు తన ఉదయకుహరానికి
వీడ్కోలు
చెప్పి పడమటిదిశనున్న జనవాసాల దగ్గరకు
హడావిడిగా వెళ్తూ నీ ఆయుస్సులో ఒకరోజును
కబళించుతుంటే నీవు ఓర్చుకొనటం లేదా!

ఏమీ!
ఎన్నో పరిమళాలు అలా అలా గాలిలో తేలుతూ
ఏదో గుర్తుకు వచ్చే గతజన్మల జ్ఞాపకాలలాగా
పరిసమాప్తి అవుతుంటే ఉదాత్తముగా ఉండుటలేదా!

ఏమీ!
ఎన్నోసార్లు సాగరసన్నిధికి వెళ్ళినపుడు
ఆ మహానుభావుని అనంత నిగూఢరహస్యాలు
తెలియకపోయినా కొంచెంగా కాళ్లు తడుపుకొని
తలమీద నీళ్ళు చల్లుకొని అదే ఆహ్లాదముగా
వెనుకకు తిరిగి రావడం లేదా!

ఏమీ!
శతకోటి దేవతలను చక్షువులతో
తిలకించలేక, గుడిలో భక్తుల ప్రార్థనలలో
పాల్గొనలేక, ఇంత ప్రసాదము మాత్రం తిని
ఇంటిపనులు చేసుకొని తృప్తిపడుటలేదా!

ఏమీ!
ఆలనాటి గీతమాటున దాగి, ఎందరో ఆత్మీయుల
ఆత్మలెగిరిపోయినప్పుడు మాతృభూమికి రాకుండా
వేలాది క్రోసుల దూరాన ఉండి, ఒక తర్పణగాని,
అర్పణగాని వెయ్యకుండా విధిని గురించి
వివిధరీతులలో సిద్ధాంతములు చెప్పి,
విధులను తప్పించుకొని బ్రతుకడంలేదా!

ఏమీ!
మరొక్కసారి ఇలా ఇంతమందిని, ఈ రంగులను,
మలుపులను, ముఖాలను, ముఖరేఖలను,
తులసిమొక్కను, ఇంటిలోని పెద్ద ముత్తైదువ
చేతి గాజుల గలగలలను, చిన్ని పడుచుల
గజ్జెలరవళులను, ఎన్నో రంగులను, రాగాలను,
రకరకాల జరీచీరల వన్నె చిన్నెలను వదలి,
పొరలు పొంగే నదులన్నీ, అలల కల్లోలము
లేకుండా ప్రశాంతముగా సాగరము దరిచేరినట్లు,
నేను పశ్చిమావనికి చేరుటకు నిశీథిలో
నింగి నెగిరినపుడు నిశ్శబ్దముగా ఉండలేదా!

శోభ చెరుకూరి, **Turlock, CA**

# LIVINGSTON PEDIATRICS

## RAMALAKSHMI YERRAMILLI
## M.D., F.A.A.P.

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

సాహిత్య వ్యాసం

# నష్ట రూపకాలు - భ్రష్ట రూపకాలు

ముదిగొండ శివప్రసాద్, **Hyderabad, AP**

శబ్దాలు శక్తి గలవి. అలాగే అలంకారాలు కూడా. అందుకే ఆ శాస్త్రం పుట్టింది. తద్భిన్నంగా కొందరు ఆధునికత పేరుతో న్యూనాలంకారాలు, దుష్టాలంకారాలు, భ్రష్టాలంకారాలు వాడుతున్నారు. వాటిని సంగ్రహంగా పరిచయం చేయడమే ఈ వ్యాసాంశము. (భ్రష్ట శబ్దం కరప్ట్ అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా ఈ వ్యాసంలో ప్రయోగింపబడింది).

ఒక నాణెమును వాడగా వాడగా అరిగిపోతుంది. అలాగే శబ్దాల విషయంలో కూడా జరుగుతుంది. ప్రాచీన కవులు 'పాతపడ్డ మాటల తమ నేర్పు చూపేవారిని' కుకవులు అన్నారు. అంటే ఆ మాటలు తమ సహజమైన అర్థావబోధశక్తిని కోల్పోయాయన్నమాట. కొన్ని మాటలు (చీరె - కంపు) అర్థపరిణామాన్ని కూడా చెందుతాయి. కొన్ని పదాలు నష్టమైపోతాయి. ఉదాహరణకు వీను మిగిలినవాడు - అనే ప్రయోగం తీసుకుందాం. ఇది తెనాలి రామకృష్ణుడు వాడాడు. అతడు గొప్ప కీర్తిమంతుడు అని దీని అర్థం. ఈ ప్రయోగం నేటి కవిజన వ్యవహారంలో దాదాపు లుప్తమయింది. ఆంగ్లంలో ఇలాంటివాటిని వార్న్ ఔట్ ప్రేజియాలజీ, థ్రెడ్ బేర్ ఇడియమ్స్ అంటున్నారు. తెలుగులో శైథిల్య ప్రయోగాలు అనీ అనవచ్చు. ముఖ చంద్రుడు అనేది రూపకాలంకారం. ఇది సుమారు కొన్ని లక్షలసార్లు వాడి ఉంటారు. అందువల్ల ముఖ చంద్రుడు అనేది నష్టరూపకం అంటున్నారు కొందరు విమర్శకులు. కోకిల కంఠం, పాదపద్మములు వంటివి కూడా ఇలాంటివే. వీటిని వాడ వాడగా అవి 'రొటీన్' అయిపోయాయని కొందరి భావన. ఐతే పాదములను పద్మములతోకాక మరి అంతకన్నా శ్రేష్ఠమైన ఉపమానంతో ఆరోపము (వస్త్రమునకు రంగునద్దినట్లు) చేయగలిగితే అప్పుడు ఇది నష్టరూపకం అవుతుంది. అప్పటివరకూ ముఖచంద్రుడూ, పాద పద్మమూ వాడకతప్పదు.

ఇక భ్రష్ట రూపకమంటే ఏమిటి? ఒక ఉపమానాన్ని అయోగ్యంగా వాడటం ఈ అయోగ్యత రెండు మూడు రకాలుగా ఉండవచ్చు. ఒకటి నీచ రూపకం వల్ల అయోగ్యత సిద్ధిస్తుంది. ఆమె ముఖం ఇడ్లీలా తెల్లగా గుండ్రంగా కొరుక్కుతినాలని అనిపిస్తున్నది అంటే న్యూనోపమ అనవచ్చు. "నీకీర్తి పంది వలె ఉన్నది" అంటే నీచోపమ అన్నారు. "తెల్లని మచూచి కుండలు గగనమ్మున తారలు" అంటే భ్రష్టరూపకం. అధివాస్తవికతా కవులు ముఖ్యంగా ఇలాంటి ప్రయోగాలు ఎన్నో చేశారు. ఇక మరోరకం కవిత్వం చూద్దాము.

"ఊహలు చూచాయి" అనే ప్రయోగం తీసుకుందాం. చూడటం నేత్రధర్మం. ఊహలు ఎట్లా చూస్తాయి? అంటే కన్ను చేయవలసిన పని ఊహలకు ఆరోపించడం. అప్పుడు ఊహలు చూచాయి అనవచ్చు. ఇదేదో కొత్తల్లో బాగుంటుంది. వాడగా వాడగా వెగటు కొట్టడమే కాదు వికృతంగా కూడా ఉంటుంది. రైలు పట్టాలమీద పెట్టిన పైసలా ఆమె ముఖం వెడల్పు అయింది. ఇది ఒకరు వాడిన నీచోపమ. 'నీచ' అనడం కన్నా న్యూన అంటే బాగుంటుంది.

సరే! మరికొన్ని ఆధునిక ప్రయోగాలు చూద్దాం.

'గుహ నిద్ర లేచింది' / 'కాలాన్ని తంతాను'

'స్వప్నం జారిపోయింది' / 'ఆకారం ఇకిలించింది'

'ఆకలి కొండెక్కింది' / 'గుండెకు గండి పడింది'

'నవ్విన కత్తి పాలు తాగింది' / 'మస్తిష్కంలో తుపాకీలు'

'తీగెనడుస్తూ వచ్చింది' / 'గులాబీలు క్షణాల్ని రాల్చలేదు'

'సముద్రం ఆవులించింది' / 'జేబులో బుల్ బుల్ పిట్టలు వేసుకున్నాను'

(ఇవి ఆయా కవులు వాడినవి)

వచనకవుల కవితా ధర్మమంతా ఇలాంటి ప్రయోగాలమీదనే ఉంది. వీటిని దుష్టరూపకాలు, భ్రష్టరూపకాలు అని వర్గీకరించవచ్చు. "నిన్న రెండు కత్తుల్ని మింగాను - గుండెమీద సల్ఫ్యూరిక్ ఆసిడ్ వ్రాసుకున్నాను. అని వ్రాస్తే పిచ్చితనం అవుతుంది. ఈ కవిత్వం వికటిస్తుంది". అని అమృతం కురిసిన రాత్రిలో తిలక్ హెచ్చరించింది. ఈ కవితా ధోరణిలోనే. అమృతం కురిసిన రాత్రి అనే మాట తీసుకొందాం. ఇక్కడ వెన్నెలలో అమృతం ఆరోపించబడింది. చంద్రునిలో ఎటు తిరిగీ అమృతం ఉంటుంది. పైగా వెన్నెలలో అందంగా, ఆనందంగా అమృత ప్రాయంగా ఉంటుంది. కాబట్టి అమృతం కురిసినరాత్రి అనే ప్రయోగం చాలా మధురంగా ఉన్నది.

నా గుండెలు లాండ్రీలో వేస్తే ఎండ్రిన్ తాగాయి. నీ మనస్సును రిన్ సోప్ పెట్టి తోమాలి. అతడి కడుపు కథాకళి చేస్తున్నది. ఆమె జుట్టు చెంగిజ్‌ఖాన్. అంటే ఇదేదో కొత్తగా మత్తుగా చమత్కారంగా ఉండవచ్చునేమో కానీ ఇవన్నీ భ్రష్టాలంకారాలే. విచిత్రమేమంటే ఇవాళ ఆధునిక కవులంతా ఈ భ్రష్టరూపకాలమీదనే బ్రతుకుతున్నారు. అందుకు ఆలంకారిక మర్యాదలు తెలియక పోవడం ఒక కారణమైతే, ఏదో కొత్తగా చెప్పాలనే తపన రెండవ కారణం. తిలక్ విమర్శించింది ఇలాంటి వాళ్ళనే!. సంప్రదాయ అలంకారాలను నిరసించాలనే కోరికగల వామపక్ష కవులు ఎక్కువగా ఇలాంటి ప్రయోగాలు చేస్తుంటారు. సంప్రదాయ కవులు ఆదర్శ బ్రాహ్మణ్ణి, ఆదర్శ క్షత్రియుడిని, కథనాయకులుగా తీసుకుంటే, వీరు దొంగలను, హంతకులనూ, స్ట్రీట్ (స్టేట్) రౌడీలను నాయకులుగా తెచ్చారు. అలాగే అలంకారాల విషయంలో కూడా వీళ్ళు పరిణామాలు తెచ్చారు. నృత్యాలు, ప్రతి వృత్తాలు, నాయికా నాయకుల ఎంపికలో మార్పులు తెచ్చినట్లే అలంకారాల విషయాలలో కూడా 'ముఖ చంద్రుడు' నష్టరూపకం అని పేరు పెట్టి ప్రచారం చేశారు. అప్పుడు మనం ఏమంటాము? "ఋష్యాశ్రమంలో లవిత్రం పవిత్రాన్ని పొగొట్టుకున్నది". అనాలి. (పవిత్రం అంటే ధర్భకూడా అర్థం వుంది). వాలుక ఏలిక వెల్లకిలా పడ్డాడు - అనాలి. (వాలుక - ఒక నది పేరు) ఈ అంశం పై ఇంకా వ్యాసాలు రావాలి. చాలా పరిశోధన జరగాలి.

---

'' గుర్రప్పందాలు జరగడానికి కారణం అభిప్రాయాలు భేధించడమే''

- మార్క్‌ట్వేన్

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, న్యూజెర్సీ తెలుగుకళా సమితి, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# స్వప్నాల భాష

డా॥ వి. చంద్రశేఖరరావు

ఒక రహస్యమైన ప్రయాణం. పెద్దగా లగేజీ ఏమీ లేదు. గుడ్డ సంచి, లాల్చీ, పైజమా, మఫ్లర్. రెండు మూడు కవితా సంపుటాలు. రాసుకోడానికో డైరీ. చ్చాల్లా దూరం బస్సులలో ప్రయాణం. నాటురోడ్డు. దుమ్ము తెర. బస్సు కిందా మీదా మనుషులు. జనం మధ్యలోకి రహస్యంగా. అజ్ఞాత గాయకుడి కోసం వెతుకులాట. తెలంగాణా ప్రాంతంలో మనుషులు హఠాత్తుగా మాయమవటం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. మనిషి మాయమైన వెంటనే సంస్థలు, పార్టీలు రెడ్ ఎలర్ట్ అవుతాయి. వాల్‌పోస్టర్లు, పేపరు ప్రకటనలు, కోర్టుల ద్వారా చేసే ప్రయత్నాలు చకచకా జరిగిపోతాయి. శివయ్య గురించి అట్లాంటి ప్రయత్నాలేమీ జరిగినట్లు లేవు. లేఖల శీర్షికలో పాఠకుడెవరో రాసిన ఉత్తరం ద్వారానే ఈ విషయం తెలిసింది ప్రపంచానికి. శివయ్య పాటలు ఒక మిత్రుడి ఇంట్లో కాసెట్లలో విన్నాను. అతని ఫోటో అద్భుతం. అకల్మషమైన ప్రజల జీవభాష ఉందా పాటల్లో. పోరాట గీతాలకు అవసరమైన తూగు ఉద్వేగం ఉన్నాయి ఆ పాటల్లో.

మనుషుల రొద. బస్సు లొడ లొడ శబ్దం. పల్లని దుమ్ము తెర హఠాత్తుగా ఆగిపోయింది. అలికిడి లేని నిర్జన ప్రాంతంలో బస్సు ఆగింది. నలుగురు ఆడవాళ్ళ మధ్య వయసున్న ఆసామీ దిగారు. పోలీసు అవుట్ పోస్ట్, సెంట్రీలు, కవాతు శబ్దాలు ఏవేవో ఊహించుకున్నారు. అట్లాంటిదేమీ లేదు. ఒక నిశ్శబ్దం! ఎండిపోయిన పొలాలు. ఒంటరిగా, నిర్లిప్తంగా ఎక్కడా పచ్చదనమే లేని నేలలు. మనుషుల అలికిడే కాదు. పక్షుల అరుపులు. కీటకాల చప్పళ్ళు ఏమీలేని భయం గొలిపే నిశ్శబ్దం. నాతో పాటు బస్సు దిగిన వాళ్ళు నన్ను పలకరించలేదు. నా ఉనికిని గమనించనట్లే ముందుకు సాగారు. సన్నని కాలిదారి. వాళ్ళేమీ మాట్లాడుకోవటం లేదు. యంత్రాల మాదిరి నడుచుకుంటూ వెళ్తున్నారు. బహుశా ఇక్కడ మాటలు కూడా నిషేధమేమో?

హఠాత్తుగా ఒక ప్రశ్న! ఇంతకీ నేను దేన్ని వెతుకుతున్నాను. కేవలం గాయకుడి గురించేనా: బహుశా కాదు. మామూలు మనుషులే గొప్ప కవులుగా గాయకులుగా రూపాంతరం చెందే ప్రక్రియను తెలుసుకోవాలని కూడా! హైదరాబాద్‌లో నలుగురు మిత్రుల సాయంతో శివయ్యగురించి హెబియస్ కార్పస్ పిటిషన్ కూడా వేశాము. శివయ్య తిరిగి కనిపిస్తాడా?

ఊరు దగ్గరైంది. ఊరంటే చైతన్యం. పచ్చదనం. కానీ ఈ ఊరు సంతాపంలా వుంది. దుఃఖంలా ఉంది. శవాన్ని ముందు పెట్టుకొన్న ఇల్లులా ఉంది.

"శివయ్యగారి కోసం వచ్చాము!" అరుగుపైన మౌనంలా కూర్చున్న వృద్ధుణ్ణి అడిగాము. "ఎవరు పోలీసులా?" చాలా నిర్లిప్తంగా అడిగాడు. "కాదు. పేపర్లో పని చేస్తాము!" నావైపు ఎగాదిగా చూసి తూర్పువైపుకి వేలు చూపి" విశ్వనాథం సార్ ఇంటికి వెళ్ళండి!" అంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

తూర్పు వైపు వీధిలో చాలా దూరం నడిచాము. నిర్మానుష్యంగా ఉన్న ఇళ్ళు. తలుపులు తాళాలు వేసి ఉన్నాయి. కుక్కలు తోకాడించుకుంటూ ఇళ్ళ చుట్టూ తిరుగుతున్నాయి. అక్కడక్కడ ఇళ్ళ ముందు ముసలివాళ్ళు, ఎవరికోసమో ఎదురు చూస్తున్న వాళ్ళలా. ఎండిపోయి అస్థిపంజరాల్లా ఉన్న పశువులు. పూర్వమొకప్పుడు సిద్ధార్థుడిని బౌద్ధంలోకి నడిపిన దృశ్యాలు ఇట్లాగే ఉండేవేమో?

ఒక నడివయసు మనిషి పంచె, లాల్చీ చేతులో పుస్తకాలు: కాస్త చదువుకున్నవాడిలా కనిపించాడు. ఎవరు కావాలి అన్నట్లుగా చూశాడు.

"విశ్వనాథం ఆనేసారు గురించి, శివయ్య గురించి మాట్లాడుదామని ..."

శివయ్య గురించి ఏమిటి కావాలి?" అన్నాడు ముఖాని చిట్లిస్తూ.

సమాధానం చెప్పకుండా అతని వెంటే నడిచాను. "ఏ పత్రికలో పని చేస్తుంటావు?" జవాబు చెప్పాను. ఐడెంటిటీ కార్డు చూపించాను. హఠాత్తుగా ఏదో ట్రాన్స్‌లోకి వెళ్ళినవాడిలా ఆయన మాట్లాడటం మొదలుపెట్టాడు.

"ఊరి చావడిలో ఒక రోజు ముసలివాడి పాట కచేరీ. వద్దనుకున్నా అయస్కాంతంలా ఆ ప్రదేశానికి లాక్కువెళ్ళింది పాట. డప్పుపై వాయిస్తూ, లయగా చిందు వేస్తూ అతను పాడిన పాటలు వినడం గొప్ప అనుభవం.

చుట్టూ జనం. సినిమా, టివి సంస్కృతి అంతగా లేని పల్లె ఇది. పాట చుట్టూ మెల్లమెల్లగా మూగిన బెల్లపు చీమల్లా జనం.

కొంచెం మొరటుగా మురికి ఉన్నాడా మనిషి. పెరిగిన గడ్డం. దువ్వని తల. చిరుగుల పంచె. ఛాతీపై పోరాడే నల్లని గొంగళి. అతని రూపానికి పాటలోని మాధుర్యానికి పొంతన కుదరదు. కళ్ళు మూసుకొని వింటేనో అనుకున్నాను. ఊహు! ఊగిపోతున్న అతని శరీరం. లయగా కదులుతున్న అవయవాలు, తుళ్ళిపడుతున్న నదిని చూస్తున్నట్లుగా ఉంటుంది. పాట, అతని బండబారిన పెదాల నుంచి మాత్రమేకాక మొత్తం దేహం

నుంచి ఊరుతున్న జలలా ఉంది.

మామూలు పదాలే, మామూలు జీవితమే. పల్లెలు, సేద్యాలు, కల్లాలు, మార్పులు, కుప్పలు, దుక్కిటెద్దులు – పండగలు పబ్బాలు, గ్రామ జీవితం గురించే పాడుతున్నాడు. హఠాత్తుగా దృశ్యం మారుతుంది. పాటలన్నీ కుత్తుకలు దుఃఖగాథల్ని మెల్లమెల్లగా బయటకు తీస్తాడు. నిప్పుల పొయ్యిలోంచి పడుతున్నట్లుగా ఉంటుంది. కొంపదీసి ఇతను నక్సలైటు కాదు కదా! అనుకున్నాను.

ఆవేళ చాలా పొద్దుపోయేదాకా అతని పాట కచేరీ సాగింది. ఉన్న భుజానికి తగిలించుకొని అతను మెల్లగా ముందుకు నడిచాడు. అతనేం అడగడే? డబ్బో, బియ్యమో, బట్టలో – కనీసం రాత్రికి తిండో? అతన్ని ఆపి పలకరించాను. వివరాలు అడిగాను. "ఓ ఊరంటూ లేనివాణ్ణి! మీరు దయతలిస్తే రెన్నాళ్ళు ఇదే నా ఊరు అవుద్ది!" అన్నాడు. ఈ పాటలన్నీ ఎక్కడ నేర్చావని అడిగితే "గాలి లోంచి ఎగిరివచ్చే పాటవలా, ఆ పల్లెలో, ఈ పల్లెలో విని పంట బట్టించుకున్నవే! ఈ పాటలు రక్తమాంసాల్లో భాగాలయినాయి." అన్నాడు తన్మయంగా.

రాత్రికి అతన్ని మా యింటికి తీసుకెళ్ళాను. అన్నం పెట్టి, పడక ఏర్పాటు చేసి – నిద్రపోతూ అతను యధాలాపంగా ఒక పాట అందుకున్నాడు. నిద్ర గురించి, కలల గురించిన పాట. నిద్ర పావుకోడానికి రాత్రులు అడవుల్లో నడిచి వెళ్ళే బాటసారులు పాడుకునే పాట. కమ్మని పాటల పరిమళం ముఖాన్ని తాకుతుండగా గొప్ప సుఖవంతమైన నిద్ర పోయానా రాత్రి.

అతని పాటల్ని సొంతం చేసుకోవాలనే పేరాశ కలిగింది. మరునటి రోజు, ఆ మరునటి రోజు అతనికి మా యింట్లోనే వసతి యిచ్చాను. స్కూలుకు తీసుకెళ్ళాను. స్కూలు పిల్లల కోసం అతను పాడాడు. ఆయస్కాంతం ముక్కల్లా ఇట్టే పిల్లల్ని ఆకట్టుకున్నాయి. పాఠశాల ఒక బృందగానం అయింది.

స్కూల్లోనే ఒక మూలనున్న గది యిచ్చి, అతనికి ఇష్టమైనన్ని రోజులు ఇక్కడ ఉండమని అడిగాను.

అతను మా పల్లెకు అధికారికమైన సంగీత విద్వాంసుడు అయ్యాడు. మధ్యాహ్నం పొలాల మధ్యకు వెళ్ళి, కూలీలగుండె చప్పుడయ్యే వాడు. సాయంకాలం గ్రామ చావడిలో పోరాట గాథలయ్యే వాడు. ఇళ్ళలో పండగలకు అతని పాటలే ప్రత్యేక విందు. గ్రామం అతన్ని తనలో కలిపేసుకుంది.

"నా చిన్నతనంలో నాకు చదువు చెప్పించాలని మా అయ్య తెగ ఉబలాటపడేవాడు. ఫాదిర్ల బడిలో నేనాడు ఉండటం కూడా అక్కడే. 'ఎస్!', 'నో' 'మై నేమ్!' లాంటి రెండు మూడు ముక్కలు తప్ప పాదిర్ల భాష నాకు ఎక్కనే లేదు. వాళ్ళ ఇళ్ళు ఊడ్చి, బట్ట ఉతికి, జీతం లేని కూలీనయ్యానే గానీ నాకు చదువు అబ్బలేదు. అయిదో తరగతి మూడుసార్లు తప్పేవాక మా అయ్య విసుగెత్తి నన్ను వెనక్కు తెచ్చాడు. "మొరటు జాతి! మీకు నాగరికమైన భాషలు రావని ఫాదిరి అయ్యవారు తిట్టి పంపేవాడు. నా వరకు వాళ్ళ భాషే మొరటుగా అనిపించేది. పచ్చి మాంసాన్ని తింటున్నట్లుగా ఉండేది. ఈ పాటలు, పదాలు, నిజమైన జీవ భాష ఇదేనేమో అనిపిస్తుంది!" అతని గతాన్ని చెప్పేవాడు.

"పల్లెలు చచ్చిపోయాయి. ఇక్కడ పనులు పుట్టవు" అంటూ భార్యాపిల్లలు సిటీకి వలస పొయ్యారు. పల్లెలు చచ్చిపోవటమేమిటి? పల్లెలు ఇవ్వడేగా మొదలు పెట్టింది అనుకొని ఇట్లా ఊళ్ళ వెంట పడ్డాను." అనేవాడు.

"నన్ను నక్సలైటు నంటూ పది రోజులు జైల్లో వేసి కుళ్ళబొడిచారు పోలీసోళ్ళు. వాకబు చేసుకొని 'పోరా పిచ్చి నా కొడకా!' అంటూ బయటకు తోలేరు." ఇంకా ఒక్కొక్క పాటలు ఎట్లా పట్టుకుంది. ఆ సందర్భంగా వివరంగా చెప్పేవాడు. ఆరు నెలల పాటు మా ఊళ్ళోనే ఉన్నాడు. ఊరుదాటి అతని పాట పక్కనున్న పల్లెలకు పాకింది. ఊళ్ళన్నీ పాటల కర్మాగారాలు అయ్యాయి. రాత్రిపూట చేల మధ్య కుర్రవాళ్ళు ఎలుగెత్తిన పాటలయ్యేవాళ్ళు. మామూలు పాటగాడే అనుకున్న వాడు క్రమంగా ఉద్యమయ్యాడు. అతను రహస్యంగా కరపత్రాలు పంచుతున్నాడని పార్టీ మీటింగులకు వెళ్ళేవాడని అనుకునేవాళ్ళు. అయితే అదంతా పుకారే అని నా నమ్మకం.

నెల క్రితం ఒకసారి నాకు డియిఓ ఆఫీసు నుండి పిలుపు వచ్చింది. డియిఓ గదిలో మరో మనిషి క్రూరంగా ఉన్నాడు. నియంతలా కోపంగా, అసహనంగా మాట్లాడేడు. "ఇంటరాగేషన్ అంటూ నన్ను వెంట తీసుకెళ్ళాడు. రెండు రోజుల నరకం."

విశ్వనాథం క్షణం చేను ఆగిపొయ్యాడు. అతని ముఖంలో దుఃఖమో, కోపమో తెలియని వింత భావం. ఆపైన మరింక మాట్లాడలేదు. అతని ఇల్లు కూడా వచ్చింది. ఇంటికి చేరగానే లోపలికి తీసుకెళ్ళి – కుర్చీ చూపించాడు. ఏడేళ్ళ పాప. మంచి నీళ్ళు తీసుకువచ్చింది. 'ఇది నా కూతురు!' అంటూ పరిచయం చేశాడు. ఆ పిల్ల నావైపు ఆసక్తిగా చూసి లోపలికి వెళ్ళింది. ఇల్లంతా బోసిగా, ఖాళీగా ఉంది." నా భార్యకు అనారోగ్యంగా ఉంది. ఇంటి పనులన్నీ చిన్నపిల్ల ఆదే చూస్తుంది." ఏదో పంజాయిషీ ఇస్తున్నవాడిలా చెప్పాడు.

కాఫీ చేసుకువచ్చిందా పాప. "ఈయన కోసం ఏదైనా వంట చెయ్యి! పట్నం నుంచి వచ్చాడు. జర్నలిస్టట!" అంటూ ఆ పాపకు వంట పని పురమాయించి "మీరు రెస్ట్ తీసుకోండి. నేనట్లా ఊళ్ళోకి వెళ్ళొస్తాను!" అంటూ బయటకు నడిచాడు విశ్వనాథం.

ఇల్లు ఖాళీగా, బోసిగా శపించబడ్డ గృహంలా వుంది. వంట గది. మధ్యలో గదికాక మరోగది. ఆ గదిలో విశ్వనాథం భార్య కాబోలు నీరసంగా పడుకొని వుంది. ఆమె పడుకున్న గదిలోంచి పెద్ద లైబ్రరీ కనిపిస్తుంది. మధ్య గదిలో గోడల నిండా ఫోటోలు. పసి పాపలవి. పెళ్ళి ఫోటోలు. ఇద్దరు ముగ్గురు కవుల ఫోటోలు కూడా శ్రీశ్రీ, గురజాడ ఉన్నాయి. చిన్నప్పటి విశ్వనాథం ఫోటో కూడా వుంది. లేతముఖం, ఆవేశం, ఉత్సాహం పొంగుతున్నట్లుగా ఉంది.

వంటి గది వైపు వెళ్ళాను. పాత కాలపు కట్టెల పొయ్యి. పొయ్యి ముందో పీట. దాని ముందు కూర్చుని కట్టెలు ఎగదోస్తుందా పాప. నా అలికిడి విని "మంచినీళ్ళు కావాలా సార్" అని అడిగింది. వద్దులే అంటూ పక్కనున్న మరో పీట లాక్కుని కూర్చున్నాను. శివ శివయ్య గురించి చెప్పకుపోతుంది. ఆయన పాటల గురించి ఆయనతో గడిపిన రోజుల గురించి "నెల రోజుల క్రితం నాయన శివయ్య మామ టౌన్‌కని బయలుదేరారు..." లోపల నుండి ఖళ్ ఖళ్ మంటూ పెద్ద దగ్గు వినబడి లేచి అటువెళ్ళిందా పాప. లేచి నేనూ ఆ గదివైపు వెళ్ళాను.

మంచంపై ఒకవైపుకు వత్తిగిలి పడుకుంది ఆవిడ. ముఖం పడలిపోయి తీవ్రమైన అనారోగ్యం ముఖంలో తెలుస్తుంది. నా రాకను సూచిస్తున్నట్లుగా పొడి దగ్గు దగ్గాను. ఆవిడ మేలుకునే ఉన్నట్లు ఉంది. కళ్ళు తెరిచి 'ఏం కావాలి? ' అన్నట్లుగా చూసింది. "శివయ్య గురించి. ఆయన గురించి సిటీలో అందరం ఆందోళన పడుతున్నాం. మీరేమయినా వివరాలు చెప్పగలరా?" అన్నాను సూటిగా.

నా వైపు క్షణం పాటు దిగులుగా చూసింది. ఆ ముఖంలో దుఃఖం. "నేనేం చెప్పేది? నేనే చెప్పేది?" అంటూ గొణిగింది. హఠాత్తుగా దుఃఖం పొగిలిన చిరదానివిడకు. మంచం పైనుండి లేచి "రండి!" అంటూ నా చెయ్యి పట్టుకొని గది మధ్యలోకి లాక్కువెళ్ళింది. టేబుల్ సొరుగులోంచి ఒక మూటను బయటకు తీసింది. చేతిగుడ్డ మూటగా కట్టి ఉంది. "చూడండి!" నా ముందుకు తోసింది.

మూట తీసి నివ్వెరపోయాను. ఎండిపోయి, కుళ్ళిపోయి, వాసనకొడుతూ పాలిపోయి నసువు పచ్చని ఛాయలో ఉన్న చేతివేళ్ళు. చేతి నిండా నిర్దాక్షిణ్యంగా నరికివేయబడ్డ చేతి వేళ్ళు. "శివయ్యని! శివయ్యని!" అంటూ నేలపై కూలబడి పెద్దపెట్టున ఏడవసాగింది.

సంచిని భుజానికి తగిలించుకొని రోడ్డుపైకి వచ్చాను. నిర్మానుష్యం మళ్ళీ చుట్టుముట్టింది. సంచలనం లేని వీధులు. చప్పుడు చెయ్యనిగాలి. నిర్లిప్తంగా చూస్తున్న ఆకాశం. ఊరిని దాటి వచ్చాను. ఊరిబాటపై నిలబడి ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లుగా ఒక ఆకారం. బహుశా అతను విశ్వనాథం ఏమో?

---

బాక్సింగ్ ఛాంపియన్ జాన్ చావు బతుకుల్లో ఉండగా అతని మిత్రులు అడిగారు - సమాధి మీద ఏం రాయించాలని.

"మీ కిష్టం వచ్చినంత వరకు అంకెలు లెక్కపెట్టండి, ఈ సారి మాత్రం నేను లేవ బోవటంలేదు." ఆ మాట చెప్పి కళ్ళు మూసుకున్నాడు - జాన్

— ఆరెస్ గణేశ్వర్రావు
న్యూఢిల్లీ - 18

# All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

-ఇనపకుర్తి చిన సత్యనారాయణ, వేపాడ, ఇండియా

మాదోపల్లెటూరు. నేను పట్నంలో చిన్న ఉద్యోగం చేసుకుంటున్నాను. మాకు పెద్దగా ఆస్తిలేనందున బ్రతుకుతెరువుకోసం పదేళ్ళకిందటే పట్నం వచ్చేశాను. అప్పటికి నాకు పాతికేళ్ళు నిండాయి. మావాళ్ళు దగ్గర సంబంధం అయితే కష్టమైనా సుఖమైనా మనతోనే పంచుకుంటుంది, పైగా ముసలమ్మకూడా ఆపిల్లను నీకిచ్చిచేయమని చెప్పి మరీ చనిపోయింది. ఆమె కోరిక తీర్చినవాడవు అవుతావు అని మా మేనమామ కూతురును ముడి పెట్టేశారు. ప్రస్తుతం ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాను. ఆజీతం ఎటూచాలక కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాను.

ఇక్కడ అమ్మా,నాన్న, తమ్ముడు ఉన్నారు. ఉన్న కాస్తపొలం తమ్ముడు చూస్తున్నాడు. అమ్మా, నాన్న వార్ధక్యం వలన ఏమీ చేయలేకపోతున్నారు. ఇంటిభారం అంతా తమ్ముడి భుజాలపైపడింది. పోనీ నేను సహాయం చేద్దాం అంటే ఇద్దరు పిల్లలతో నాబ్రతుకే చాలా కష్టంగా నడుస్తోంది. ఎలాగయితేనేం క్రొత్తమావాస్యకు రమ్మని ఉత్తరం వ్రాశారు. పిల్లలు కూడా తాతయ్య, నాన్నమ్మ దగ్గరకు వెళ్దాం, అక్కడ కళ్ళందగ్గర ఆవులు, బుజ్జిపెయ్యలు ఉంటాయి అని ఎప్పటినించో మారాం చేస్తున్నారు. అన్నీ కలిసివచ్చాయికదా అని కుటుంబసమేతంగా మా స్వగ్రామం బయలుదేరాం.

చాలా గ్రామాలకు బస్సు సదుపాయం వచ్చినా మాగ్రామానికి మాత్రం ఇంకా అటువంటిదిలేదు. జంక్షను నుండి కిలోమీటరు నడవవలసిందే. నా బేగ్‌ను భుజానికి తగిలించి పిల్లలను పట్టుకొని నడుస్తున్నాం. దారికిరువైపులా తాటిచెట్లున్నాయి. అక్కడ నలుగురు కూర్చొని తాటిముంజులు తి.ంటున్నారు. అవే పట్నంలో అయితే, సుమారు రెండువందల రూపాయలుంటాయి. కాని ఇక్కడ వారికి కావలసినన్ని ఉన్నాయి. ఆదగ్గర్లో పిల్లలు వాటితో క్రికెట్ ఆడుతున్నారు. అప్పుడు నాకు చిన్నప్పటి పాఠం గుర్తొచ్చింది. ఈ తాటిచెట్లు వంటచెరకుగాను, చెక్కలు, కమ్మలు ఇంటిపైకప్పులకు మట్టలు, ఈనెలు గృహోపకరణములకు, రేకులు పిల్లలు బొమ్మలు చేసుకొనుటకుగాను, తినడానికి తాటిగుజ్జు, కాయలు, పండ్లు, తేగలు- ఇలా పనికి వచ్చినందువలననే "ఆంధ్ర కల్పవృక్షం" అన్నారు అనుకుంటూ ఇల్లు చేరుకున్నాము.

ఊరిచివర పెద్ద మర్రిచెట్టు, చెట్టుక్రింద రచ్చబండ. దానిపై కూర్చున్నాం. సుమారు పదకొండు గంటలు కావస్తోంది. ఎండ ఎక్కువగా ఉన్నా, అలా అనిపించడంలేదు. సముద్రం దగ్గరగా ఉన్నందువల్ల చల్లనిగాలి వీస్తోంది. అక్కడున్న వారితో క్షేమసమాచారములయ్యాయి. ఇంతలో నా చిరకాలమిత్రుడు సురేష్ కూడా వచ్చాడు. కాలక్షేపం కబుర్లకు దిగాం. వాడు కాస్త కొత్తతరంమనిషి, పట్నంలో మంచి వ్యాపారం చేస్తున్నాడు. బాగానే సంపాదించాడు. ఇల్లుచూస్తే ఇంద్రభవనంలా కట్టించాడు. ఇంటినిండా మంచి నగిషీలతో చేసిన సామాగ్రి, విదేశీ వస్తువుల మయం. ప్లాస్టిక్ పూలతో నిండిన ఫ్లవర్‌వేజులు, దండలు అవన్నీ వాడి స్థితిగతులను తెలియజేస్తున్నాయి.

"ఏం పండుగలోరా, ప్రతి పండుగకు వీళ్ళు పిలవడం, మనం రావడం చిరాగ్గా ఉంది. ప్రతి నెలలోను మన తెలుగువారికి కావలసినన్ని పండుగలు. రావడానికి తీరికలేదు, రాకపోతే వీళ్ళు బాధ పడతారు. ఈ పండుగలపేరుతో డబ్బు వృథా చేస్తున్నారు మనవారు" అన్నాడు. అంతవరకు మాదగ్గర్లోనే ఉన్న సీతారామయ్యగారు మామాటలు గమనిస్తూ ఉన్నారు. ఆయనను గూర్చి కొద్దిగా చెప్పాలి. ఆయన బాగా చదువుకున్నవాడు, తెలివైనవాడు, మంచిమనిషి, క్రితంసారి పంచాయితీ ఎలక్షన్లవరకు మాకు ఏకగ్రీవ సర్పంచ్. ఎలక్షన్లకు రాష్ట్రం అంతా హడావిడిగా ఉన్నా మాఊళ్ళో మాకు ఏ అలికిడీ ఉండేది కాదు. క్రితంసారి ఆయన "నాయనా నేను ఇంక ఉండలేను, వార్ధక్యం మీద పడింది. ఇకనుండి ఎవరైనా ఉండండ్రా" అంటూ రాజకీయ జీవితానికి స్వస్తి చెప్పేశారు. గ్రామప్రజలంతా సీతారామయ్యగారి కనుసన్నలలో మెలిగేవారు. రాజకీయాలలో అయితే పార్టీలకతీతుడు. అన్ని పార్టీలవారితో మంచిగానే ఉంటూఉంటూవుంటాడు. అందరికీ ఆయనంటే ప్రత్యేక అభిమానం. ఇంక గ్రామంలో ఎవరిమధ్య విభేదాలు వచ్చినా ఈ రచ్చబండవద్దే తగువులు తీర్చేవారు. అంతవరకు ఎంతగా పోట్లాడుకున్నా, సీతారామయ్యగారి తీర్పుతో సర్దుకుని వెళ్ళిపోయేవారు. ఆయన్ని చూసి పోలీసుశాఖ వారైతే, ప్రతిగ్రామానికి మీవంటివారు ఒక్కరుంటే, మా డిపార్టుమెంటు అవసరం ఉండదండీ అనేవారట. కొంతమందికి పదవివల్ల గౌరవంలభిస్తే, ఆపదవికే గౌరవం లభించేలా చేశారు సీతారామయ్యగారు.

మమ్మల్నే గమనిస్తున్న ఆయన కలుగజేసుకుని "ఏం నాయనా అలా అంటున్నావు. మన పండుగలను అలా తీసిపారెయ్యకు. ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. ఉగాదినే తీసుకో. రైతులు పంటలన్నీ ఇంటికి చేర్చుకొని ఖాళీగా ఉండే సమయం. తీపి, పులుపు, వగరు, చేదు ఇలా షడ్రుచులతో కలిసి జీవితాన్ని పోల్చి అలా ఉండాలని పెద్దల అభిప్రాయం. అలాగే శ్రీ రామనవమి. శ్రీ రాముడు పితృవాక్యాపరిపాలకుడు. ఏకపత్నీవతుడు, సర్వగుణాభిరాముడు అని ఆయన ఔచిత్యాన్ని ఆదర్శంగా తీసుకొని బ్రతకమని మనకు రామాయణగ్రంథాన్ని అందించారు. ఆరోజు ప్రసాదంగా బెల్లం, మిరియాలు, ఏలకులతో చేసిన పానకం ఇస్తారు. ఇందులో ఆరోగ్యచిట్కాలు చాలా ఉన్నాయి. దాహం తీర్చటానికి, జీర్ణశక్తి పెరుగుదలకు, మలబద్ధకం పోగొట్టుటకు ఇవి పనికివస్తాయి. పండుగల సమయంలో హరికథలు చెప్పేవారు. సంక్రాంతి పండుగ సమయంలో హరిదాసులు, గంగిరెద్దులవారు, తోలుబొమ్మలాటలవారు- ఇలా జానపదకళాకారులంతా గ్రామాలకు వచ్చేవారు. ఈనాడు సినిమాలు, టి.వి.లు వచ్చి ఆకళలన్నీ కనుమరుగయిపోతున్నాయి. కళాకారులను ఆదరించేవారు తగ్గిపోతున్నారు. మన సంస్కృతిని మనమే చిన్నబుచ్చుకుంటే ఎలా? డబ్బు ఎప్పుడైనా, ఎలాగైనా సంపాదించవచ్చు. కాని సంస్కృతీసాంప్రదాయాలను మాత్రం వదులుకోకూడదు. ఈ సాంప్రదాయాలను మీరు పాటించితేకదా, మీ తరువాతి తరాలవారికి మిగల్చగలరు. లేకపోతే భవిష్యత్తరాలవారు మన సంస్కృతీసాంప్రదాయాలు ఎలాంటివో తెలియని స్థితికి వస్తారు. అందుకే వాటిని పోషించే బాధ్యత మనందరిపైనా ఉంది. దయచేసి వాటిని విడువకండినాయనా!" అంటూ ముగించారు.

నేనే చెబుదాం అనుకున్న విషయాలు ఆయనద్వారా వినేటప్పటికి నాకు చాలా ఆనందం కలిగింది. సురేష్ కూడ ఇందులో ఇంత నిగూఢమైన విషయాలున్నాయని తెలియక మాట్లాడినందుకు సిగ్గుపడి "మన సంస్కృతీసంప్రదాయాలను రక్షించడానికి ప్రయత్నిస్తాం తాతగారూ" అన్నాడు. త్వరలోనే అందరికీ ఉగాది వచ్చేసింది అందరి జీవితాలలో సుఖసంతోషాలు నింపుతూ..............

# అకాల వసంతం

రాధికా నోరి, **Tallahassee, FL**

ప్రతీ ఏడాది లాగానే ఈసారి కూడా థేంక్స్‌గివింగ్ హాలిడేస్ తన దగ్గర గడపటానికి రమ్మని పిలుస్తూ శంకరం కూతురుకీ కొడుక్కీ ఇద్దరకీ ఫోన్లు చేశాడు. మిమ్మల్ని ఆశ్చర్య చకితులను చేసే ఒక సర్‌ప్రైజ్ కూడా వుందని వాళ్ళని వూరించాడు. వాళ్ళాయన కాల్‌లో వున్నాడని మానస ఒక్కతే వచ్చింది. ఉదయ్ మాత్రం భార్యని వెంటబెట్టుకుని వచ్చాడు. సర్‌ప్రైజ్ గురించి ఫోనులో అంతగా వూరించిన శంకరం తీరా కూతురు, కొడుకు, కోడలు ఇంటికి వచ్చేసరికి ఆ సంగతే ఎత్తక పోవటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. అంతే కాకుండా ఎప్పుడూ శాంతంగా, నిదానంగా వుండే శంకరం ప్రతి చిన్న పనినీ ఏదో తెలియని తడబాటుతో చేయటం, అందరిలో వున్నా కూడా అన్యమనస్కంగా వుండటం - ఇదంతా సూక్ష్మగ్రాహి అయిన మానస గ్రహించింది. అయినా బయటికి మాత్రం ఏమీ అనలేదు. థేంక్స్‌గివింగ్ రోజున డిన్నరు టైములో ఇక ఇప్పుడైనా ఆ సర్‌ప్రైజ్ ఏమిటో చెప్తావా అన్నట్లుగా అందరూ ఆతురతతో చూస్తున్నారు శంకరంవైపు. సరిగ్గా భోజనం మొదలుపెట్టే సమయంలో డోర్ బెల్ మోగింది. దానికోసమే ఎదురు చూస్తున్నట్లు వున్న శంకరం గభాలున లేచి వెళ్ళాడు తలుపు తెరవటానికి. టేబిలుమీద భోజన పదార్థాలన్నీ సద్దుతున్న మానస, సునీత, 'ఇంకా ఎంతసేపు? ఆకలి దంచేస్తోంది' అంటూన్న ఉదయ్ వులిక్కిపడేలా శంకరం ఒక అమెరికన్ యువతితో ఆ రూములోకి అడుగు పెట్టాడు.

'లిండా! దీజ్ ఆర్ మై చిల్డ్రన్, ఉదయ్ అండ్ మనూ, షి ఈజ్ మై డాటరిన్లా సునీత. సునీతా, ఉదయ్, మనూ! దిస్ ఈజ్ మై ఫ్రెండ్ లిండా' అంటూ ఒకరికొకరిని పరిచయం చేశాడు శంకరం. అందరితో కరచాలనం చేసి మానస పక్కన కూర్చింది లిండా. మానస, సునీతలతో మెల్లగా కబుర్లు చెప్పటం మొదలెట్టింది. మధ్యమధ్యలో ఉదయ్‌ని కూడా పలకరిస్తోంది. మానస, సునీత ఆమెతో సంభాషిస్తూనే ఆమెను బాగా గమనిస్తున్నారు. లిండా వయసు 43-46 మధ్య ఉండొచ్చు. కానీ చూడటానికి ఇంకా చిన్న వయస్సులో వున్నట్లు కనిపిస్తోంది. సన్నగా పొడుగ్గా, నాజూగ్గా వుంది. భుజాలవరకూ నీట్‌గా కట్ చేసిన జుట్టు వత్తుగా, ఏదో మెరుపుతో పట్టులా, మెత్తగా మెరుస్తోంది. గొంతు సన్నగా తీయగా వుంది. మాటలు మృదువుగా, ప్రేమగా వున్నాయి. ఎంతసేపు విన్నా ఆమె మాటలు విసుగు పుట్టించటం లేదు. ఇంకా ఇంకా వినాలనిపిస్తోంది. కాసేపయిన తరువాత లిండా ఇంక వెడతానని లేచింది. మరచిపోయిన ఆకలి అందరికీ అప్పుడు గుర్తొచ్చింది. భోజనం చేసి వెళ్ళమని లిండాని అందరూ బలవంతం చేసారు. థేంక్స్‌గివింగ్ హాలిడే కని వచ్చిన తనవారందరూ ఇంటి దగ్గర తనకోసం వెయిట్ చేస్తూ వుంటారని, ఇంకో రోజు తప్పకుండా భోజనానికి వస్తానని, ఆరోజుకి మాత్రం తనని క్షమించమని లిండా చాలా మర్యాదగా అందరికీ సమాధానం చెప్పింది. చివరికి అందరి దగ్గరా సెలవు తీసికొని, వెళ్ళేముందు అందరినీ తన ఇంటికి రమ్మనమని ఆహ్వానించింది. "శంకర్, ప్లీజ్ డు నాట్ ఫరగెట్ టు బ్రింగ్ దెమ్ టు మై హౌస్ టుమారో" అంటూ శంకరానికి మరీ మరీ చెప్పి వెళ్ళిపోయింది. లిండా.

ఆమె వెళ్ళిపోయిన వెంటనే సందడంతా పోయినట్లు ఒక్కసారి వాతావరణం అంతా నిశ్శబ్దంగా మారిపోయింది. అందరూ డైనింగ్ టేబుల్ దగ్గరకి యాంత్రికంగా నడిచారు. "నాన్న ఇస్తానని చెప్పిన సర్‌ప్రైజ్ ఏమయి ఉంటుంది? సడెన్‌గా లిండాని పరిచయం చేయటంలో ఏమిటి ఆ ప్రత్యేకత?ఆమేనా నాన్న ఇవ్వబోయే సర్‌ప్రైజ్? ఛ. ఛ. అలా ఏమీకాదు. ఏదో స్నేహితురాలని పరిచయం చేసారు కానీ అంతకు మించి ప్రాధాన్యత ఆ అమెరికన్ యువతికి ఏం వుంటుంది? - ఇలా సాగుతున్నాయి ఉదయ్, మానస ఆలోచనలు.

శంకరం మనసులో ఏముందో తెలియదు కానీ బయటికి మాత్రం మామూలుగానే వుండటానికి ప్రయత్నిస్తున్నాడు. అందరి భోజనాలు పూర్తయ్యాయి. మానస, సునీత వంటింట్లో పనంతా ముగించుకుని ఫామిలీ రూమ్‌లోకి వచ్చేసరికి ఉదయ్ టీవిలో బాల్ గేమ్ చూస్తున్నాడు. శంకరం న్యూస్ పేపర్ చదువుతున్నాడు. మానస, సునీత కూడా గేమ్ చూడటం మొదలెట్టారు. ఆట అంత కుతూహలంగా సాగటంలేదు. ఒక జట్టు మరీ చెత్తలా ఆడుతోంది. ఆటలో సస్పెన్స్‌లేకుండా ఇంకో జట్టు ఖచ్చితంగా గెలుస్తుందని అందరికీ ముందుగానే తెలిసిపోతోంది. "ఉదయ్! ఇంక టివి కట్టేసేయ్. కాస్సేపు మాట్లాడుకుందాం" అన్నాడు శంకరం.

ఇంతసేపు సస్పెన్స్‌గా వున్నఆ సర్‌ప్రైజ్ సంగతి మళ్ళీ అందరికీ గుర్తొచ్చింది. ఉదయ్ లేచి టివికట్టేసాడు. అందరూ ఆతురతతో శంకరం వైపు చూస్తున్నారు. "మీరందరూ లిండాని చూసారు కదా! అందరకీ పరిచయం చేద్దామని నేనే ఆమెని ఇవ్వాళ ఇక్కడికి రమ్మన్నాను. ఎందుకంటే లిండా కేవలం నాకు స్నేహితురాలు మాత్రమే కాదు. అంతకంటే ఎక్కువే!" ఉపోద్ఘాతం ఏమీలేకుండా తను చెప్పదల్చుకున్నది సూటిగా మొదలు పెట్టాడు శంకరం. అందరూ తెల్లబోయి శంకరం వైపు చూశారు. మానస మనసులో ఏదో అనుమానం మెదిలినా దానిని ఒప్పుకోవటం ఇష్టంలేక మనసుతో కుస్తీ పడుతోంది. ఉదయ్ ఏమనాలో తెలియక తండ్రి వైపే కళ్ళార్పకుండా చూస్తున్నాడు. సునీత పరిస్థితి కూడా అలాగే వుంది. అందరూ ఒళ్ళంతా చెవులు చేసుకుని శంకరం చెప్పబోయేది వినటానికి సిద్ధం అయ్యారు.

'లిండా నాకు ఆరేళ్ళుగా తెలుసు. మా ఆఫీసులోనే వర్కు చేస్తుంది. మీ అమ్మ ఫ్యూనరల్‌కి కూడా వచ్చింది. మీకు గుర్తుందో లేదో అన్నాడు శంకరం.'

'అప్పుడు చాలా మంది వచ్చారు. అంత మందిలో లిండా ప్రత్యేకంగా గుర్తు ఉండాల్సినంత అవసరం ఏముంది? ఇంతకీ ఇప్పుడు నాన్న చెప్పబోయే విషయం ఏమిటి?' అసహనంగా అనుకున్నారు మానస, ఉదయ్.

"మీ అమ్మ పోయిన ఈ రెండున్నరేళ్ళ నుండీ నేను చాల ఒంటరితనం అనుభవిస్తున్నాను. పెళ్ళిళ్ళు చేసుకుని మీరిద్దరూ కూడా దూరంగా వున్నారు. కష్టమైనా, సుఖమైనా పంచుకోవటానికి నాకంటూ ఒక తోడు కావాలనిపిస్తోంది. అసలు పెళ్ళి కాన్సెప్ట్‌లో వున్న ముఖ్య విషయం అదే! పెళ్ళయిన కొత్తలో ఉన్న శృంగారం కలకాలం ఉండదు. ఎప్పటికీ నిలిచేది అనురాగం, ఒకరికొకరు తోడు నీడా అన్న తీయని బంధమూనూ. భవాని, నేను ఇన్సెపరబుల్స్ లాగా వుండేవాళ్ళం. దెబ్బలాటలు, పొరపొచ్చాలు అన్నవి మా వైవాహిక జీవితంలో మాకెన్నడూ రాలేదు. ఒకరు లేకుండా ఇంకొకరు బతకలేరు అనుకునేవాళ్ళు

అందరూ మమ్మల్ని చూసి. కానీ అనుకోకుండా కార్ యాక్సిడెంట్లో భవాని నన్నే కాదు, మనల్ని అందరినీ వదిలేసి వెళ్ళిపోయింది. మొదట్లో నాకు జీవితం మీదే విరక్తిగా అనిపించేది. ఆ రోజుల్లోనే లిండాతో నాకు పరిచయం బాగా పెరిగింది. జీవితం ఎవరికోసమో కాదు. ఎవరి జీవితం వారి కొరకే అన్న సత్యాన్ని నాకు చెప్పింది లిండా. అంతకు ముందు కేవలం మా ఆఫీసులో పనిచేసే ఒక ఎంప్లాయీ లాగా మాత్రమే లిండా నాకు తెలుసు. అంతకు మించి మా ఇద్దరి మధ్యా ఏమి లేదు. లిండా తరుచుగా నా ఆఫీసుకి వచ్చి నాతో కబుర్లు చెప్పేది. భవాని విషయాలు నేను చెప్తే వినేది. చెప్పకపోతే తనే అడిగి చెప్పించుకునేది. ఒంటరి జీవితంలో మోడులాగా వున్న నాకు లిండా స్నేహం చల్లని వానజల్లులాగా అనిపించేది. మా వివాహబంధం, భవాని చనిపోయినా ఆమె మీద నాకున్న ప్రేమ, గౌరవం చూసి లిండా చాలా ముచ్చట పడేది. నన్ను ఓదార్చుతూ ఎప్పుడూ ప్రేమగా మాట్లాడేది." శంకరం లిండా గురించి ఇంకా ఏదో చెప్పబోతూ వుంటే మధ్యలో ఆపుతూ అసహనంగా అడిగాడు ఉదయ్, "ఆవిడకి పెళ్ళి కాలేదా? మొగుడు, పిల్లలు, సంసారం అంటూ ఏమీ లేదా" అని.

"టీనేజ్‌లో వున్నప్పుడు, అంటే కాలేజ్‌లో చేరిన కొత్తల్లో అన్నమాట, తొందరపాటు వలన ప్రెగ్నెంట్ అయితే ఒక మగ పిల్లవాడు పుట్టాడుట. లిండా తల్లిదండ్రులు ఆ పిల్లవాడిని ఎవరికో ఎడాప్షన్‌కి ఇచ్చేగారుట. బోయ్ ఫ్రెండ్ విముఖత్వానికి, ఇర్రెస్పాన్సిబిలిటీకీ మనసు విరిగి లిండా ఇంక ఏ మగవాడితోనూ ఎటువంటి సంబంధమూ పెట్టుకోలేదు. ఈ రోజువరకూ ఎవరినీ డేట్ చేయలేదు. అంతేకాదు, ఇంక జన్మలో ఏ మగవాడిని నమ్మనని, పెళ్ళి పిల్లలు అన్న బంధాలే ఇంక తనకి వద్దని, భవిష్యత్తులో ఇంక ఎప్పటికీ తనకు పిల్లలు కలగకుండా ఆపరేషన్ చేయించుకుంది." మెల్లగా చెప్తూ ఊపిరి తీసుకోవటానికి ఆగాడు శంకరం. వింటున్న మానసకి ఎలాగో వుంది. ఉదయ్‌కి వెగటుగా అనిపించింది. చిన్నప్పటి నుండీ ఈ దేశంలో ఇలాంటివి తరచుగా వింటూ వస్తున్న అతి కామన్ విషయాలే అయినా ఇలాంటి యువతితో తన స్వంత తండ్రి జీవితాన్ని పంచుకోబోతున్నాడు, ఏక శయ్యమీద పరుండబోతున్నాడు అన్న విషయం తలపులోకి రాగానే ఉదయ్‌కి ఒక్కసారి ఒళ్ళంతా జలదరించి నట్లయింది.

"మీరు ఏం ఆలోచిస్తున్నారో నాకు తెలుసు. తెలిసీ తెలియని వయసులో తప్పులు చేయటం ఎవరికైనా సహజమే" డిఫెన్సివ్‌గా అన్నాడు శంకరం.

"నాన్నా! మాకామాత్రం తెలియదా? తెలిసీ తెలియని వయసులోనే కాదు, అన్నీ తెలియాల్సిన వయసులో కూడా మనిషన్న తర్వాత తప్పులు చేయటం సహజం. కానీ ఏదో తప్పు చేయటం, ఇలా కాలు జారటం ఒకటెలా అవుతాయి? పోనీ ఈ విషయం వదిలేసినా మీకు ఇండియా ఆడవాళ్ళే ఎక్కడా కనిపించలేదా? ఈ అమెరికన్ కల్చర్‌కి, మనకి ఎక్కడా పొంతన కుదరదు కదా!" చికాకుగా అన్నాడు ఉదయ్.

"ఉదయ్! 23 ఏళ్ళకే మాస్టర్స్ ముగించుకుని రాజాలాంటి ఉద్యోగం సంపాదించిన జీనియస్‌వని మురిసి పోయాను. కానీ ఈ విషయంలో నువ్వు మనసుతోకాక, మెదడుతో ఆలోచిస్తున్నావు. పెళ్ళి చేసుకోవాలన్న ఉద్దేశం నాకుంటే కదా తగిన ఇండియన్ యువతి కోసం వెదికేది? లిండాతో నా స్నేహం వృద్ధి అయిన తర్వాతే ఈమె నాకు తోడుగా ఉండాలి అనిపించింది. నా ఒంటరితనం పదింతలుగా మారి నన్ను ఇంకా బాధించటం మొదలుపెట్టింది. నాకు తెలిసిన ఇండియన్సు అందరూ ఫామిలీస్‌తో వున్న వాళ్ళే! భవానీ, నేను జంటగానే ప్రతీచోటకి వెళ్ళేవాళ్ళం. ఆ తర్వాత ఒక్కడినీ వెళ్ళాలంటే సంకోచం, పైగా అందరి ఉత్తుత్త జాలి కబుర్లు భరించలేక నేనే ఎక్కడికీ వెళ్ళటం మానుకున్నాను. అయినా మనసులు కలవాలి, స్వభావాలు నచ్చాలేకానీ అమెరికన్ అయినా ఇండియన్ అయినా తేడా ఏముంది? బాగా గుర్తు చేసుకోండి. మీ ఇద్దరి పెళ్ళిళ్ళప్పుడు కూడా నేను, భవాని మీమీద ఏ విధమైన ఆంక్షలు పెట్టలేదు. మీరే ఇండియన్స్‌ని తప్ప చేసుకోమన్నారు. మంచి వాళ్ళని మమ్మల్నే ఎన్నిక చెయ్యమన్నారు. నేను, భవాని చాలా ఓపెన్ మైండ్‌తో వున్నాం. ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డాక, ఇక్కడి పద్ధతులు కొన్ని తప్పవని, వాటిని మనకి నచ్చిన రీతిలో మలుచుకోవాలని మేం ఎప్పుడో నిర్ణయించుకున్నాం. ఇన్నేళ్ళ పరిచయంలో లిండా కూడా మన కల్చర్ బాగానే అర్థం చేసుకుంది. మనపద్ధతులు, మన ఫామిలీ సిస్టం అంటే తనకి చాలా ఇష్టం. మిమ్మల్ని అందరినీ చూడాలని ఎంతో తహతహలాడింది. భవిష్యత్తులో మీ ఇద్దరిలాంటి బంగారంలాంటి పిల్లల్ని తనకివ్వాలనే ఇంక పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకోవాలన్న ఆలోచనను తనకు ఆ దేవుడు కలగజేశాడని లిండా నాతో ఎప్పుడూ అంటుంది. మీ ఇద్దరి విషయాలు పదే పదే నా చేత చెప్పించుకుని మీ ఇద్దరికీ మానసికంగా చాలా దగ్గరైంది." శంకరం ఇంకా ఏదో చెప్పబోతూంటే మధ్యలో ఆపి మానస అంది. "అదంతా సరేనాన్నా! మరి అమ్మ మాటేమిటి? అమ్మని మీరు మరచిపోయారా? ఇంత తేలికగా అమ్మస్థానాన్ని ఇంకో యువతికి ఎలా ఇవ్వగలుగుతున్నారు?" గొంతు పెగుల్చుకుని అతి కష్టంమీద ఇలా అడుగుతూంటే మానసకి కళ్ళనిండా నీళ్ళు వూరాయి. దుఃఖంతో గొంతు గద్గదమయింది. శంకరం మెల్లిగా నడచి వచ్చి మానస పక్కన కూర్చున్నాడు. కూతురి తల నిమురుతూ. మనూ! మీ అమ్మని నేను మర్చిపోలేదు తల్లీ! మా పెళ్ళయ్యే సరికి నాకు 24 ఏళ్ళు. మీ అమ్మకి 18 ఏళ్ళు, నాకు పాతికేళ్ళ వయసులో, మా పెళ్ళయిన ఏడాదికే ఉదయ్ పుట్టాడు. మా జీవితంలో ఒక నవోదయం విరిసిందని ఉదయ్ అని పేరు పెట్టుకున్నాం. ఇంటికి మహలక్ష్మి, మా కష్టసుఖాలు చెప్పుకునేందుకు ఒక్క ఆడపిల్ల కావాలనుకున్నాం. మరుసటి సంవత్సరమే నువ్వు పుట్టావు. మా మనసులోని కోరిక తీరిందన్న సంతోషంతో నీకు మానస అని పేరు పెట్టుకున్నాం. ఆ తర్వాత అనుకోకుండా ఈ దేశం వచ్చే అవకాశం వచ్చింది. అప్పటినుండి భవానీ పోయేదాకా దుఃఖం అంటే ఏమిటో తెలియదు మాకు. మీరిద్దరూ చదువులో ఫస్టున వుండేవాళ్ళు. నడవడికలో ఏ వంకా వుండేది కాదు. మా పూజలన్నీ ఇలా ఫలించాయని మేం ఇద్దరం మురిసిపోయే వాళ్ళం. ఇంత సంతోషాన్ని నా కందించిన భవానీని ఎలా మర్చిపోగలనమ్మా? భవాని నా భార్య మాత్రమే కాదు. నా జీవితం, నా సర్వస్వం. నాలో ఒక భాగం. కాదు, కాదు, ఒక్క భాగం మాత్రమే కాదు. నా జీవితమంతా తనే! నాలో పూర్తిగా నిండి వున్నది తనే! లిండా నా జీవితంలోకి అడుగు పెట్టినంతమాత్రాన భవాని తలపులు నానుంచి నిష్క్రమించవు. భవాని అంతర్వాహిని లాగ నాలో

కలిసిపోయింది. ఆమెని నాగుండెల్లోంచి ఎవ్వరూ దూరం చెయ్యలేరు." ఇలా అంటూంటే శంకరం కళ్ళు కూడా చెమర్చాయి. కళ్ళు తుడుచుకుని మళ్ళీ చెప్పటం మొదలెట్టాడు!! కానీ జీవితం సాగించాలంటే జ్ఞాపకాలు ఒక్కటే చాలవు. ఆఫీసు నుంచి ఇంటికి వస్తే ప్రేమగా పలకరించటానికి భవానీ నా మనసులోంచి ప్రాణం పోసుకుని బయటకు రాదు. నా తలపుల్లో వున్న భవాని నాతో కబుర్లు చెప్పలేదు. నెలరోజుల క్రితం ఫ్లూ వస్తే మందులిచ్చేవారు కూడాలేక బాధపడ్డాను."

"ఎప్పుడు నాన్నా? మాకు చెప్పలేదేం?" ఆదుర్దాగా ఒకేసారి అడిగారు మానస, ఉదయ్.

"మిమ్మల్ని అనవసరంగా వర్రీ చేయటం ఎందుకని చెప్పలేదు. అదీగాక తెలుసుకుని మాత్రం ఏం చేస్తారు? మీ ఉద్యోగాలు, సంసారాలు వదులుకుని రాలేరు కదా! మరీ జ్వరం ఎక్కువగా వుండి లేవలేకపోతే కళ్ళు మూసుకుని పడుకునే వాడిని. లిండా ఆ సమయంలో నాకు చాలా సేవ చేసింది. ఈ ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ అన్నీ అనుభవించటం వల్లనే మళ్ళీ పెళ్ళి అన్న ఆలోచన నాలో కలిగింది. నాకిప్పుడు 54 ఏళ్ళు. ఏదో మానవ సహజంగా ప్రతీవారికీ అప్పుడప్పుడు వచ్చే జలుబు, జ్వరం తప్ప హార్ట్ డిసీజ్, బ్లడ్ ప్రెషర్, డైబెటీస్ లాంటి జబ్బులేవీ నాకు లేవు. రెగ్యులర్‌గా ఎక్సర్‌సైజ్ చేస్తాను. జాబ్‌లోనూ, ఇంట్లోనూ యాక్టివ్‌గా ఉంటాను. స్మోకింగ్, డ్రింకింగ్, లాంటి బేడ్ హేబిట్స్ ఏమి లేవు. సో కనీసం ఇంకో ఇరవై, పాతికేళ్ళన్నా ఆరోగ్యంగా బతికే అవకాశం పూర్తిగా వుంది నాకు. అన్నేళ్ళు ఈ ఒంటరితనాన్ని భరించాలంటే నిజంగానే భయంగా వుంది నాకు. పోనీ ఇండియా వెళ్ళిపోదామన్న ఆలోచన రాకపోలేదు. కానీ ఈ వయసులో అక్కడ ఎవ్వరూ ఏ ఉద్యోగమూ ఇవ్వరు నాకు. ఆరోగ్యంగా, యాక్టివ్‌గా వున్నవాడిని, ఏ ఉద్యోగమూ లేకుండా ఇంట్లో గోళ్ళు గిల్లు కుంటూ ఎల్లా ఉండను? పోనీ ఏ బిజినెస్ అన్నా మొదలెడదామంటే దానికి కావలసిన కాంటాక్ట్స్, హంగులు నాకేం వున్నాయి? మీ యాక్టివిటీస్‌తో బిజీగా వుండి నేను, భవాని తరచుగా ఇండియా వెళ్ళేవాళ్ళం కూడా కాదు. అందుకే అక్కడ మాకు తెలిసిన వారందరూ ఇప్పుడు ఎక్కడున్నారో కూడా తెలియదు. అదీగాక నాకున్న మీ ఇద్దరిని ఇక్కడ పెట్టుకుని ఒంటరిగా నేనొక్కడిని ఇండియా వెళ్ళిపోయి ఏంచేస్తాను? పరుగెట్టి పారిపోవాలనుకున్న ఒంటరితనం రాక్షసికి మళ్ళీ చిక్కిపోతానేమో! ఇక్కడే వుంటే, కనీసం అప్పుడప్పుడన్నా మిమ్మల్ని ఇదిగో, ఇలా అన్నా కలుసుకోవచ్చు. మనూ! ఉదయ్! ఒంటరితనం మనిషికి ఒక శాపం వంటిది. ఈ నడి వయసులో భవాని నన్నిలా శాపగ్రస్తుడిని చేసింది. అప్పుడప్పుడు ఈ ఒంటరితనం పెద్దభూతంలా నన్నెంతో భయపెడుతుంది. ఆ మధ్య మా పెళ్ళిరోజునాడు భవాని జ్ఞాపకాలు నన్నెంతో కలవరపెట్టాయి. మనసాగలేక ఉదయ్‌కి ఫోన్‌చేస్తే వాడు సునీతతో కలిసి ఏదో పార్టీకి వెళ్ళాడు. మనూకి ఫోను చేస్తే వాళ్ళాయనతో ఏదో క్రూయిజ్‌కి వెళ్ళే హడావిడిలో వుంది. మళ్ళీ అక్కడనుంచి వచ్చిన తర్వాత మాట్లాడుతాను నాన్నా అంటూ ఫోను కంగారుగా పెట్టేసింది. నా మనసులో అశాంతితో మిమ్మల్ని ఎందుకు బాదర్ చేస్తున్నాను అనిపించింది నాకప్పుడు. ఒకరి బాధలను పంచుకోవటానికి ఇంకొకరికి టైము వుండదు. ఎవరి జీవితాలు వారివి. ఎవరి జీవిత సమస్యలను వారే పరిష్కరించుకోవాలి. అందుకే నా జీవితంలో అనుకోకుండా వచ్చిన ఈ చిక్కుముడిని ఇలా విడదీయాలనీ, ఈ ఒంటరితనం రాక్షసి కబంధ హస్తాల్లోంచి గౌరవంగా ఇలా బయటపడాలనీ ఈ మార్గం ఎన్నుకున్నాను. ఆ తర్వాతే లిండాతో ఈ విషయం ప్రస్తావించాను. తనుకూడా మొదట చాలా సందేహించింది. చాలా అనుమానాలు, చాలా భయాలు, అన్నీ ప్రశ్నలే! తీసుకోవల్సిన మొదటి స్టెప్‌లా ఈ విషయాలన్నీ మీతో ఓపెన్‌గా డిస్కస్ చేయాలనుకున్నాను.ఇప్పుడు మీరు అంతా విన్నారు.. నిదానంగా ఆలోచించండి. మీకు నా నిర్ణయం సమ్మతమే అయితే రేపు అందరం కలిసి లిండా వాళ్ళింటికి వెళ్దాము" నిదానంగా అన్నాడు శంకరం. ఇప్పుడు అతనికి ఎంతో మనశ్శాంతిగా ఉంది. గుండెలమీద నుండి పెద్ద బరువు దించుకున్నంత తేలికగా వుంది.

కానీ మానస, ఉదయ్‌ల హృదయాల మాత్రం పుట్టెడు ఆలోచనలతో బరువెక్కాయి. ఇద్దరకీ నిద్రపట్టలేదు. మనసులో రకరకాల సందేహాలు, మెదడులో అనేక రకాల ఆలోచనలు. "నాన్న చెప్పినట్లు ఒంటరిగా జీవితం సాగించటమంటే కష్టమే! అందులో ఈ దేశంలో ఇంకా కష్టం. పోనీ ఏ ఇండియా యువతినో చేసుకోరాదూ? ఏం! ఇండియన్ యువతి అయితే తను తేలికగా ఒప్పుకోగలిగేవాడా? అప్పుడు ఇంకోరీతిలో మనోవేదన అనుభవించేవాడు కాదూ! అయినా ఆ వయసుకి తగ్గ ఆడవాళ్ళు ఎవ్వరూ ఇండియన్స్‌లో పెళ్ళికి సుముఖంగా ఉండరు కదా! అంటే లిండాతో నాన్న పెళ్ళి ఖాయమా? మన భారతీయసాంప్రదాయం ప్రకారం తండ్రి ఏ దేశస్థురాలిని పెళ్ళి చేసుకున్నా ఆయన పిల్లలకు ఆమె తల్లితో సమానం. అంటే లిండా తనకు తల్లా? రేపటినుండి ఆమెను తను అమ్మా అనో మమ్మీ అనో పిలవాలా' ఉదయ్ అశాంతిగా పక్కమీద అటువైపుకు దొర్లాడు. చిన్నప్పుడు తల్లి తనకు గోరుముద్దలు తినిపిస్తున్నట్లు, తనను పక్కన పడుకోబెట్టుకుని రకరకాల కథలు చెప్తున్నట్లు, తనకు జ్వరం వస్తే నిద్రకూడా మానేసి తనకు సేవలు చేస్తున్నట్లు, హైస్కూల్‌లో తనకు డబుల్ ప్రమోషన్ వచ్చినప్పుడు గర్వంగా తనను దగ్గరకు తీసుకున్నట్లు, చిన్న వయస్సులోనే తను పెద్ద కంప్యూటర్ ఇంజనీరు అయి మంచి ఉద్యోగం సంపాదించినపుడు, ఆ తర్వాత సునీతతో తన పెళ్ళప్పుడు. "మా ఉదయ్ మా జీవితాల్లో నిజమైన ఆనందోదయాన్ని తీసుకొచ్చాడండీ" అంటూ తల్లి అందరితో సంతోషంగా గర్వంగా చెప్తున్నట్లు - ఇలా ఒక్కొక్క సంఘటన ఉదయ్‌కి కళ్ళముందు సినిమా రీలులాగా తిరుగుతోంది. వెంటనే "హౌ డు యు డూ" అంటూ తనతో కరచాలనం చేసిన లిండా కూడా కళ్లముందు కదిలింది. ఉదయ్ మళ్ళీ పక్కమీద అశాంతిగా దొర్లాడు."ఆమెకు పుట్టిన అబ్బాయి ఇప్పుడు ఎక్కడున్నాడో? ఒన్ ఫైన్ డే తమందరిముందు హఠాత్తుగా ప్రత్యక్షమవుతాడా? సాఫీగా సాగుతున్న తమ జీవితాల్లో ఒక గాలి దుమారాన్ని రేపుతాడా? అయినా తను అవివేకంగా చాలా అనవసర విషయాలను గురించి ఆలోచిస్తున్నాడేమో! అమ్మా! నువ్వు చెప్పు. ఇప్పుడు నేనేం నిర్ణయం తీసుకోవాలి? నాన్న చేయబోయే పని న్యాయమైనదేనా? ఆయన సమస్యకు లిండా తప్ప ఇంకో పరిష్కారం లేదా?" ఇలా రాత్రంతా ఉదయ్ అశాంతి, వేదనలతో సరిగ్గా నిద్రపోలేదు. మానస పరిస్థితి కూడా అలాగే వుంది. సునీత మాత్రం "మామగారు తను ఇంకో ఎంటీఆర్ ననుకుంటున్నారు కాబోలు, పోనీలే ఇప్పుడాయన పెళ్ళి చేసుకుంటే తనకి

వచ్చే నష్టం ఏముంది? నిజమే, ఈ దేశంలో భార్యాభర్తలే కదా ఒకరికొకరు తోడు! తోడులేని ఎడారి లాంటి జీవితం, పాపం, ఎవరికైనా భారమే! కాని ఉదయ్ అసలే చాలా ఎమోషనల్ మనిషి, దీనికి ఎలా రియాక్ట్ అవుతాడు? మానస చాలా డీప్ పెర్సన్ అయినా ఈ కల్లోలాన్ని నిశ్శబ్దంగా భరించగలదా?" అనుకుంది.

మరునాడు ఉదయం శంకరం నిద్రలేచి కిచెన్‌లోకి వచ్చేసరికి అక్కడ మానస కాఫీ కలుపుతూ కనిపించింది. తండ్రిని చూడగానే ఒక కప్పు అతనికి ఇస్తూ, "లిండా వాళ్ళింటికి ఎప్పుడెళ్దాం నాన్నా" అని అడిగింది. శంకరం ఒకసారి మానస కళ్ళల్లోకి సూటిగా చూశాడు. మానస తన తలను తండ్రి హృదయం మీదవుంచి, "మీ ఒంటరితనాన్ని ఇన్ని రోజులు గమనించనందుకు మమ్మల్ని క్షమించండి నాన్నా! మా జీవితాల్లో మేము బిజీ అయ్యామే కాని మీ గురించి ఏమీ ఆలోచించ లేదు. ఆరోజు మీరు ఫోను చేసినపుడు లాస్ట్‌మినిట్‌లో డిసైడయిన మా క్రూయిజ్ సన్నాహాల్లో వుండి మీ లోన్లినెస్‌ని పసికట్టలేక పోయాను. అందుకు ఇప్పుడెంతో గిల్టీగా ఫీలవుతున్నాను. మీరన్న మాటలన్నీ నిజమే నాన్నా! నాకు, ఉదయ్‌కి మా సంసారాలున్నాయి. అమ్మ పోయిన తర్వాత మీకు ఒక తోడు అంటూ లేకుండా పోయింది. అమ్మకూడా మిమ్మల్ని ఇలా ఒంటరి జీవితం గడపమని ఎప్పుడూ కోరదు. మీ మనసుకు దగ్గరైన వ్యక్తితో మీ జీవితం ముడిపడితే ఏ లోకాన ఉన్నా అమ్మ ఆత్మకి శాంతి నాన్నా!" అంది ఎంతో నెమ్మదిగా, గుండెల్లోని ప్రేమనంతా మాటల్లో ఒలికించటానికి, తన సపోర్టుని, సానుభూతిని భాషలో పలికించటానికి తనకు చేతనైనట్లుగా ప్రయత్నించింది. శంకరం కళ్ళ నిండుగా నీళ్ళు వచ్చేశాయి. కూతురి తలను గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు. "ఇలా కష్టసుఖాలను అర్థం చేసుకుని మనసులోని వేదనను గ్రహిస్తావనే ఆడపిల్ల కావాలని నేను, మీ అమ్మ అంతగా ఆశ పడ్డాం తల్లీ!" అనుకున్నాడు మనస్సులో.

ఉదయ్ కిచెన్‌లోకి ఎప్పుడు వచ్చాడో ఇదంతా గమనించాడు. "నాన్నా! మీ సమస్యను నేను అర్థం చేసుకున్నాను. దీనికి పరిష్కారం మీకు తోచిన రీతిలో చేస్తానంటే నాకేమి అభ్యంతరం లేదు. మను అన్నట్లుగా ఒంటరిగా మీరిలా దుఃఖించే కంటే మీకు నచ్చిన లిండాను పెళ్ళి చేసుకుని మీరు సుఖంగా వుంటేనే అమ్మఆత్మకు కూడా సంతోషమేమో! కానీ నాన్నా! మీరు మా పాయింట్ ఆఫ్‌వ్యూ కూడా ఆలోచించండి. మీ పట్ల ఎంత అండర్‌స్టాండింగ్ చూపించి సపోర్టివ్‌గా వున్నా, ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే అమ్మ స్థానంలో లిండాను ఇంత హఠాత్తుగా యాక్సెప్ట్ చేయాలంటే అంత ఈజీ కాదని మీరే ఒప్పుకుంటారు. ఐ నీడ్ సమ్ టైమ్. అంతదాకా ప్లీజ్ బేర్ విత్ మీ నాన్నా " చిన్నబోయిన ముఖంతో హాఫ్‌హార్టెడ్‌గా అన్నాడు ఉదయ్.

"నాకు తెలుసు ఉదయ్! నేను ఆ మాత్రం అర్థం చేసుకోగలను. ప్లీజ్ టేక్ యువరోన్ టైమ్. ఇప్పుడు నువ్వు చూపిస్తున్నది చాలా నార్మల్ రియాక్షన్. దీనికి నేనేమీ అనుకోను. లిండా విషయంలో నా నిర్ణయం తప్పుకాదని మీరే గ్రహిస్తారు. నేను అంతవరకూ ఆశగా ఎదురు చూస్తూ ఉంటాను", శాంతంగా అన్నాడు శంకరం.

"మనందరం వస్తున్నట్లు లిండాకు ఫోన్ చేస్తాను నాన్నా" అంటూ ఫోన్ వైపు నడిచింది మానస.

# తెలుగువారి దేశం

కాకతీయవైభవం
వేంగిరాజ్య ప్రాభవం
గోలకొండ గౌరవం
తెలుగునాటి తేజమై
వెలిగిపోవు దేశము
తెలుగు వారి దేశము

బాలచంద్రు పౌరుషం
పాపరాయ సాహసం
రుద్రమాంబ రాజసం
జ్ఞప్తినుంచి అహరహం
తెలుగులంత తేజరిల్ల
వెలుగి పోవు దేశము
తెలుగువారి దేశము

అల్లసాని పెద్దన
ముద్దు పలుకు తిమ్మన
పోతరాజు భీమన
నీతి చెప్ప వేమన
తెలుగు కవులు ఎందరో
తేట తేట మాటల
తీపికవన మల్లగ

తిక్కయజ్వ ఎఱ్ఱన
ఆదికవిగ నన్నయ
ఆంధ్రమందు వ్రాయగ
భారతమ్ము మేటిగ
మధురమైన భాషతో
మధువు లొలుకు దేశము
ముదము గొలుపు దేశము
తెలుగు వారి దేశము

శిల్పకళల విభవము
చేతిపనుల నిపుణిమ
కుంచె చూపు ప్రతిభలు
ప్రతిఫలించ యెల్లెడ

అన్నమయ్య కీర్తనం
కూచిపూడి నర్తనం
రామదాసు భావనం
తనను చేయ పావనం

వేంకటేశు డావల
శ్రీగిరీశు డీవల
దుర్గతల్లి లోపల
దీవనిచ్చి కాయగ...

దీప్తినొందు దేశము
తెలుగు వారి దేశము
వెలుగువారి దేశము

కృష్ణ పెన్న గౌతమి
తుంగభద్ర మంజీర
నదులు అన్ని నిండుగ
ఉరుకు లెత్తి గుండెలో
నాట్యమాడు చుండగ

అలల తోటి పొంగుచు
తూర్పు నున్న సంద్రము
తనను ముద్దు లాడగ

పులకలెత్త దేహము
పొంగిపోవు దేశము
తెలుగువారి దేశము

కాళహస్తి, తిరుపతి
భద్రగిరియు శ్రీగిరి
ఇంద్రకీల పర్వతం
పెంపుమీరి తామట
శిరము లెత్తి నిల్వగ
చెన్ను మీరు దేశము
తెలుగు వారి దేశము

పచ్చపచ్చ చేలతో
కంటికింపు చేయుచు
సస్యమెంతో పండగ
అన్నపూర్ణ తల్లిగ
ఆదరించు దేశము
ఆంధ్రులుండు దేశము
అందమైన దేశము

కొండపల్లి బొమ్మలు
ముద్దబంతి గుమ్మలు
మాలువట్టు చీరలు
మేలు జాతి ఎద్దులు

కోనసీమ కొబ్బరి
గోగుకూర బచ్చలి
ఆవకాయ పచ్చడి
ఆంధ్రభూమి కంతకు
వేరు నీయ జగతిని
పేర్మినుండు దేశము
తెలుగువారి దేశము

**సుప్రభ,**

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## The Dance Of Life

The dew drop dances on the lotus leaf
In the golden ray of sun, for a moment brief
The beauty caught, in the blink of an eye
Pulsates with the life, under the blue sky.

The melodies echo, through the universe
Like the music of he win, with no verse
And your love showers, for eternity
With the compassion, to bless the humanity.

My heart beats to the rhythm of your feet
My mind dreams of your friendship so sweet
Dance with me oh, the cosmic dancer
With all the grace, the dance of life, forever!

**- Uma Eyyunni**
**St. Augustine, FL**

(From the Best Poems and Poets of 2001, Edited by Melisa S. Mitchesll, Published by the International Library Poetry. Website: www.poetry.com)

## జీవన నృత్యము

తామరాకు మీద తూగాడు తుహినకణము
భాస్కరుని బంగారు కిరణము సోకి
క్షణం రెప్పపాటుకి దొరికిన సౌందర్యము
జీవముతో తొణికిసలాడుతున్నది

మంద్ర మధురధ్వనుల ప్రతిధ్వని జగతినుండి
పదములేని పవన సంగీతమువలె జనించి
మరెంతో నీ అనురాగపు జల్లు అనంతంగా కురిసి
ఆర్ద్రతతో ఆశీర్వదిస్తాయి జనావళిని.

నా హృదయం నీ పదముల లయకు తాళం వేస్తుంది
నా మనసు నీ స్నేహార్ధమై తీయని కలలు కంటుంది,
నాతో నర్తించు, ఓ తాండవమూర్తి
సంపూర్ణ లాస్యముతో జీవననృత్యము ఎల్లవేళల!

అనువాదం: వి. వాణి మోహన్
**Chennai, India**

(డా. శ్రీమతి ఉయ ఇయ్యుణ్ణి గారు తె.క.స. యావజ్జీవసభ్యులు, శ్రేయోభిలాషులు. వారు రచించిన ''తుహినకణాలు'' పాటలను సి.డి రూపంలో శ్రీమతి వేదవతి ప్రభాకర్, శ్రీ జి.వి. ప్రభాకర్, శ్రీమతి ఎస్. జానకి, శ్రీ బి.వి. బాలశాయి పాడుగా ప్రచురించారు. కాపీలకు (304)267-8382,email:eyyunni@yahoo.com సంప్రదించండి


# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

**DR. RAVI CHENNAPRAGADA**

**&**

**DR. SUJATHA SHANKAR**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# బహుమతులు

- రాధిక శాస్త్రి, Orefield,PA

ఆ ఉదయం బయటకు వెడదామనే ప్రయత్నంలో ఉండగా ఫోను మ్రోగింది.

"దొడ్డా. నేను, లక్ష్మి వద్దామనుకుంటున్నాం మీ దగ్గర వారం రోజులు గడపటానికి. Station కు వచ్చి పికప్ చేసుకోవడానికి నీకు వీలవుతుందా?" పిలిచింది ఉమ, మా చెల్లెలుగారమ్మాయి. ఈ మధ్యనే వచ్చారు మద్రాసునుండి. Mary Land లో ఉంటోంది. వాళ్ళ పాప లక్ష్మి, రెండు సంవత్సరాల వయస్సు. వాళ్ళాయనకు టైము లేక రైల్లో వస్తానంటే సరే అన్నాను.

రైలు సరిగా టైముకే వచ్చింది. (Conductor తో చెప్పిందట. Princeton junction రాగానే తనకు చెప్పమని. అతను bags కూడ తీసుకువచ్చి బయటపెట్టి help చేశాడు.) ఉమకు పెళ్ళయి నాలుగేళ్ళయింది. తల్లిదండ్రులను వదలి ఈ దేశం వచ్చాక తనవాళ్ళనెవరినీ చూడనందున, నన్ను చూడగానే దాని మొహం light bulb లా వెలుగుతోంది. పాప కూడ క్రొత్త లేకుండా వచ్చింది నా చేతులలోకి.

మేము ఈ ఇంటికి వచ్చి 5 సంవత్సరాలయింది. ఇల్లు మారినప్పుడల్లా ఇంట్లోని కొన్ని (Junk) వస్తు సామగ్రి furniture వంటివి వదిలించుకోవడం మామూలే. కాని పూర్వం ఇళ్ళకు Basement లేనందున, ప్రతి సంవత్సరం కొన్ని వస్తువులు Salvaton Army వంటి సంస్థలకు ఇవ్వడం నేర్చుకున్నాను - క్రొత్తగా కొనే వాటికి చోటు చెయ్యడం కోసం. ఈ ఇంట్లో ఆ Pressure లేకపోయింది. ఏడాదికి రెండుసార్లు బట్టలు వంటివి Vietnam Veterans of America సంస్థకు ఇచ్చేదానిని వాళ్ళ నుండి Card వచ్చినప్పుడు. ప్రస్తుతం ఇంటిలో స్థలాభావం లేదు. ఎన్ని పెట్టినా చోటు ఉంది. basement లో షాపింగు నుండి వస్తూనే కొన్న సరకులను తిన్నగా basement లో ఉంచుతాను - తరవాత తీరికగా open చేసుకోవచ్చునని. అప్పుడప్పుడు ఉన్న వస్తువులేమిటో గుర్తులేక, అదే వస్తువు మరల కొనడం జరుగుతుంది. ఆ మధ్య Paper లో Dear Abby Column లో అనుకుంటాను ఒకాయన letter గుర్తు కొస్తుంది నాకు. వాళ్ళావిడ ఎప్పుడు Sale ఉన్నా Canned food కొని basement అంతా నింపుతుందిట. ప్రస్తుతం ఆ పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే ఆవిడ ఏదైనా Recipe చూసి వంటచేసేటప్పుడు Super Market కి వెళ్ళి కొంటుందట కావలసినవి - ఎందుకొఊహించి ఉంటారీ పాటికి - basement లో కావలసిన వస్తువు వెదకటం కన్నా, షాపుకు వెళ్ళి కొని తెచ్చుకోవడం సులభం. No excuse. Waste of time. Right? ఈ షాపింగు Week days లో చేస్తాను. కాబట్టి యింట్లో తెలియదు నేను accumulate చేసే సరకులన్నీ. చాలా వరకు Kitchen కు సంబంధించినవే Pots & Pans etc...

కాని ప్రస్తుతం. ఒక సమస్య వచ్చింది. మా వారి Relocation అది. మరొక ఊరు. ఈ ఇల్లు వదిలి అక్కడ మరొకటి చూసుకోవాలి. ఈ ఇంటికి వచ్చిన క్రొత్తలో కొందరు స్నేహితులు ఇక్కడెందుకు కొన్నారు? మీ ఇద్దరికీ ఇంత ఇల్లెందుకు? Property taxes ఎక్కువ గదా. పైగా మీ పిల్లలు స్కూలుకు కూడ వెళ్ళడం లేదు - కనీసం స్కూల్సు మంచివని ఇక్కడ ఉండాలనుకున్నా" అంటూ హితవు చెప్పారు.

అవన్నీ నిజాలే. మా పిల్లలు College లో ఒకడూ, అది పూర్తి చేసిన వారు మరొకరు. అంటే empty rest అన్నమాట. ఏదో సెలవలకు రెండు రోజులు తప్ప ఇంట్లో ఉండరు. ఈ మధ్య నా సంసారం రెండు రెట్లయింది. మా వస్తువులేకాక, మా అబ్బాయి చదువు పూర్తి చేసి తీసుకు వచ్చి వదిలిన 20 Boxes వచ్చి చోటు చేసుకున్నాయి. basement లో happyగా. తన డిగ్రీలు తప్ప మిగిలినవన్నీ ఇక్కడ ఉంచి వెళ్ళాడు ఉద్యోగానికి. నా కారు మాత్రం కావాలని అడిగి తీసుకు వెళ్ళాడనుకోండి. అత్త సొమ్ము అల్లుడు ధారపోసినట్లు move కారు ship చేసేవారు ఈయనగారు.

మేము move అవుతున్నామని తెలిసిన తర్వాత వచ్చాడీమధ్య మా రవి. వాడితో అన్నాను "నీ boxes అన్నీ open చేసి చూసి, అక్కర్లేనివి discard చెయ్యి. మేము mom అవబోయే యిల్లు చిన్నదవుతుంది. వీటన్నిటికి చోటుండదు" అని.

"Mom! Brought all those things because I want to save them. If you think of throwing any of my stuff, tell me. I will ship them to CA".

ఇక వాటిగురించి చెయ్య గలిగిందేమీ లేదని, నా సంసారంలోని వస్తువులే Clear చేద్దామని Clean up ఉద్యమం చేపట్టాను. ఆ సందర్భంలోనే మా ఉమ వచ్చింది. "నేను కూడ help చేస్తాను. పద దొడ్డా" అంటే సరేనని basement లోకి వెళ్ళి ఒక 'Corner side నుండి మొదలు పెట్టాం. నేను Randolph యింటినుండి move అయినప్పటి నుండి కొన్ని boxes తెరచి చూడలేదు. యింకా. కొన్ని వస్తువులేమైనా miss అయితే తెలియదు నాకు. దేని కోసమో వెదుకుతూ క్రొత్త box తెరచినపుడల్లా, ఏవో వస్తువులు బయట పడేవి అందుకే కాబోలు మన పెద్దలంటూండేవారు - "ఇల్లు ఇర్కటం ఆలి మర్కటం" అని. ఇల్లు కుశలంగా ఉంటే ఎక్కడ పెట్టిన వస్తువులక్కడుంటాయి, కనిపిస్తాయి. (సామెతలో రెండవ భాగం అనుమాన పిశాచం ఆవహించిన మగ మహారాజులకోసం లెండి!)

కొన్ని boxes తెరచి పోయాయనుకున్న వస్తువులను reclaim చేశాను ఉమ సహాయంతో. "అదేమిటి దొడ్డా. Boxes పై gifts అని label చేసి ఉంది." అంటోంది ఉమ.

"తెరచి చూడు. ఏమున్నాయో చూద్దాం".

ఓపికగా తెరచింది. అందులో చిన్న, పెద్ద Stuff చాలా ఉంది. "ఇవన్నీ క్రొత్త boxes open చేసినట్లుగా కూడ లేదు వాటిని"? "ఔనమ్మా. వాటి అవసరం రాలేదు నాకు. కొన్ని నాకు ఉపయోగం లేనివి కొన్ని duplicates కొన్ని ఎవరికీ ఉపయోగించనివీ".

క్రిస్మస్ పండుగ తర్వాత clearance లో కొని వచ్చే ఏటికి gifts గా పనికొస్తాయనుకుంటాం. అవి కొన్ని returned goods అవుతాయి. natu-

ral గా. boxes open అయి, కొద్దిగా పాడయి ఉంటాయి. మనకు ఉపయోగించవు. ఇతరులకు వాటిని gift గా ఇవ్వలేం. అదీ వాటి పరిస్థితి. అలాగే మన ఇంట్లో ఏదైనా function అయితే, వచ్చిన అతిథులకు Bags and nic nacs లా చిన్న వస్తువులు పెట్టి యిస్తాం. ముఖ్యంగా వెండి సరకులు. వాటిలో వేలు కూడ దూరదు. గంధం గిన్నెలు. సంపంగి పువ్వులు, కమలాలు, కుంకుమభరణిలు, అగరువత్తుల holders - యిలా అనేక నామ రూపాలు. కానీ అన్నిటికీ ఉండే (సామాన్య ధర్మం) commonality ఒకటే - నిరుపయోగం. షాపువాళ్ళు చేసేదీ అమ్మేదీ, మనం ఆ వస్తువు వాడాలనీ కాదు - అవి "bags లో పెట్టి యిచ్చేవారికీ ఆ ఊహ రాదు. నా దగ్గర అలా collect అయిన వెండి ,సరకులు ఒక shoe box నిండా ఉన్నాయి. మేము క్రొత్త ఇంట్లోకి మారి గృహ ప్రవేశం చేసుకున్నపుడు నేను ఈ goodies కొననక్కరలేదు ప్రత్యేకంగా.

"దొడ్డా. ఈ Box చూడు. తమాషాగా ఉంది label recycled gifts అని" ఉత్సాహంగా చెప్పుకు పతోంది. Open చెయ్యనా అంటూ 'సరే' అన్నా.

ఈ box లో అన్నీ కాకపోయిన,ఆ చాలా భాగం మంచి వస్తువులే ఉన్నాయి. "దొడ్డా. ఈ వస్తువులన్నీ వాడవా నువ్వు?" అంటోంది నాకేసి చూస్తూ, అనుమానంగా.

"మనకు కావలసినవీ వాడే వస్తువులన్నీ పైన kitchen లో ఉన్నాయి గదమ్మా"

"నేనొక ప్రశ్న అడగనా! సందేహంగా ఉంది గొంతు.

"ఏమిటిట?"

" "Recycled gifts" అంటే ఏమిటో అర్థం కావడం లేదు నాకు"

అమెరికాలో దశాబ్దాలుగా ఉన్నమనందరికీ తెలుసు అదేమిటో. ఒక 30 సంవత్సరాల క్రిందట ముచ్చటి ఇది. - ఒక స్నేహితురాలు తనకు ఎవరైతే ఇచ్చారో వారి చేతనే, అదే gift ను మరొకరికి పంపించారుట, పార్టీకి వెళ్ళే వీలులేక. ఈ మధ్యలో ఉన్న మనిషి ఒకటే గుసుపు; నేనిచ్చిన gift, నా చేతనే మరొకరికి పంపించారంటూ.

క్రొత్తగా దిగుమతి అయింది గదా ఉమకు అనుభవం తక్కువ అనుకని నవ్వుతూ అన్నాను "recycled gifts అంటే ఒక gift ఒకరి నుండి మరొకరికి gift గా అనేకసార్లు చేతులు మారడం అన్నమాట". original గా ఆ gift కొని యిచ్చినపుడు box అంతా perfectగా ఉంటుంది. ఆ తర్వాత దాని నందుకున్న వారు gift open చేసి చూసుకుని మరల pack చేస్తారు. ఉందనో నచ్చకో, ఏదో మిషతో. షాపుకు return చెయ్య గలిగితే చేస్తారు (without receipt) అలా వీలు కాని సరకులు ఇలా చేతులు అనేకసార్లు మారుతూంటాయి.

"ఆ ప్రక్కగా organize చేద్దామా? ఉమలో ఉత్సాహం తగ్గలేదు రెండు గంటల పైగా గడిపినా ఆ భూగృహంలో

"Lunch తిని మళ్ళీ చూద్దాంలే".

"లేదు దొడ్డా. పనైపోతుంది. ఆ మూల ఉన్న నాలుగు బాక్సులను చూసేసి పైకి వెడదాం" అంది ఉమ.

దాని వయస్సు అటువంటిది. నాకేమో రెట్టింపు ఏళ్ళు వచ్చాయి. బుర్ర పని చేసినంత చురుకుగా శరీరం పనిచెయ్యడం లేదు. అయినాసరే, ఉమ పూర్తి చేసేద్దామంటే O.K. అన్నా - తను వెళ్ళిపోతే నాకెవరూ సాయం చేసేవారుండరని భయపడుతూ.

ఉమ చూపించిన boxes వేరొక రకం gifts – wedding gifts. మా అమ్మాయి వివాహం క్రిందటి మే నెలలో జరిగింది. వాళ్ళ Dad అన్నారు. శైలజతో "Don't do Bridal Registry. I will buy your everything you want". కాని తన స్నేహితులు అన్నారుట - "It is not a good idea; instead of guests buying whatever they like they will have an opportunity to see what your preferences are This is an accepted tradition" అని.

మా అమ్మాయి వాళ్ళ Dad తో అదే మాట అంది.

"Dad. I can understand your techings about gifts. But jason's family and friends would like to give wedding gifts and they would appreciate if I have clear preferences about gifts.

ఒకరిద్దరు స్నేహితులతో కలిసి చేసుకుంది selection. నన్నడగలేదు సలహా; నేను పట్టించుకోలేదు. పెళ్ళికి రెండు నెలలు ముందర నుండి UPS వాడు రోజూ తలుపు కొట్టి, గుమ్మంలో పెట్టిపోయేవాడు. వాటన్నిటినీ జాగ్రత్తగా ' basement లో ఒక Corner లో ఉంచేదానిని.

పెళ్ళిసందడి తగ్గి Honeymoon trip నుండి తిరిగి వచ్చిన తర్వాత, gifts అన్నీ open చేసి చూసుకుని, శ్రద్ధగా Notes వ్రాసుకుంది, Thank you notes పంపడం కొరకు. తనకు కావాలనుకున్నవి మరల pack చేసి ప్రక్కకు పెట్టుకుని, మిగిలినవన్నీ తనకు వద్దని అంది. ఆ gifts తన Bridal registry లో లేనివీ, వద్దనుకున్నవి ఈ జాబితాలో చేరినవి కొన్ని gold Jewelry కూడ ఉంది.! So I am stuck with some more gifts – some recycled and some otherwise!.

"ఉమా. నీకు వీటిలో ఏమైనా కావాలంటే తీసుకో".

"Thnks దొడ్డా. నాకు ప్రస్తుతం apartment లో చోటు లేదు ఎక్కువ. లేకపోతే తీసుకునే దానిని".

"సరేలే. ఈ రోజు కీ సర్దడం చాలు. పద పోదాం పైకి". Lunch తిని కబుర్లలో పడ్డ మాకు సాయంత్రమయినా తెలియలేదు. ఉత్తరాలున్నా యేమోనని (ఎవరూ వ్రాయకపోయినా) ఆశతో mail చూసుకుని వస్తున్న నాతో ఉమ అంటోంది "Invitation లా ఉందేమిటి ఆ కవరు" అని. నా కళ్ళను మరొక mail ఆకట్టుకుంది! అది Viet nam Veterans of America సంస్థ కార్డు - We need your Discards} Pick up Rain or Shine. జాగ్రత్తగా ఆ date note చేస్తున్న నాతో ఉమ మళ్ళీ అంది అదేదో Invitationలా ఉందేమిటని. నిజమే అది ఆహ్వాన పత్రమే. House warming

for ఆహ్వానం. శనివారమే. వ్యవధి అట్టే లేదు. gift కొనాలి. "ఉమా. బయట బాగుంది గదా. Mail కి వెడదామా ఏదైనా gift కొనాలి" అన్నా.

ఆహ్వాన పత్రంలో No gifts please అని ముచ్చటగా చేతివ్రాతతో వ్రాసి ఉంది. వెనకటి కొకసారిలాగే షష్ఠిపూర్తి పార్టీ ఆహ్వానం పై No gifts Please అని ఉంది. వారి కోరిక మన్నించాలనీ, వారిని ప్రత్యేకంగా కలిసినపుడు gift ఇవ్వవచ్చుననీ, వద్దన్నపుడు తీసుకు వెళ్ళడం బాగుండదనీ, పార్టీ నిర్దేశ ప్రదేశానికి వెళ్ళాం greeting card ఇంటికి Mail చేసి. కారు దిగి నడుస్తున్న నాకు ముందుగా ఎవరో బహుమతి nice గా wrap చేసి తీసుకువస్తున్నారు. ఇరుకులో పడ్డాను ఆ దృశ్యం చూసి. అసలు పార్టీ జరుపుకునేవారు ఏ ఉద్దేశ్యంతో No gifts please అని వ్రాస్తారు? నేను ఆ మాటలను literal గా తీసుకున్నాను. they would like the guests to come and enjoy the company and give (may be) blessings appropriate to the occasion. కాని వచ్చే guests కొంతమంది gifts తో వస్తారు; కొందరు తేకుండా వస్తారు - నా బోటి వాళ్ళు. అటువంటప్పుడు మనకు చాలా చిన్న తనమనిపిస్తుంది.

Do they intend others (with no gifts) to feel insulted? కానీ నాకలాగే అనిపిస్తుంది.

No gifts please అన్న మాటను త్రోసి రాజని gift కొనడానికే నిశ్చయించుకున్నాను. I don't mind if others feel insulted but I don't want to be in that category. Right?

"దొడ్డా నేనొకటి అడగనా?" అంది ఉమ hesitate చేస్తూ. "చెప్పమ్మా".

"ఇంట్లో అన్ని gifts ఉంచుకుని gift కొనడం కోసం షాపింగుకు వెడదామంటావేమిటి? ఆ "Recycled gifts" అన్న box నుండి మంచిదొకటి చూసి ఇవ్వరాదా?"

దాని ముఖంలోకి చూస్తూ ఉంది పోయాను స్తబ్దుగా. కొన్ని నిముషాలకు తేరుకుని

"ఉమా నీ ప్రశ్నలోనే ఉంది సమాధానం. అది Recycled gifts కదా. ఒకరికి gift గా ఇవ్వడానికి పనికిరావమ్మా. నువ్వు select చేద్దువుగాని పద వెడదాం" అంటూ start చేసే నా క్రొత్త Camry.






**State Of The Art Technology for State Of The Art Dentistry**

Cosmetic & General Dentistry
For The Family

- ✓ **Digital X-Rays:** Faster, Safer & 90% Less Radiation
- ✓ **Digital Intraoral Imaging:** Increased Quality And Clarity
- ✓ **Computerized ShadeScan Imaging:** Precision Color-Matching of Crowns & Veneers With More Accurate And Consistent Results
- ✓ **ZOOM In-Office Teeth Whitening:** Look Your Brightest In Just 1 Visit!
- ✓ **Rotary ProSystem Endodontics:** Root Canal Therapy More Precisely & Quickly

Specializing In The Latest Cosmetic Techniques
Also Available On Premises:
Periodontics, Periodontal Surgery, Prosthetics And Implant Dentistry

**The Advanced Technology, Along With Our Impeccable Attention To Detail And Quality Of Care, Provide More Accurate And Consistent Treatment. The Result? Less Chair Time And Greater Satisfaction For Our Patients!**

**(908) 725 - 0200**

**Rajeev Upadya, D.M.D.**
Member of the American Academy of Cosmetic Dentistry

**31 North Doughty Avenue, Somerville, NJ 08876**

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

**Matrimonials................................. Jul'02-Aug'02**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1501 Pisaniello Court, South Plainfield, NJ 07080. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

**Procudures for Advertising in Matrimonials:**
For immediate family like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F02071381**: Parents seek alliance for their daughter, 28 yrs, 5'5", US Citizen, Bharadwajasa Gothram, working as a manager for Price Waterhosue Coopers, from 29 - 34 yrs well educated professional south indian brahmins,. Please write to box number.

**F02071391**: Brahmin parents invite marital proposals for their tall (5'10") and beautiful daughter, 26 yrs. Canadian Citizen. Email: vadhuvu@rogers.com.

**Letter to the Editor:**
I read June-July 2002 issue and want to congratulate you for publishing a science-oriented essay done well by Dr. T. Vijayachandra. I want to congratulate him for just attempting to write this matter in Telugu. If scientists do not take the responsibility of writing in Telugu, charlatans are writing instead and people think that is what science is. For that reasons alone, I am writing this to congratulate the author and the publisher......... **Rao Vemuri, Pleasanton, CA**


NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**540 Route 10 West**
**Randolph, NJ 07869**
**(973) 328-6870**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*

*On Staff at*
**Morristown Memorial Hospital**


## TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Maiden Last Name ________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ________

ADDRESS: ________ Number Street Apt#

________ City State/Zip code

PHONE: ________ Home (Member) ________ Office (Member)

________ E-mail ________ Office Phone (Spouse)

OCCUPATION: ________ Member ________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ________ DATE: ________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Radha Kasinadhuni, 6, David Street, Dover, NJ 07801.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $0.50 each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:
Name:
New Address: Street:
City, State, Zip:
Phone & E-Mail:
Old Address: Street:
City, State, Zip:

Mail to: TFAS, C/O Radha Kasinadhuni, 6 David Street, Dover, NJ 07801. Your cooperation is well appreciated.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, న్యూజెర్సీ తెలుగుకళా సమితి, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ



# మంచికిపోతే

— శ్రీగిరిరాజు విజయలక్ష్మి

మంచికిపోతే చెడెదురవటం అన్నియుగాలలోనూ ఉన్న విషయమేనని అనుభవజ్ఞుల ఉవాచ.

"మిమ్మల్నేమీ అనను. ఒకరికొకరు సహకరించు కుంటూ పని పెండింగ్‌లో పెట్టకుండా, పైవాళ్ళతో మన సెక్షన్‌కు ఏమాటా తెప్పించకుండా చూసుకోండి" అని ప్రమోషన్ మీద సెక్షన్ హెడ్‌గా వచ్చినరోజు స్టాఫ్‌తో అన్నది రేవతి.

"అలాగే మేడమ్! అంతకంటే మాకేం కావాలి" అన్నారందరూ కోరస్‌గా. సెక్షనంతా కలయ జూసిందామె. ఆ బిల్డింగ్ ఒక నాడు నవాబుల నివాసం. ఇప్పుడది కొన్ని ప్రభుత్వ ఆఫీసులకు నిలయం. కానీ ఒక మూలగా ఉన్న ఆ సెక్షన్‌లో గోడలకు సున్నంవేసి ఎన్నేళ్ళయిందోనన్పించింది. పైన రేకులు.

"ఎండాకాలం వస్తే వడలిపోయిన వంకాయల్లా అవుతాం మేడమ్" అన్నది హిమంత అనే ఒక టైపిస్ట్.

మర్నాడే ఒకరి ప్రెజెంటేషన్ వ్రాసి, సెక్షన్‌లో అందరితో సంతకాలు చేయించి తత్సంబంధిత సెక్షనాఫీసర్‌కు నేరుగా పంపిందామె అటెండర్ యాదగిరితో. ఆఫీసర్ ద్వారా అయితే త్వరగా కావు పనులు. ప్రభుత్వం ఆఫీసుల్లో స్టేజ్ బైస్టేజ్ దాటుకుంటూ ఆలస్యంగా జరుగుతాయి పనులు కాయితాలమీద.

కానీ రేవతి పద్దతలా ఉండదు. ఆమె ఎక్కడ పేష్కీనా (క్లర్క్‌గా ఉన్నప్పుడు కూడా) ముందు పనికిరాని చెత్తంతా తనసీట్లోదే కాక, మిగతా బద్ధకస్తుల సీట్లవీ చూసి, రికార్డ్ సెక్షన్‌కు పంపిస్తుంది. అప్పుడు ఉన్నవన్నీ ఇయర్‌వైజ్‌గా పెడ్తుంది. అవతల వాళ్ళతో అలాగే చేయిస్తుంది. అప్పుడు అవసరమైతే ఫైలువెతికే వెపంతో గంటలు గంటలు టైమ్ వేస్ట్ చేసే పని ఉండదు.

పై ఆఫీసర్‌కు ఏ రకమైన కార్రీలు వేసే అవకాశం ఇవ్వకుండా రూల్‌పొజిషన్‌ను చక్కగా వివరిస్తూ ఫైల్ పుటప్ చేస్తుంది. అందువల్ల డిలే జరగదు డిస్పోజల్స్‌లో.

ఒక్కోసారి మానవతా దృక్పథంతో పరిశీలించాలంటూ సదరు క్యాండిడేట్‌కు మంచి జరిగేలా వ్రాసి ఎందరికో సహాయం చేసిందామె. తనకు ప్రభుత్వం జీతమిస్తుంది, దానికి ప్రతిగా కష్టించి పని చేయాలనే తత్వం ఆమెది. ఆదనంగా డబ్బాశించి, రోజులు తరబడి తన సీటు చుట్టూ తిప్పుకోదు పని కావాల్సిన వాళ్లను. అవతలి వాళ్లు ఎంత యిబ్బంది పడతారో తనా స్థానంలో ఉంటే ఎలా ఫీలవుతుందోనని ఆలోచించి వర్క్ చేస్తుందామె.

ప్రస్తుత సెక్షన్‌లో సెక్షన్‌హెడ్‌గా వచ్చింది కాబట్టి ఎన్నేళ్ల నుండో టేబుల్స్ క్రిందా, బీరువాలమీదా కదిలిస్తే నెత్తినపడేట్లున్న ఫైల్స్ తుప్ప వదిలించింది. తర్వాత రంగులు వేయించారు సెక్షన్‌లో బిల్డింగ్స్ శాఖకు సంబంధించిన సెక్షన్ ఆఫీసర్‌గారు. ఎండకు స్టాఫ్ కష్టపడకుండా కాలక్రమంలో ఫాల్స్ సీలింగ్ కూడా వేయించేలా చేసింది రేవతి సెక్షన్‌లో. చక్కగా కర్టెన్స్ వేయించింది కిటికీలకు.

స్టాఫ్ అందరికీ అప్పుడప్పుడూ చిన్న చిన్న ప్రజంటేషన్స్ యిచ్చి ఎంకరేజ్ చేసేది.

"మన సెక్షన్ అందం చూసి ఏ ఆఫీసర్‌గారో తన రూమ్‌గా కావాలంటారేమో మేడమ్" అన్నాడు సలీమ్ అనే క్లర్క్. నవ్వి ఊరుకుంది రేవతి.

అయితే యింతకుముందు ఆఫీస్‌లో క్లర్క్‌గా చేసిన అధిక చాకిరీ వల్ల ఉన్న వెన్నుబలహీనత, భర్త డబ్బు పీడింపు, రోగిష్టి తల్లికి ఆస్పత్రిలో ఉన్నప్పుడు, ఇంట్లో చాకిరీలు చేయటంతో తరచు కళ్ళు తిరిగిపడిపోవటం, కాళ్లు కదల్చలేకపోవటం లాంటి పరిస్థితులెదురయ్యాయామెకు. మరదలు ఆదే టైమ్‌లో కని ఉండటం వల్ల తల్లికున్న జబ్బు వల్ల పసిపిల్లకు ఇన్‌ఫెక్షన్ అని తల్లిని తన దగ్గర పెట్టుకుంటే ఆ మరదలు రేవతి మంచితనం అర్థం చేసుకోక అత్తను ప్రక్కనే ఉన్న తమ్ముడింట్లో కీడ్చుకుపోతే అక్కడ ఆ రాక్షసిగోలకు తల్లి చచ్చిపోతుందని తమ్ముడికి నచ్చచెప్పి తనవద్దనే ఉంచుకుంది. మరదలు కక్షతో రేవతి భర్త రామకృష్ణతో 'వెల్లగొట్టు ఆ ముసలి దాన్ని' అని మారిపోయటంతో రేవతికీ, భర్తకూ గొడవలు ప్రారంభమై టెన్షన్స్‌తో మరింత రోగిగా తయారయిందామె.

వెన్నుకు సి.టి.స్కాన్, తర్వాత 2 వారాల రెస్ట్, మందులువాడినా రోగం తగ్గక, నరకం లాంటి మైలోగ్రామ్ కూడా అయి, ఎల్4, ఎల్5 డిస్క్ ప్రొ లాప్స్ కోసం ఆపరేషన్ చేయించుకోవాల్సి వచ్చింది కాళ్లు చచ్చుపడిపోయే ప్రమాదముందని డాక్టర్ చెప్పటంతో.

అంత చాకిరీ చేసే రేవతి మూడునెలలు సెలవులో ఉండి, ఎక్కువగా కూర్చోలేక ఆ సెక్షనెటూ మూలగా ఉందికదా! ని స్టాఫ్‌తో ఆలోచించి, ఒక పొడుగుబల్ల వేయించుకుని కూర్చోలేనప్పుడు నడుంవాల్చేది దానిపై. నడుముకు బెల్ట్ (చీర పైనే) సెర్వికల్ స్పాండిలోసిస్ వల్ల తలతిరక్కుండా మెడకు సెర్వికల్ కాలర్‌తో అంతరిక్షంలోకి వెళ్ళే రాశ్యామగామి అవతారం దాల్చింది రేవతి. సెక్షన్‌కంత మంచి చేసినా పైకి మెచ్చుకుంటూ ప్రక్కు తిరగ్గానే మూతులువిరిచే ఆడసిబ్బంది "ఆ ఏదో మా మేడమ్ గారివల్ల ఎండకు మాడిపోయే గతి తప్పింది" అంటూ నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరించినట్లు చేసేవాళ్ళు.

కాలు మరికొంత ముందుకురికింది. అసలు టి.వి.లవల్లే బరువుగా గడిచేకాలం త్వరగా గడిచిపోతున్నదా! అనన్పిస్తుంది. ఎందుకంటే మంచి కార్యక్రమాలు రేపొస్తాయి కదా! అని ఎదురు చూడటంతో రోజులు, నెలలు, సంవత్సరాలూ

## COSMIC GRANITE & MARBLE INC.

145 Division Street, Elizabeth NJ 07201

*Tel:* (908) 289 5005 *Fax:* (908) 289 5006

*Toll Free:* 1-866- 9 COSMIC; *Website*: www.cosmicgranite.com

***!! BUY DIRECT FROM IMPORTER/ WHOLESALER FOR SUBSTANTIAL SAVINGS !!***

**VARIOUS SIZES OF TILES AND SLABS AVAILABLE IN STOCK**

*Granite *Marble *Travertine *Slate
*Limestone *Tumbled Marble *Onyx
*Ceramic *Porcelain

Kitchens, Baths, Fireplaces, Countertops,Wall Panels & Tables

*Residential & Commercial projects undertaken*

***Visit our conveniently located showroom / warehouse***

*Open Monday thru Friday; Call for Saturday appointments*

# Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114** http://www.mitiweb.com

**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**

**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

## GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

Linux/UNIX/SOLARIS Admin.
Microsoft Technologies including .NET.
Oracle DBA.
Data Warehousing.
PeopleSoft.
Networking and other
HOT technologies.

**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

People Soft CRM developers.
Oracle DBAs.
Cisco Network Engineers.
SIEBEL Developers.
Data warehousing and ETL Developers.
VB/ASP/.NET Web developers with Microsoft Certification.

**Send your resumes to Jobs@mitiweb.com**

With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.

త్వరగా గడిచిపోతున్నాయి. టి.విలో అడ్వర్టయిజ్‌మెంట్ల భాష అవీ మెచ్చుకోదగిన అంశాలు. అవి కనిపెడ్తున్నవాళ్లు నిజంగా మేధావులేనన్పిస్తుంది రేవతికి.

రేవతి గురించి, ఆమె రచనలు, మరికొన్ని హ్యాబీల గురించి 'ప్రతిభ' అనే శీర్షికలో బాగా వ్రాశారు ఒక దినపత్రికలో.

నీదేరా'ప్రతిభ' అంటే అని ఒకరూ, 'ఎందుకూ మనమూ ఉన్నామని' మరికొందరూ ఎకసెక్కెంగా మాట్లాడ్డం మొదలెట్టారు సెక్షన్‌లో. అప్పట్నించీ స్టాఫ్ అందరూ ఏది నేరం చేసిన దాన్ని చూసినట్లు ట్రీట్ చేయటం మొదలెట్టారు. తనకుగా అందుకే తన టాలెంట్స్ గురించి ఎవరితోనూ చెప్పుకోదు రేవతి. గోరంత కొండంతలు చేసి పబ్లిసిటీ యిచ్చుకునే తత్వం కాదామెది.

"క్రిందకెళ్ళి పది నిముషాల్లో వచ్చేస్తా మేడమ్"

"సెక్రెటేరియట్‌లో మా సులోచన కేస్ ఏమయిందో కనుక్కొస్తా మేడమ్"

"నిన్న మన ఆఫీసర్‌గారు సున్నా పెట్టలేదు గదా! సంతకం పెట్టేస్తాను"

"ఊరికే సంతకం పెట్టి మీకిస్తున్నాను. ఆఫీసర్‌కు పంపకండి, మీ దగ్గరే పెట్టుకోండి మేడమ్" అని ఆఫీసెగొట్టి మర్నాడు సంతకాలు పెట్టటం, గంట పర్మిషన్ అని మూడు, నాలుగు గంటలు ఆలస్యంగా రావటం, ఐదుకు బాగాముందే పోవటం, సంతకాలు పెట్టి స్వంత పన్లు చూసుకురావటం, పదిన్నరకు రావాల్సింది ఏ మూడు గంటలకో వచ్చి కనీసం లేటయిందని కూడా చెప్పకపోగా, అక్కడ తమకొక బాస్ ఉందని కూడా చూడకుండా తాపీగా కూర్చుని ఇకఇకలూ, పకపకలూ పోవటం చేసేవాళ్లు ముఖ్యంగా ఆడవాళ్ళిద్దరు. తన మంచిని వాళ్ళు ఆవిధంగా మలుచుకున్నారనుకుంది రేవతి.

మా మేడమ్‌గారు ఏమి అనరు. ఎప్పుడడిగినా వెళ్ళమనే అంటారు" అంటూ ముందరకాళ్లకు బంధాలు వేసేలా వాళ్ల కోసం ఎవరన్నా వచ్చినప్పుడు రేవతిని ఉబ్బించేలా మాట్లాడటం,

ఇన్నాళ్ళూ మేము అన్నీ తెల్సినట్లు రోజులు ఫోజులు కొడుతుంటిమే, మమ్మల్ని మా భావాల్ని ఎక్స్‌రే తీసినట్లు కనుక్కుంటున్నదనే ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ వల్లా –

కొన్ని రోజులపాటు అవసరమైన పని పెండింగ్‌లో పెట్టి షార్ట్‌హ్యాండ్ వంకతో చీఫ్ ఇంజనీర్ వద్ద ఉండే స్టెనోతో భాతాఖానీ కొడ్తూ (ఫోన్ల కోసం) "ఆవర్క్ తర్వాత కంప్లీట్ చేయండి" అని మాత్రమే అన్నందుకు ముప్పయ్ ఏళ్ళుదాటినా పెళ్ళికాని మాధురి అందరితో చెప్పుకుని ఏడ్చింది, మొగుణ్ణి కొట్టి మొరపెట్టిన పామెతలాగా.

మిగతా వాళ్ళను రేవతి మీదకు రెచ్చగొట్టటంలో ఆ పొట్టిగిత్త మాధురిదే ముందడుగు.

అది ఆఫీసని లేకుండా పెద్దగా పాటలు పాడటం, సుబ్బారావ్ అనే క్లర్క్‌ని మరో టైపిస్ట్ మోసగించి, ఎవర్నో పెళ్ళాడితే సుబ్బారావుకు సారీ చెప్పటానికి ఆవిడొస్తే సుబ్బారావు ఆవిడను చెంపపగలగొట్టాడనీ, ఎప్పుడూ షేర్ల గురించి మాట్లాడుకోవటం, డబ్బు సంపాదించే విధంపై రకరకాలు అడ్డదోవల గురించి స్వేచ్ఛగా మాట్లాడుకోవటం, క్రికెటర్లూ, సింగర్లూ, మిగతా ఆటగాళ్ళు తెగసంపాదిస్తున్నారనీ బాధపడడం ఎన్నో...ఎన్నెన్నో...రేవతి స్వేచ్ఛ యిచ్చినందుకు వాళ్ళు అలుసు తీసుకుని చేస్తున్న ఆగడాలు.

"ఆ మంచా...పాడా...యీ రోజుల్లోనా... ఆహా...హ...హ ఎవరైనా నమ్మే విషయమేనా...ఏ స్వార్థం లేకుండా ఫలానావాడు కానీ కట్నం లేకుండా అమ్మాయిని పెండ్లి చేసుకోవటాన్కి ముందుకొచ్చాడంటే వాడిలో ఏ లొసుగులున్నాయో ఎవడు చూడొచ్చాడు, ఆ డాక్టర్ ఏగానీ తీసుకోకుండా ఎందుకు వైద్యం చేస్తాడు. ఏదో ఉండుంటుంది...." మంచికి పోయి అప్పలిస్తే ఎగ్గొట్టటం, మళ్ళీ యిచ్చినవాడినే అడిగి యిబ్బంది పెట్టటం నెగటివ్ ఆలోచనలు చేయటం యీనాడు అందరూ చేస్తున్న పని.

బాస్‌లు స్టాఫ్‌ను ఏడిపించటం వింటాంకానీ మంచిబాస్‌ను కూడా టీజ్‌చేసే స్టాఫ్‌ను వీళ్లనే చూస్తున్నాననుకుంది రేవతి.

ప్రజానాయకులుగానీ, స్వచ్ఛంద సంస్థలు, సంఘసేవకులు, ఇరుగుపొరుగులు (యిక్కడ అన్నీ దేశాలను కూడా లెక్కించొచ్చు). ప్రేయసీప్రియులు, భార్యాభర్తలు, పెద్దలూ–పిల్లలూ, స్నేహితుల విషయంలో బంధువుల మధ్య అన్ని రగాలలోనూ మంచి చేయబోతే దాన్లో ఏదో గూడుపుఠాణీ ఉందని అనుమానించే జనాలే కోకొల్లలు యీనాడు.

మంచి చేయాలనుకుంటే చెడే ఎందుకు జరుగుతుంది? మంచి ఎదురవదెందుకు? మనుషుల్లో స్వార్థమూ, యీర్ష్యా తదితర కారణాల వల్లనా? ఇద్దరు టైపిస్టులు. బాగా లంచాలొచ్చే సెక్షన్స్‌కు లంచమిచ్చి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని, ఆ సెక్షన్‌లో గొడవలు తట్టుకోలేక బైటకొచ్చాం అని దారుణంగా చెప్పుకోవటం రేవతిని బాధించింది బాగా.

తనవాళ్ళు తనను పావులా వాడుకుని మంచి చేసినందుకు గుర్తించకపోగా, "తన డ్యూటీయే అలా చేయటం" అన్నట్లు మాట్లాడతారేం? తనం దరికీ వెళ్ళినా వెళ్ళకపోయినా అన్నీ ఫంక్షన్లకూ అందరికీ ప్రజంటేషన్స్ పంపుతుండేది రేవతి. 'ఎందుకు మేడమ్ డబ్బు లెక్కువై అట్లా చేస్తుందా?", అని ఒకరు ఎగతాళిగా అంటం కూడా విన్నది రేవతి. అందరూ తన వాళ్ళేననుకోవటం, అలా ప్రజంటేషన్స్‌పంపటం కూడా తప్పేనా? అని బాధపడిందామె.

చరిత్ర, పురాణాలను పరిశీలిస్తే, జరుగుతున్న చరిత్రను చూస్తుంటే దేశానికి మంచి చేయబోయేవాళ్లను పరాయి దేశంలో చూపించటం, స్వార్థపరులకూ, గూండాలకూ, రౌడీలకూ జేజేలు పలకటం – యిదీ యీ నాటి పరిస్థితి.

మంచిని మంచిగా రిసీవ్ చేసుకునే రోజొస్తుందా! అసలు. అలాంటివాళ్ళు ఐదు శాతమైనా ఉంటారా? అలా అందరూ ఉంటే ప్రపంచమెంతో బాగుపడుతుంది? అని నిరంతరం ఆలోచిస్తూ ఉంటుంది సామాజిక స్పృహ అధికంగా కల రేవతి.

---

"అమ్మా పంచిటు పట్రావే! పూజకేంకావాలో చెప్పండి. బజారుకెళ్ళి పట్టుకొస్తా" నిద్ర లేస్తూ అన్నాడు శంకరం, వినాయకచవితి నాటి ప్రొద్దున్నే.

"ఏమిటోనమ్మా! వీడివరస విచిత్రంగా వుంది. రాత్రి భోజనాలప్పుడు వినాయకచవితి వ్రతం ప్రస్తావన వస్తే పూజా లేదు గీజాలేదంటూ అందర్నీ నానా దుర్భాషలాడాడు. ఇప్పుడేమో పూజంటున్నాడు" నిట్టూర్చింది శంకరం తల్లి.

"రాత్రి కల్లో ఏ దేవుడు వరమిచ్చాడో..." అత్తగారికి వంతపాడింది కోడలు శంకరం భార్య.

అవును ఓ కమ్మని కల - ఓ చిత్రమైన కల!!

** ** **

"నాయనా శంకరం! ఏమిటీ నన్ను ధ్యానిస్తున్నావ్" శివుడు ప్రత్యక్షమై అడిగాడు.

"స్వామీ ఈ యేటి నుండి వినాయక వ్రతం చేయదలచుకోలేదు. ప్రతి యేడూ చేస్తున్నాగాని విఘ్నాలు తప్పటంలేదేయా యేమిటి. కష్టమో నిష్టూరమో ప్రతి యేడూ వినాయకుడికి పూజలు చేసి కడుపారా కుడుములుండ్రాళ్ళు పెడుతూనే వున్నాం. బొజ్జనిండా తిని పొమ్మరిపోతై భక్తుల్ని విఘ్నాలనుండి ఆదుకోవడం లేదు. అయినా నేను తమ నామధేయుణ్ణి. తమకు ప్రియ భక్తుణ్ణి. తమ దయా పాత్రుణ్ణి. నేను కూడా మీ కుమారుడికి పూజలు చేయాల్సిన అవసరం వుందంటారా" విన్నవించుకున్నాడు శంకరం శివుడికి.

"ఏం వినాయకా దీనికి నీవేమంటావ్" అడిగాడు శివుడు.

## వినాయకచవితి

"నాన్నారూ! ఇతడు నాకెప్పుడూ భక్తితో పూజలు చేయలేదు. తిట్టుకుంటూ, రొప్పుతూపడుతూ చేసేవాడు. వీళ్ళు పెట్టిన కుడుములుండ్రాళ్ళు తిని నాకు కడుపునొప్పి వచ్చేది. పైగా యితనికి అన్నీ దురలవాట్లే. ఇలాంటి వాళ్ళు చేసిన పూజలు నా కవసరం లేదు" అంటూ వినాయకుడు చెప్పకు పోతుంటే పార్వతీదేవి అందుకుంది.

"నాథా! మనబ్బాయి చెప్పేది నిజం. మీ భక్తుడు త్రాగుబోతు. తిరుగుబోతు. జూదగాడు. రాత్రి వాళ్ళింట్లో వినాయక చవితి ప్రస్తావన వస్తే తాగొచ్చి అందర్నీ దుర్భాషలాడాడు. పిలిస్తే పలికి కోరిన వరాలిచ్చే భోళా శంకరులు మీరు. ఇలాంటి వాళ్ళే తమకు ప్రియ భక్తులు. ఇలాంటి నీతిమాలిన వాళ్ళు పూజలు చేసినంత మాత్రాన కష్టాలు రాకుండా వుంటాయా. ఇంతకీ ఈ పండుగ మన వినాయకుడికి కేటాయించాం. ఇలా అందరూ ఈ వినాయక చవితి చేయమంటే అంతేనంటారా ఇలాంటి వారికి తగు సమాధానం చెప్పాలిగాని"

ఈ మాటలు వింటున్న శంకరం సిగ్గుతో తల వంచుకున్నాడు.

"చూడు నాయనా శంకరం! వ్రతాలూ పూజలూ భక్తితో చేసుకోవాలి. నీతిగా బ్రతకాలి. అప్పుడే యిహం, పరం, లోకకల్యాణం. భక్తితో వినాయక చవితి పూజ చెయ్యి. నీతిగా బ్రతుకు" అని చెప్పి శివుడు అంతర్ధానం అయ్యాడు వినాయక పార్వతీ సమేతంగా.

వచ్చిన కల నెమరేస్తూ బజారు ముఖం పట్టాడు శంకరం.

— అమూల్యశ్రీ

# కృష్ణాష్టమి

- సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, Hyderabad, AP

"యదువంశంబున వాసుదేవుడన క్రీడార్థంబు జన్మించి దు
ర్మదదైత్యావని గూర్చి పార్థునకు సారథ్యంబు త్రైలోక్య స
మ్మదమారంగనొనర్చి దేవముని సమ్మానోద్ధృతిన్ భూభరం
బు దొలగించిన యట్టి చక్రినంబు రుహనాభుంగొల్తు కృష్ణాత్మునిన్"

అనిపిస్తారు భీష్ముడిచేత తిక్కనగారు

దేవకీ యదశోదలకి భగవన్ మాతృత్వం అనే మహావరం ప్రసాదించి, కొడుకై పుట్టాడు భగవంతుడైన కృష్ణుడు. దుష్టశిక్షణకీ, శిష్టరక్షణకీ యుగయుగాల్లో పరమాత్మ ప్రభవిస్తూనే ఉంటాడు. అట్టి పరమాత్మ లీలామానుష జన్మం శ్రీకృష్ణావతారం. ఆయన పుట్టకముందునుంచీ కంసుడికి గుండెదడ. పుట్టాక వ్రేపల్లెలో కోలాహలం.

అల్లరి చేస్తూ, నవ్వులు రువ్వుతూ, ఆవుల్ని కాస్తూ, రాక్షస నాశనం చేస్తూ, శృంగారం ఒలికిస్తూ, మమకారం చిలికిస్తూ, శౌర్యం విరజిమ్ముతూ, సంధికార్యం నిర్వహిస్తూ, సారథ్యం నిర్వహిస్తూ, భగవద్గీతలు ఉపదేశిస్తూ విలసిల్లే యోగీశ్వరేశ్వరుడు - ఆపద్బాంధవుడు సాక్షాన్మదనకోటి సౌందర్యభావుడు శ్రీకృష్ణుడు. ఆయన పుట్టిన రోజే కృష్ణాష్టమి - జన్మాష్టమి - గోకులాష్టమి.

మనయశోద చిన్ని మగవానిగనెనట
చూచివత్తమమ్మ సుదతులార !

అని గోపకాంతలు నంద గృహానికి పరుగులుపెట్టారు. జాతి సంస్కృతుతీ సంప్రదాయాల్ని నిలబెట్టేది స్త్రీలు. జీవన విధానం మారిపోవడంవల్లనో భావాల్లో మార్పులు రావటంవల్లనైతేనేమి నాగరిక పురుషుల్లో పర్వదినాలపట్ల శ్రద్ధ సన్నగిల్లడం జరుగుతోంది. కానీ జానపద స్త్రీ పురుషులు ఆనందోత్సాహాలతో కోలాహలంగా జన్మాష్టమిని జరుపుకుంటారు. ఇందులో ప్రధానాకర్షణ ఉట్లు కొట్టటం. కర్మయోగి అయిన శ్యామసుందరుడు తన గుజ్జాలకి తానే స్వయంగా సేవలు చేసేవాడు. ప్రాణప్రదంగా ఆవుల్నికాచేవాడు.

ఆవులకి పేర్లు పెట్టి ఎంతమనోహరంగా పిలిచేవాడో కృష్ణుడు.. పోతనగారు వర్ణిస్తారు చూడండి..

రా! పూర్ణచంద్రిక ! రా ! గౌతమీ గంగ ! రమ్ము
భగీరథ రాజ తనయ ! రా ! సుధా జలరాశి !
రా ! మేఘమాలిక ! రమ్ము చింతామణి రమ్ము సురభి రా ! మనోహరిణి
రా! సర్వమంగళ ! రా ! భారతీదేవి ! రా ! ధరిత్రి ! రా !
రా ! శుభాంగి ! " అని ఆవుల్ని పిలిచే చిన్నారి కృష్ణుడు ఎంత ముద్దొస్తాడో చూడండి.

పోతనగారు కృష్ణ కథా మాధుర్యాన్ని మనకి నవనీతంలా పంచి పెట్టారు.

'ఓ యమ్మ నీ కుమారుడు
మా యిండ్లను పాలు పెరుగు మననీడమ్మా !
పోయెద మెక్కడికైనను
మా యన్నల సురభులాన మంజుల వాణీ !

అని గోపకాంతలు యశోదతో మొరపెట్టుకోవడాన్ని అమ్మమ్మలూ నాయనమ్మలూ చిన్నప్పుడు పిల్లలకి కంఠస్థం చేయించకుండా వుండేవారు కాదు.

చేత వెన్నముద్ద చెంగల్వ పూదండ
బంగారు మొలతాడు పట్టుదట్టి
సందిట తాయెత్తు సరిమువ్వ గజ్జెలు
చిన్ని కృష్ణ నిన్ను చేరి కొలుతు - అనే

పద్యం మొట్ట మొదట పిల్లలకి నేర్పేవారు. తర్వాత ఓయమ్మ ! నీ కుమారుడు .... చెప్పేవారు. ఇప్పుడు పిల్లలకిలాంటి పద్యాలు చెప్పటం ఎంత నామోషీ. హూ ఈజ్ పోటనా? అని పిల్లలు ఎలాగూ అడుగుతారు. అది వేరే విషయం అనుకోండి - గోపకాంతలు తన చిన్న బిడ్డడి మీద చాడీలు చెప్తుంటే యశోదమ్మకి కోపం వచ్చింది. రాదూమరి.

"వీరెవ్వరు శ్రీకృష్ణులు గారా ! ఎన్నడును వెన్నగానరట కదా !
చోరత్వంబించుకయును నేరరట ! ధరిత్రి నిట్టినియతులుగలరే"

అని తన బంగారు కొండని ముద్దుగా వెక్కిరిస్తూ రోటికి కట్టెయ్యటానికి ప్రయత్నిస్తుందామె. ఆ దామోదరుడిని కట్టటానికి ఎంత తాడూ చాలదు. యశోద అలిసి పోతుంటుంది. అప్పుడు నల్లనయ్య జాలిపడి ఆమె బంధనానికి చిక్కుతాడు. మహాయోగులకు పట్టని మహద్భాగ్యాన్ని తల్లికి కలిగించాడు.

చిక్కడు సిరికౌగిటిలో
చిక్కడు సనకాదియోగి చిత్తాబ్జములన్
చిక్కడు శ్రుతిలతికావలి
చిక్కెనతడు లీల తల్లి చేతన్ రోలన్.

అంటారు పోతనగారు.

సూరదాసు, నారాయణ తీర్థులు, అన్నమాచార్యులు, మీరాబాయి లాంటి ఎందరెందరో కవిశేఖరులు శ్రీకృష్ణమూర్తిని స్తుతించి ధన్యులైనారోగదా !

చిన్ని శిశువూ చిన్ని శిశువూ ! ఎన్నడూ చూడమమ్మ
ఇటువంటి శిశువూ.....
"ముద్దుగారే యశోదముంగిటి ముత్యమువీడు
దిద్దరాని మహిమల దేవకీసుతుడు .......

అని మురిసిపోతాడు అన్నమయ్య

రా ! రా ! చిన్నన్న ! అని పిలుస్తాడు కృష్ణుడిని తన పాటలో. చందమామ రావే - జాబిల్లి రావే - అని మభ్యపెట్టి కృష్ణయ్య చేత బువ్వ తినిపించి

"జోవచ్యుతానంద ! జో ! జో ! ముకుందా !
లాలి పరమానంద ! రామగోవిందా !"

అని నిద్రపుచ్చుతాడు.

కృష్ణమూర్తి "దేవకీ పరమానంద" కారకుడు. యశోదకి వరాలకొండ "రుక్మిణీ మనస్థాయి" "ద్రౌపదీ మానసంరక్షణ" చేసిన అన్నగారు. కుచేలుడికి ప్రాణమిత్రుడు. గోపికలతోడి రాసక్రీడావిహారుడు. భీష్మాచార్యుడికి "దిక్కు" ఇంకా

"నల్లనివాడు పద్మనయనమ్ములవాడు కృపారసంబుపై జల్లెడివాడు..."

ఆ బంగారు కొండకి వాళ్ళమ్మ తలకి నెమలి పింఛం చుట్టేది. కడుపునిండా పాలు పట్టేది. ఇంత వెన్నా మీగడా పెట్టేది. చద్దన్నం మూటగట్టి ఇచ్చేది. అన్నగారైన బలరాముడితో కలిసి, గోపబాలురతో కలిసి - ఆవుల్ని మేపటానికి వెళ్ళాడాయన. మురళివాయించుకుంటూ - ఆడుతూ పాడుతూ - గోవుల్ని కాసేవాడు. తను పాడి చూసుకుంటే అన్నగారు నాగలి పట్టి పంట చూసుకునేవాడు. పాడి పంటలుంటేచాలు పూర్వకాలం జన జీవనం నిశ్చింతగాఉండేది. ప్రకృతి సిద్ధమైన వస్తువులు - స్వదేశీ వెన్నలాంటివి - అవి వాడతాడు కృష్ణుడు'

అంటారు వినోబాభావేగారు.

"మహానందాంగనాడింభకు"డైన కృష్ణుడి పుట్టిన రోజుతో తాదాత్మ్యం చెంది మమైకం అయిపోయి పండగ చేసుకుంటారు ప్రజలు. దేవకికి వేవిళ్ళని కొత్త చింతకాయపచ్చడి చేస్తారు. దేవకి పురుడని కాయం చేస్తారు. చలిమిడి చేస్తారు. చల్లలో అటుకులు నానేస్తారు. వెన్నా మీగడా, పాలూ, పెరుగూ, పళ్ళూ, వడపప్పు - కృష్ణుడికి నైవేద్యం పెడతారు. వాకిట్లోంచి ఇంట్లోకి చిన్ని కృష్ణుడి పాదాలు వేస్తారు. కృష్ణుడు పుట్టిన వ్రజప్రాంతంలో పసుపు కలిపిన పెరుగు భక్తుల మీద చల్లుతారు. 'యాభై ఆరు రకాల పిండి వంటలు' నైవేద్యం పెడతాడు. దేశం మొత్తమ్మీద చాలా మంది ఉపవాసాలు ఉంటారు. అర్ధరాత్రి కృష్ణుడు పుట్టే వేళదాకా భజనలు చేస్తారు. ఉట్లు కొట్టే వేడుక సరే సరి! పండుగలు, పబ్బాలు జాతి సంస్కృతికి నిలువుటద్దాలు. ఇవన్నీ వృధా, మోసం - భావజాలంలో బందిఖానా అనేవారికి ఒక నమస్కారం - సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కష్టపడిన దయాళువు శ్రీ కృష్ణ భగవానుడు. సమర్థులైన వాళ్ళు సత్య ధర్మాలకి అపకారం జరుగుతుంటే చూస్తూ ఊరుకోకూడదు. "ధర్మ నిస్తారకమయ్యు సత్య శుభదాయకమయ్యును దైవముండెడిన్" సమర్థులయ్యు ఉండి కూడా అన్యాయాన్ని ఎదిరించని వారికి చేటు తప్పదు. అంటాడు రాయబారంలో కృష్ణుడు. ద్రౌపదీ సాధ్వికి మహావమానం జరుగుతున్నా అడ్డుకోని ద్రోణ, భీష్ములని దృష్టిలో పెట్టుకుని ఇట్లా అన్నాడుట విజ్ఞులు చెప్తారు.

మనందరి ఈ కోరికతో ఈ వ్యాసం ముగిస్తున్నాను.

నీ పద్యావళులాలకించు చెవులున్ నిన్నాడు వాక్యంబులున్
నీ పేరంబని సేయు హస్తయుగమున్ నీ మూర్తిపై జూడ్కులున్
నీ పాదంబుల పొంత మ్రొక్కు శిరమున్ నిన్నాడు వాక్యంబులున్
నీ పై బుద్ధులు మాకు నిమ్ముకరుణన్ నీరేజ పత్రేక్షణా !

## HALLOWEEN

- Kiranmayi Potharlanka, NJ



# గీతా జయంతి - మనకర్తవ్యం

-- చల్లా. సత్యవతి, న్యూజెర్సీ

**సర్వోపనిషదోగావో, దోగ్ధా గోపాలనందనః**
**పార్థోవత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్**
**సర్వశాస్త్రమయీ గీతా సర్వవేద మయోహరిః**

శ్రీ మద్భగవద్గీతామహిమను తెలిపే ఈ శ్లోకములు మిక్కిలి ప్రసిద్ధములు. గోపాలుడు ఉపనిషత్తులనే గోమాతల నుండి గ్రహించి, పార్థుని ద్వారా లోకంలోని సజ్జనులకందరికీ అందించినదే ఈ గీతామృతము. కనుకనే "సర్వ శాస్త్రమయీ గీతా" అని వర్ణించారు. శ్రీకృష్ణుడు మార్గశిర శుద్ధ ఏకాదశి రోజున ధర్మనిలయమైన కురుక్షేత్రంలో ఈ అద్భుత గీతోపదేశంచేసి జగద్గురువుగా భాసిల్లాడు. ఆ పుణ్యదినమే గీతాజయంతిగా గుర్తించబడింది.

శ్రీకృష్ణ పరమాత్మ తన భక్తుల కొరకు రెండు దివ్యగానములను ప్రసాదించాడు. వేణుగాన మాధుర్యాన్ని ఆనాడు వ్రేపల్లెలోని గోపగోపికలు ఆకర్షించి పరవశించారు. కానీ ఈ గీతా మాధుర్యం అన్ని కాలములలోని అందరు మానవులు విని, చదివి అనుభవించి ఆనందింపతగినది.

పర్వదినమైన ఈ గీతాజయంతి దేవాలయాలలోను, ఇతర పవిత్ర స్థలాలలోను భక్తి శ్రద్ధలతో నిర్వహింపబడుతోంది. ప్రముఖ పండితుల గీతా ప్రవచనాలు, సామూహిక పారాయణల వలన చక్కటి ప్రచారం జరుగుట ముదావహం. ఇందువలన భారతీయ సంస్కృతిపట్ల, భగవద్గీతపట్ల గౌరవం పెంపొందటమేగాక, జనాలలో సద్భావనలు, స్నేహశీలత కల్గుతాయి. దైనందిన కార్యక్రమాలలో నిమగ్నులైన సామాన్యులు సహితం ప్రభావితులై గీతపై ఆసక్తి చూపుతారు. కొందరు ఈ రోజు నుండి నిత్యము గీతలోని కొన్ని అధ్యాయాలుగాని శ్లోకములుగాని పఠించే నిర్ణయాలు కూడా తీసికొని, క్రమంగా తదనుగుణంగా తమ జీవితాలను సరిదిద్దుకుంటారు. ఇది ఉత్తమ ఆలోచన.

గేయం గీతానామ సహస్రం ధ్యేయం శ్రీపతి రూపమజస్రం
నేయం సజ్జనసంగే చిత్తం. దేయం దీన జనాయచ విత్తం

ప్రతిదినం గీతాపఠనం, శ్రీపతి ధ్యానం, సజ్జన సాంగత్యం దీనజనులకు దానం. ఇవి ప్రతి మానవుల కర్తవ్యంగా ఆదిశంకరులు బోధించారు. దీనినిబట్టి గీతయొక్క ఔన్నత్యం మనకు అర్థం అవుతుంది. మహామహులు, త్రిమతాచార్యులు అయిన శంకరులు, రామానుజులు, మధ్వాచార్యులు శ్రీమద్భగవద్గీతకు ఉత్తమ భాష్యాలు రచించారు. కాని పరిమిత జ్ఞానం మాత్రమేగల సామాన్యులకవి అంతగా ఉపకరించలేదు. కానీ ఇటీవల గాంధీ మహాత్ముడు, తిలక్ మహాశయుడు. స్వామి చిన్మయానంద, విద్యాప్రకాశానందస్వామి మున్నగు ప్రముఖులు గీతకు అతి సులభశైలిలో వ్యాఖ్యానాలు వ్రాసి మనందరకు మహోపకారం చేశారు. మన మహాత్ముడు గీతకు మహోన్నతమైన మాతృస్థానమిచ్చి గౌరవించారు. తనకు క్లిష్టపరిస్థితులు సంభవించినపుడు, గీతను తెరచి చూస్తే అందులోని ఏదో ఒక శ్లోకం, తల్లివలె తనను ఓదారుస్తుందనీ, వెంటనే తన ముఖంపై చిరునవ్వు వెలుగుతుందనీ ఎంతో ఆర్తిగావారు "ఆత్మకథ"లో వ్రాసుకున్నారు.

విశ్వవాఙ్మయంలో కూడా భగవద్గీతకు విశిష్ఠ స్థానమున్నది. ఎడ్విన్ ఆర్నాల్డు, వారన్ హేస్టింగ్సువంటి విదేశీ విద్యావేత్తలు ఈ గ్రంథంలోని అపార విజ్ఞానానికి ఆశ్చర్యపడి, ఎంతగానో ప్రశంసించారు. కనుకనే ప్రపంచ భాషలలోనికి అనువదింపబడి బహుజనాదరణ పొందింది.

భగవద్గీతలో జటిలమైన వేదాంత విషయిక చర్చలకంటే, నిత్యజీవితంలో మానవులు సక్రమమార్గంలో పయనించే సూత్రాలకు ప్రాధాన్యత ఈయబడింది. అన్ని వర్గములవారిని, అన్ని వయస్సులవారిని ఆలోచింపజేసి, సంతృప్తిపరచి, కార్యోన్ముఖులుగా చేయడం గీత ప్రత్యేకత. ప్రతివారు తమ తమ మనస్తత్వములకు, అవకాశములకు అనుగుణంగా కర్మ, భక్తి, జ్ఞాన మార్గములలో ఏదో ఒక దానిననుసరించి తమ జీవితాలను సార్థక పరచుకొనవచ్చును.

సర్వమానవ శ్రేయస్సుకు దోహదపడే గీతాధ్యయనం ఆనందాన్ని, ఆచరణ హృదయనైర్మల్యాన్ని ప్రసాదిస్తుంది. గీతాసారాన్ని చక్కగా గ్రహించి, అనుభవించే ధన్యులకు అపరిమిత శాంతి సౌఖ్యములు లభిస్తాయి.

ఈ పవిత్ర గీతా జయంతి సందర్భంగా, ప్రతియింటా గీతాధ్యయనం వృద్ధి చెందాలని కోరుకుంటూ, యథాశక్తి కృషి చేయడం మనకర్తవ్యం.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

Member ASTA American Society of Travel Agents

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, 3-6-462/9, Street No. 5, 2nd Floor
**Himayatnagar, Hyderabad - 500 029, India**
**P: (040) 658-9002, F: 9112, email: ustt1@**hotmail.com
**Shashidhar Sirkonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency
Representative